అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 06-06-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 157
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50



విలువలు కాపాడడం న్యాయమూర్తుల బాధ్యత

- ఆక్స్‌ఫర్డ్‌లో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ప్రసంగం

న్యూఢిల్లీ : వ్యవస్థను పరిరక్షించగల రాజ్యాంగ విలువలను కాపాడుతూ వాటిని కొనసాగించేలా చూడడమన్నది న్యాయమూర్తుల బాధ్యత అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. సమాజంలో న్యాయాధికారులు పోషించగల మానవీయ పాత్ర అనే అంశంపై ఆయన బుధవారం ఆక్స్‌ఫర్డ్ యూనియన్ సొసైటీలో ప్రసంగించారు. తదనంతరం విద్యార్థులు అడిగిన ...13లో



9న మోడీ ప్రమాణ స్వీకారం

మూడోసారి అధికార పగ్గాలు

- 17వ లోక్‌సభ రద్దుకు కేంద్ర మంత్రివర్గం సిఫారసు
- రాజీనామా లేఖను రాష్ట్రపతికి అందజేసిన ప్రధాని మోడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో సాధారణ మెజారిటీ కంటే తక్కువ స్థానాలకే పరిమితమైన ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి మరోమారు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఈనెల 9న నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 7న కూటమి ఎంపీల సంతకాలు సేకరించి రాష్ట్రపతి ముర్ముకు సమర్పిస్తారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడటంతో 17వ లోక్‌సభ రద్దుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం బుధవారం సిఫారసు చేసింది. దీంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం పగ్గాలు చేపట్టడానికి మార్గం సుగమమైంది.

ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం జూన్ 16తో ముగియడంతో మోడీ 2.0 చివరి మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాన మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని తన రాజీనామా లేఖను రాష్ట్ర ద్రౌపది ముర్ముకు ...13లో

మోడీ పేరు ఏకగ్రీవం

- ఎన్డీఏ భేటీలో నిర్ణయం
- రాష్ట్రపతిని కలిసిన ఎన్డీఏ నేతలు

వివరాలు 13లో

బీజేపీ కోసం బీఆర్ఎస్ ఆత్మబలిదానం

క్రాస్‌ఓటింగ్‌తోనే ఆపార్టీకి డిపాజిట్లు గల్లంతు



- కేసీఆర్ రాజకీయ జూదరి
- ఆయనకు కుట్రలు, కుతంత్రాలే తెలుసు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రభోదానుసారం నడుచుకోవాలి
- ఇది మాకు రెఫరెండమే..ప్రజల ఆశీర్వాదం దక్కింది
- అసెంబ్లీ ఎన్నికల కంటే ఓట్ల శాతం పెరిగింది
- రాహుల్‌గాంధీ పాదయాత్రతో దేశమంతటా మెరుగైన ఫలితాలు
- మోడీ గ్యారంటీలకు కాలం చెల్లింది..ఆయన తప్పుకోవాలి

చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళ్తా : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి బీఆర్ఎస్ నాయకులు ఆత్మబలిదానం, అవయవదానం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమ్ అని చెప్పామనీ, ఆ మాట మీద నిలబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్ షేరింగ్ పెరిగిందన్నారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేయడంతో ప్రజలు 1.5 శాతం ఎక్కువ ఓట్లను వేసి ఆశీర్వదించారని తెలిపారు. 150 రోజుల పాదయాత్ర, ప్రజాస్వామిక వాదులను ఒక్కటి చేయడం, ఇండియా కూటమిని సమన్వయం చేసుకుని ముందుకు సాగడం లాంటి విషయాల్లో రాహుల్‌గాంధీ సక్సెస్ అయ్యారన్నారు. మోడీ గ్యారంటీకి కాలం చెల్లిందనీ, ఎన్డీఏ కూటమి నుంచి ఆయన తిరిగి ప్రధాని పదవి చేపట్టొద్దని హితవుపలికారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి 64 మంది ఎమ్మెల్యేలు, తమ మిత్రపక్షం సీపీఐ నుంచి ఒక ఎమ్మెల్యే గెలుపొందారనీ, అప్పుడు 39.5 శాతం ఓట్లు దక్కాయని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లతో 8 ఎంపీ సీట్లు గెలిచామనీ, ఆ రకంగా 1.5 శాతం మేర ఓట్లు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో కొత్తగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానాన్ని దక్కించుకున్నామన్నారు. 2019లో ...2లో

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

రాష్ట్రంలో ఇకపై ఏటా డిసెంబర్ తొమ్మిదో తేదీన తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ రోజు సచివాలయంతో పాటు అన్ని కార్యాలయాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. డిసెంబర్ 9న తెలంగాణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. ఈసారి ఉత్సవాలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీని ఆహ్వానించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

ఉత్కంఠగా పట్టభద్రుల కౌంటింగ్..

- కొనసాగుతున్న మొదటి రౌండ్ లెక్కింపు
- ప్రతి రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు
- రాత్రి వరకు తేలనున్న ఫలితం
- పకడ్బందీగా కౌంటింగ్ : కలెక్టర్
- లెక్కించిన ఓట్లలో మల్లన్న ముందంజ

వివరాలు 6లో



యూపీ ఓటర్లు తెలివైన వాళ్లు



- ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని ఓటర్లు తెలివైనవాళ్లు అని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షులు అఖిలేశ్ యాదవ్ ప్రశంసించారు. రాష్ట్రంలో ఇండియా వేదిక సాధించిన విజయం వెనుకబడిన ...2లో

నేటినుంచి జయశంకర్ బడిబాట

19 వరకు నిర్వహణ

- సవరణ మార్గదర్శకాలు విడుదల

వివరాలు 2లో

ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తాం

బలమైన ప్రతిపక్షంగా సమస్యలపై పోరాడుతాం

- బీజేపీకి ప్రజలు తగిన సమాధానం ఇచ్చారు : ఇండియా ఫోరం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో బీజేపీ పాలనను అంతమొందించాలన్న ప్రజల ఆకాంక్షను సాకారం చేసేందుకు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటామని ఇండియా ఫోరం ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల సమీక్షపై బుధవారం సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా ఫోరం భేటీ అయ్యింది. ఇందులో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ ప్రయత్నానికి వ్యతిరేకంగా తొందరపాటు చర్యలు తీసుకోకూడదని నిర్ణయించింది. బలమైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను లేవనెత్తుతామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా వ్యతిరేకిస్తామని ఇండియా ఫోరం నేతలు స్పష్టం చేశారు.



సమావేశానంతరం మల్లికార్జున్ ఖర్గే మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ ద్వేషపూరిత రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెప్పారన్నారు. ఇది రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇచ్చిన తీర్పు అని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, మోడీ పాలనలో సృష్టించిన బీజేపీ క్రోనీ క్యాపిటలిజానికి వ్యతిరేకంగా ఉందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణపై ఓటర్లు ఆసక్తి చూపారని, ఇండియా ఫోరానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మోడీ నాయకత్వంలో బీజేపీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఇండియా ఫోరం పోరాటం కొనసాగుతూనే ...13లో



హైదరాబాద్‌లో భారీ వర్షం

- ట్రాఫిక్ జామ్.. వాహనదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది. పలు ప్రాంతాల్లో ముందుగా ఓ వైపు ఎండ.. మరోవైపు వర్షపు జల్లులు పడ్డాయి. ఆ తర్వాత ఉరుములు, మెరుపుతో కూడిన భారీ వర్షం కురిసింది. దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేట్, పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. శిల్పారామం, కొండాపూర్, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, తార్నాక, లక్డీకాపూల్, కోఠి, గచ్చిబౌలి, మాదాపూర్, లింగంపల్లి, కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, పంజాగుట్ట, ఖైరతాబాద్, ...13లో

మళ్లీ సంకీర్ణ రాజకీయాలు

దశాబ్దం తర్వాత బీజేపీకి తప్పనిసరైన మిత్రుల అవసరం

- టీడీపీ, జేడీయూ లేకుంటే ప్రభుత్వ ఏర్పాటు అసాధ్యమే
- ఇది మోడీకి పరీక్షే



మూడోసారి అధికారంలోకి రావాలని తహతహలాడిన బీజేపీకి ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలంగా వీయడంతో అత్తెసరు మెజారిటీని చేరుకోవ డానికి ఆపసోపాలు పడింది. దీంతో దశాబ్ద కాలం తర్వాత దేశంలో మళ్లీ సంకీర్ణ రాజకీయాలకు తెర లేచింది. 90వ దశకం ద్వితీయార్థంలో ఎన్డీఏ, యునైటెడ్ ఫ్రంట్ మధ్య సార్వత్రిక సమరం నడిచింది. ఆ తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడు బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో 16 స్థానాలు గెలుచుకున్న తెలుగుదేశం, బీహార్‌లో 14 సీట్లు సాధించిన జేడీయూ పార్టీల మద్దతు తప్పనిసరి అయింది.

న్యూఢిల్లీ : లోక్‌సభ ఫలితాల నేపథ్యంలో ఎన్డీఏ, ఇండియా కూటమి తమ తమ భాగస్వామ్య పక్షాలతో విస్తృతంగా చర్చలు జరుపుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో సంప్రదింపులు జరిపారు. మరోవైపు ఎన్సీపీ అధిపతి శరద్ పవార్ కూడా చంద్రబాబుతో మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి.

2014లో మోడీ ప్రధాని అయినప్పుడు దేశ రాజకీయాల్లో స్పష్టమైన చిత్రం కన్పించింది. బీజేపీకి మెజారిటీ స్థానాలు లభించడంతో ప్రభుత్వ మనుగడ కోసం భాగస్వామ్య పక్షాలపై ఆధారపడాల్సిన అవసరం రాలేదు. అప్పటికే భారత్ ఎన్నో సంకీర్ణ ప్రభుత్వాలు చూసింది. చాలా ప్రభుత్వాలు అస్థిరతతో కొట్టుమిట్టాడాయి. భాగస్వామ్య పక్షాలు తరచూ విధేయతలు మార్చుకునేవి. కానీ మోడీకి ప్రజలు స్పష్టమైన మెజారిటీ ఇవ్వడంతో సంకీర్ణ రాజకీయాలకు తెర పడింది. డిమాండ్ల సాధన కోసం ప్రధానిపై మిత్రపక్షాలు ఒత్తిడి తెచ్చే రోజులు పోయాయి. యూపీఏ-2 పాలనలో సంకీర్ణ రాజకీయాలపై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. విధానపరమైన మార్పులు ...13లో

బీజేపీ కోసం బీఆర్ఎస్ ఆత్మబలిదానం

(మొదటిపేజీ తరువాయి)

మూడు ఎంపీలుండగా ప్రస్తుతం ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. తమ ఎమ్మెల్యేలు గెలిచిన స్థానాల్లో ఈ ఎన్నికల్లోనూ మెజార్టీ దక్కిందని గుర్తుచేశారు. బీజేపీ గెలిచిన 8 పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ ఏడు చోట్ల డిపాజిట్లను కోల్పోయిందనీ, అది క్రాస్ ఓటింగ్ వల్లనే జరిగిందని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచీ తాను ఈ విషయాన్ని నొక్కి చెబుతూనే ఉన్నాననీ, ఫలితాల్లో అది స్పష్టంగా వెల్లడైందని తెలిపారు. టీఆర్ఎస్ ఏర్పడినప్పటి నుంచి లోక్‌సభలో ఆ పార్టీ ఎంపీలు లేకపోవడం ఇదే తొలిసారన్నారు. హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థికి ప్రతిసారీ 30 వేల నుంచి నుంచి లక్ష ఓట్ల వరకు మెజార్టీ దక్కేదనీ, ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం అక్కడ బీఆర్ఎస్ లీడ్ కేవలం 2,500 మాత్రమేనని తెలిపారు. దీన్నిబట్టే బీజేపీకి ఎంత క్రాస్ ఓటింగ్ జరిగిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ 22 శాతం అధిక ఓట్లను దక్కించుకుని 8 ఎంపీ స్థానాలను దక్కించుకున్నదనీ, అదే సమయంలో బీఆర్ఎస్ 22 శాతం ఓట్లను కోల్పోయిందని వివరించారు.

బీఆర్ఎస్ తెలంగాణలో తాను చస్తూ బీజేపీని గెలిపించేందుకు కృషి చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలుంటే కేవలం కేటీఆర్, కేసీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లోనే ఆ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మెజార్టీ వచ్చిందనీ, అదీ స్వల్పమేనని చెప్పారు. ఆ ముగ్గురూ ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ రాజకీయ అరాచకత్వాన్ని ప్రజాస్వామికవాదులు గమనించాలని కోరారు. బీజేపీని గెలిపించడానికి కేసీఆర్ ఆత్మార్పణం చేసుకున్నారనీ, చివరకు బూడిదే మిగిలిందని దెప్పిపొడిచారు. ఇప్పటికైనా వారు వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. కుటుంబాన్ని,



అక్రమాస్తులను కాపాడుకోవడానికి కేసీఆర్ చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ఉనికి, మనుగడ లేకుండా బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు. 2014లో బీజేపీ ఎన్నికల ప్రచారంలో పదిమంది కీలక నేతల ఫొటోలు పెట్టుకుని ప్రచారం చేస్తే 2024 వచ్చేసరికి ఏకవ్యక్తిస్వామ్యం పెరిగిందనీ, మోడీ గ్యారంటీ పేరుతో ఎన్నికలకు వెళ్లి బోర్లా పడ్డారని విమర్శించారు. మోడీ గ్యారెంటీని ప్రజలు తిరస్కరించడంతో ఆ పార్టీ ఎంపీల సంఖ్య 303 సీట్ల నుంచి 240కి పడిపోయిందన్నారు. ఇండియా, ఎన్డీయే కూటముల మధ్య ఓటు షేరింగ్‌లో ఒకశాతమే తేడా ఉందనీ, ఎన్డీయేకు పోటాపోటీగా సీట్లు సాధించామని తెలిపారు. ప్రజలు తిరస్కరించిన నేపథ్యంలో మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టవద్దనీ, ఎన్డీయే కూటమి నుంచి ఎవరినైనా ఎన్నుకుంటే మేలని చెప్పారు. వ్యక్తి పూజను మాని ప్రజాస్వామ్యయుతంగా ముందుకెళ్లాలని బీజేపీ నేతలకు సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తామనీ, గెలుపోటములకు బాధ్యత తనదేనని నొక్కిచెప్పారు. కేసీఆర్ రాజకీయ జూదగాడనీ, అతను ఉన్నంత కాలం కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉంటారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రబోధానుసారంగా నడుచుకోవాలని కోరారు. మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీలను చీల్చి అధికారం చేపట్టామని భుజాలు తడుముకున్న బీజేపీకి తాజా ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలోనూ ఆ ప్రయత్నం చేసే అవకాశముందన్నారు.

చంద్రబాబు నాయుడు ఆహ్వానిస్తే వెళ్తా : సీఎం

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే వెళ్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇక నుంచి హైదరాబాద్ ఒక్క తెలంగాణకే రాజధాని అన్నారు. రాష్ట్ర విభజన సమస్యలు, మిగతా ఆస్తులు, నీటిపంపకాలు, తదితరాలను ఏపీ ప్రభుత్వంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరితోనైనా చర్చిస్తామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంపై ఇప్పటికీ కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల బలోపేతానికి కృషి చేద్దాం



- బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం కోసం గురువారం నుంచి ఈనెల 19 వరకు జరిగే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని దోమల్‌గూడ యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల నమోదుతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ద్వారా సర్కారు బడుల్లో చదివే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చిన వారమవుతామని అన్నారు. అందుకోసం పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవడంతోపాటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తప్పనిసరిగా సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను సజావుగా పూర్తి చేయాలి : జంగయ్య

ఈ సమావేశానికి అధ్యక్ష వహించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లేక తొమ్మిదేండ్లుగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఆరేండ్లుగా బదిలీలు చేపట్టకపోవడంతో విద్యారంగానికి తీవ్ర నష్టం కలిగిందన్నారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించి సజావుగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు డీఏల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. 2022 జులై నుంచి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన నాలుగు విడతల డీఏను వెంటనే ప్రకటించాలని కోరారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి : చావ రవి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ–కుబేర్ పేరుతో మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవు, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ రుణాలు, ఫైనల్ పేమెంట్లన్నింటినీ ఏండ్ల తరబడి సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచిందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర వేదనకు గురిచేసిందనీ, పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ బదిలీలపై ఉన్న స్టే ఎత్తివేతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేజీబీవీ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించి, ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ, బీసీ గురుకులాల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ, జనరల్ గురుకులాల బోధనా సమయాన్ని ఇతర గురుకులాలతో సమానంగా మార్చాలని చెప్పారు. అప్‌గ్రేడ్ చేసిన 10,479 పండిట్, పీఈటీల అప్‌గ్రెడేషన్ పోస్టులను పాఠశాలలకు కేటాయించి పండితులు, పీఈటీలకు పదోన్నతులివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, సిహెచ్ దుర్గా భవాని, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకులు పి మాణిక్‌రెడ్డి, కుటుంబ సంక్షేమ నిధి, రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె సోమశేఖర్, ఎం వెంకటి, వి శాంతికుమారి, ఎస్ మల్లారెడ్డి, డి సత్యానంద్, జి నాగమణి, కె రవికుమార్, ఎస్ రవిప్రసాద్‌గౌడ్, వై జ్ఞానమంజరి, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి జయశంకర్ బడిబాట

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో గురువారం నుంచి జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈనెల 19 వరకు నిర్వహిస్తారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సవరణ మార్గదర్శకాలను బుధవారం జారీ చేశారు. అనంతరం సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల మూడు నుంచి ప్రారంభం కావాల్సిన బడిబాట కార్యక్రమం గురువారానికి వాయిదా పడిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. అన్ని ఆవాసాల్లో బడిఈడు పిల్లలను గుర్తించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదును పెంచాలనీ, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీ), అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు (ఏఏపీసీ) సహాయం తీసుకుని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో బడిఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ (వీఈఆర్)ను అప్‌డేట్ చేయాలనీ, పర్మినెంట్ ఎన్‌రోల్‌మెంట్ నెంబర్ (పీఈఎన్)ను అప్‌డేట్ చేయాలని కోరారు.

ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆరో తరగతి, ఎనిమిదో తరగతిలో చేర్పించాలని వివరించారు. తక్కువ పిల్లలున్న పాఠశాలలను గుర్తించి వాటిలో పిల్లల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని డీఈవోలు, ఆర్జేడీలు, సమగ్ర శిక్ష ప్రాజెక్టుఅధికారులను ఆదేశించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలనీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సహాయంతో వారి వయసుకు తగ్గ తరగతిలో చేర్పించాలని పేర్కొన్నారు. బాలికల విద్య ప్రాముఖ్యతను గుర్తించాలనీ, బాలికల నమోదును పెంచాలని కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, పౌరసమాజంలో విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) గురించి అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రుల పాత్ర గురించి వివరాలనీ, పేరెంట్ టీచర్ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించే ద్విభాషా పాఠ్యపుస్తకాల పంపిణీ, నోట్ పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి వాటిపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డిజిటల్ తరగతి గదులు, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం గురించి వివరించాలని తెలిపారు. ఇంటింటా చదువుల పంట వంటి కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కలెక్టర్లు, డీఈవోలు, ఎంఈవోలు, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. ఈనెల పదో తేదీ వరకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఒక జత యూనిఫారం విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేయాలని కోరారు.

యూపీ ఓటర్లు తెలివైన వాళ్లు

(మొదటిపేజీ తరువాయి)

తరగతులు, దళితులు, మైనార్టీల (పీడీఏ) యొక్క విజయని అన్నారు. ప్రజాశక్తి కంటే ఏమార్చే రాజకీయం పనిచేయదని ఓటర్లు నిరూపించారన్నారు. 'ప్రియమైన ఉత్తరప్రదేశ్‌లోని తెలివైన ఓటర్లు.. రాష్ట్రంలో ఇండియా వేదిక విజయం నిర్లక్ష్యానికి, దోపిడీకి, అణిచివేతకు గురైన దళిత, బహుజనలు, వెనుకబడిన, మైనార్టీ, గిరిజన, జనాభాలో సగం (మహిళలు), ఆగ్ర వర్ణాలతో పేదల యొక్క విజయం. సమానత్వ హక్కు, గౌరవం, ఆత్మ–గౌరవం, గౌరవప్రదమైన జీవితం, రిజర్వేషన్ల హక్కు కల్పించే రాజ్యాంగాన్ని కాపాడ్డం కోసం భుజం భుజం కలిపి పోరాడారు' అని అఖిలేశ్ యాదవ్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. రైతులు, కార్మికులు, వ్యాపారుల కొత్త ఆశల విజయమని కూడా అన్నారు.



కొద్ది తేడా.. రూపురేఖలు మార్చేసింది

- **0.7 శాతం ఓట్ల తగ్గుదలతో 63 సీట్లు కోల్పోయిన బీజేపీ**
- **1.7 శాతం ఓట్ల పెరుగుదలతో సెంచరీకి చేరువైన కాంగ్రెస్**

న్యూఢిల్లీ : ఓట్లకు, సీట్లకు ఏ మాత్రం సంబంధం ఉండదని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి దేశవ్యాప్తంగా 37.3 శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు ఆ పార్టీ పొందిన ఓట్ల శాతం 36.6 శాతం. గతంలో కంటే స్వల్పంగానే ఓటింగ్ శాతం తగ్గినప్పటికీ బీజేపీ ఏకంగా 63 స్థానాలు కోల్పోవడం గమనార్హం. 2019లో 303 స్థానాలు గెలుచుకున్న కమలదళం ఇప్పుడు 240కే పరిమితమైంది. ఫలితంగా సొంత బలంపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కోల్పోయింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తన ఓటింగ్‌ను 19.5 శాతం నుంచి 21.2 శాతానికి, సీట్ల సంఖ్యను దాదాపు రెట్టింపునకు...అంటే 52 నుంచి 99కి పెంచుకుంది.

ఓటింగ్ శాతంలో స్వల్ప తేడా ఉన్నప్పటికీ సాధించిన సీట్ల సంఖ్యలో మాత్రం భారీ వ్యత్యాసం కన్పిస్తోంది. ఇలా ఎందుకు జరుగుతుంది? ఏదైనా పార్టీ ఒక రాష్ట్రంలో ఎక్కువ ఓట్ల శాతాన్ని పొందిందనుకోండి. గతంలో ఆ రాష్ట్రంలో పార్టీకి పెద్దగా ఓట్లు లేకుంటే ఇప్పుడు అవి పెరిగినా సీట్ల సంఖ్యలో మార్పు కన్పించదు. అదే బాగా పోటీ ఉన్న రాష్ట్రాల్లో ఓట్ల శాతం తగ్గితే సీట్లు కూడా భారీగానే కోల్పోవచ్చు.

బీజేపీ ఫలితాలు ఇలా...

ఉదాహరణకు తమిళనాడులో బీజేపీ ఓటింగ్ 3.6 శాతం నుంచి ఒక్కసారిగా 11.2 శాతానికి పెరిగింది. కానీ ఆ రాష్ట్రంలో పార్టీకి ఒక్క సీటూ రాలేదు. అదే విధంగా పంజాబ్‌లో కూడా ఓటింగ్ 9.6 శాతం నుంచి 18.6 శాతానికి పెరిగింది. అయితే అక్కడ భాగస్వామ్య పక్షాలేవీ లేకపోవడంతో సీట్లు పొందలేకపోయింది. పైగా గతంలో ఉన్న రెండు స్థానాలనూ కోల్పోయింది.

మరో కోణంలో చూస్తే బీహార్‌లో బీజేపీ మూడు శాతం ఓట్లను కోల్పోయింది. దాని ఓటింగ్ 23.6 శాతం నుంచి 20.5 శాతానికి పడిపోయింది. ఫలితంగా ఆ పార్టీ ఐదు స్థానాలు చేజార్చుకుంది. పశ్చిమ బెంగాల్‌లో కేవలం 1.6 శాతం ఓట్లు తగ్గడం వల్ల ఆరు స్థానాలు వదులుకోవాల్సి వచ్చింది. మహారాష్ట్రలో అత్యంత నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. అక్కడ బీజేపీ ఓటింగ్ కేవలం 1.4 శాతం మాత్రమే (27.6 శాతం నుంచి 26.2 శాతానికి) తగ్గింది. కానీ గతంలో గెలుచుకున్న స్థానాల్లో సగం ప్రత్యర్థులకు దక్కాయి. 2019లో 23 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు 10 స్థానాలకే పరిమితమవ్వాల్సి వచ్చింది.

కాంగ్రెస్ ఫలితాలు అలా...

కాంగ్రెస్ పార్టీ దీనికి భిన్నమైన ఫలితాలు పొందింది. మహారాష్ట్రలో ఆ పార్టీకి ఒక శాతం కంటే తక్కువ ఓట్లే పెరిగాయి. కాంగ్రెస్ ఓటింగ్ 16.3 శాతం నుంచి 17.1 శాతానికే పెరిగినప్పటికీ దాని సీట్లు మాత్రం ఒకటి నుండి 13కి చేరాయి. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఓటింగ్ 34.2 శాతం నుంచి 37.9 శాతానికి పెరిగింది. అంతకుముందు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఒక్క సీటూ లేదు. ఇప్పుడు ఏకంగా ఎనిమిది స్థానాలను సొంతం చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఓటు షేర్ 6.3 శాతం నుంచి 9.5 శాతానికి పెరగ్గా సీట్ల సంఖ్య ఒకటి నుండి ఆరుకు చేరుకుంది.

సమాజ్‌వాదీకి...

లోక్‌సభలో మూడో అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన సమాజ్‌వాదీ పార్టీ యూపీలో తన ఓటింగ్‌ను 18 శాతం నుంచి 33.5 శాతానికి పెంచుకుంది. గతం లో ఎన్నడూ లేనంతగా దిగువసభలో 37 సీట్లు పొందింది. యూపీలో కాంగ్రెస్‌కు వచ్చిన 9 శాతం ఓట్లను కలుపుకుంటే ఇండియా బ్లాక్‌కు 43 శాతం ఓట్లు లభించాయి. ఫలితంగా ఎన్డీఏతో నువ్వా నేనా అనే రీతిలో పోరు జరిగింది. గత ఎన్నికల్లో సమాజ్‌వాదీ, బీఎస్పీ జట్టు కట్టి 37.3 శాతం ఓట్లు పొందాయి. ఎన్డీఏకు 50 శాతానికి పైగా ఓట్లు రావడంతో కూటమికి ప్రయోజనం దక్కలేదు. ఇప్పుడు కూటమిలో బీఎస్పీ లేకపోయినా ఎస్పీ-కాంగ్రెస్ జోడీ సత్తా చాటింది.


ఈ ఎన్నికల ఫలితాలు
బీజేపీకి గట్టి దెబ్బ : కేరళ సీఎం



తిరువనంతపురం : ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసేలా బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు 2024 లోక్‌సభ ఫలితాలు గట్టి దెబ్బ అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం అన్నారు. కాషాయ పార్టీకి అనుకూలంగా చేసిన ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలపై విజయన్ స్పందిస్తూ మతతత్వాన్ని ఉపయోగించి ముందుకు సాగాలన్న బీజేపీ ఎత్తులను భారత ప్రజలు విచ్ఛిన్నం చేశారని అన్నారు. త్రిసూర్‌లో బీజేపీ విజయాన్ని చాలా సీరియస్‌గా చూస్తున్నామని, దీనిపై సమీక్ష చేయనున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

తప్పుకుంటేనే మేలు

- పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు
- పలువురు మంత్రులు ఓడారు
- పరాజయాలతో భారీగా తగ్గిన సీట్లు
- ఇక వారణాసికే పరిమితంకండి
- మోడీకి రాజకీయ విశ్లేషకుల సూచన



నవ్విన నాపచేనే పండింది

అమేథీలో అభ్యర్థిని ప్రకటించడంలో కాంగ్రెస్ తాత్సారం చేసింది. అప్పుడు రాహుల్‌ను ఉద్దేశించి మోడీ 'భయపడవద్దు' అంటూ అపహాస్యం చేశారు. చివరి క్షణంలో కాంగ్రెస్ పార్టీ అమేథీలో కిషోర్‌లాల్‌ను బరిలో దింపింది. ఆయన బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీని 1,67,196 ఓట్ల అధిక్యతతో ఓడించారు. వారణాసిలో మోడీకి వచ్చిన మెజారిటీ కంటే ఇది ఎక్కువే.

న్యూఢిల్లీ : కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు నరేంద్ర మోడీకి ఇప్పటికే రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఈసారి మాత్రం ఆయనకు తీవ్ర ఆశాభంగమే కలిగించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీజేపీని కనీసం మ్యాజిక్ ఫిగర్ వరకూ చేర్చలేకపోయాయి. ఎన్డీఏ సైతం పూర్తి ఆధిక్యత కనబరచలేకపోయింది.

ఈ నేపథ్యంలో ప్రధాని పదవిలో కొనసాగే నైతిక, రాజకీయ హక్కు మోడీకి లేదని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేసి నూతన నాయకుడిని ఎన్నుకునేందుకు బీజేపీకి అవకాశం ఇవ్వాలని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మోడీ తన పేరును ఉపయోగిం చుకుంటూనే ఈ ఎన్నికల్లో పోరాడారు. తన పేరు చెప్పుకునే ఓట్లు అభ్యర్థించారు. ఆయన పార్టీ మ్యానిఫెస్టోకి సైతం 'మోడీ కీ గ్యారంటీ' అని పేరు పెట్టారు. ఒక్క మాటలో చెప్పాలంటే మోడీ అంతా తానై చక్రం తిప్పారు. కాబట్టి పార్టీ పరాజయాలకు కూడా ఆయనే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. బీజేపీ మ్యానిఫెస్టోలో మోడీ అనే పదం 67 సార్లు కన్పించింది. ఎంతగా మోడీ నామజపం చేసినప్పటికీ మెజారిటీకి అవసరమైన 272 సీట్లకు బీజేపీ చేరుకోలేక పోయింది. 2019లో గెలుచుకున్న స్థానాలను గణనీయంగా కోల్పోయింది.

మంత్రుల పరాజయం

ఈ ఎన్నికల్లో పలువురు కేంద్ర మంత్రులు మట్టి కరిచారు. స్మృతి ఇరానీ, అజయ్ మిశ్రా తెనీ, అర్జున్ ముండా, కైలాష్ చౌదరి, సంజీవ్ బాల్యన్, మహేంద్ర నాథ్ పాండే, కౌశల్ కిషోర్, రాజీవ్ చంద్రశేఖర్, సాధ్వి నిరంజన్ జ్యోతి, భాను ప్రతాప్ సింగ్ వర్మ, కపిల్ మోరేశ్వర్ పాటిల్, ఆర్‌కే సింగ్, వి.మురళీధరన్, ఎల్.మురుగన్, రావుసాహెబ్ దాదారావు దాన్వే, సుభాష్ సర్కార్ పరాజయం పాలయ్యారు. మంత్రుల పట్ల ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయిన నేపథ్యంలో వారితో పాటు ప్రధాని కూడా పదవిని త్యజించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

వారణాసికే పరిమితమైతే మంచిది

మోడీ తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఓటమి చవిచూడలేదు. గుజరాత్ శాసనసభలో ఆయన ముఖ్యమంత్రిగానే అడుగు పెట్టారు. పార్లమెంటులోనూ ప్రధానిగా ప్రవేశించారు.

అలాంటి నాయకుడికి తొలిసారిగా ఇప్పుడు చేదు అనుభవం ఎదురైంది. ఒకప్పుడు 'సంకీర్ణం' అంటే బలహీనమైనదని చెప్పిన మోడీ ఇప్పుడు మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వస్తోంది. వాటి దయాదాక్షిణ్యా లతో ప్రభుత్వాన్ని నడపాల్సి వస్తోంది. ఎప్పుడు భాగస్వామ్య పక్షాలకు కోపం వస్తే అప్పుడు మోడీ కాళ్ల కింద పీఠం కదిలిపోతుంది. దీనిని నివారించడానికి కూడా మోడీ ముందున్న ఒకే ఒక ప్రత్యామ్నాయం ....ప్రధాని పదవి నుండి వైదొలిగి, వారణాసికే పరిమితమై రాబోయే ఐదు సంవత్సరాలు నియోజక వర్గ అభివృద్ధి కోసం పని చేస్తే మంచిదని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

అక్కడా పరాజయాలే

యూపీలోనే కాదు...పలు హిందీ రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ఎదురు దెబ్బలు తగిలాయి. రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో మోడీ చేసిన విద్వేష ప్రసంగం గుర్తుండే ఉంటుంది. అక్కడి ప్రజలు మోడీని తిరస్కరిస్తూ కాంగ్రెస్‌కు 2.47 లక్షల ఓట్ల మెజారిటీని అందించారు. మణిపూర్‌లో జాతుల మధ్య చెలరేగిన హింసాకాండ కూడా బీజేపీ ఓటమికి కారణమైంది. ఆ రాష్ట్రంలోని రెండు స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ సుమారు లక్ష ఓట్ల మెజారిటీతో గెలుచుకుంది. మణిపూర్ హింసపై మోడీ ప్రదర్శించిన ఉదాశీనతను అక్కడి ప్రజలు క్షమించలేకపోయారు.

అయోధ్యలోనూ తప్పని ఓటమి

అయోధ్యలో రామమందిర నిర్మాణంపై బీజేపీ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. దేశ రాజకీయాలకు ఆ నగరాన్ని కేంద్ర బిందువుగా మార్చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నిర్మాణంలో ఉన్న దేవాలయంలో బాలరాముడి విగ్రహానికి జనవరిలో ప్రాణప్రతిష్ట చేశారు. ఆ కార్యక్రమానికి అతిరథ మహారథులను ఆహ్వానించారు. ఇంత చేసినా అయోధ్య రాముడు దయ తలచలేదు. అక్కడే (ఫైజాబాద్) బీజేపీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రాజకీయ ప్రయోజనాల కోసం రామమందిర నిర్మాణానికి విశేష ప్రాచుర్యం కల్పించిన ప్రధానిని యూపీ ప్రజలు తిరస్కరించారు.

ఆగిపోయిన విజయాల ప్రయాణం

నరేంద్ర మోడీ విజయాల ప్రయాణం దశాబ్దం క్రితం యూపీ నుండే ప్రారంభమైంది. యూపీ ప్రజల నిరాదరణతో ఇప్పుడది ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో కోవిడ్ సమయంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోతే అలహాబాద్‌లోని త్రివేణీ సంగమంలో అంత్యక్రియలు జరిపారు. ఆ మరణాల లెక్క ఇప్పటి వరకూ బయటికి రాలేదు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా అలహాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించింది. 58,795 ఓట్ల తేడాతో బీజేపీ ఓడింది. యూపీలో 2014లో 71 స్థానాలు, 2019లో 62 స్థానాలు గెలుచుకున్న బీజేపి ఇప్పుడు 33 సీట్లకే పరిమితమైంది. కేంద్రంలో సొంత బలంపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీకి 30 సీట్లు తక్కువ పడ్డాయి.

తెలుగు రాష్ట్రాలకూ
మతోన్మాద ముప్పు!

- బీజేపీ గెలుపుతో ఆందోళనలు
- పొరుగు నుంచీ ఉద్రిక్తతల ప్రేరణకు ఆస్కారం
- అప్రమత్తంగా ఉండాలంటున్న లౌకికవాదులు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ప్రస్తుత ఎన్నికల ఫలితాలు తెలుగు రాష్ట్రాలకు ఇంటా బయటా మతోన్మాద ముప్పును తెచ్చిపెట్టాయి. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కట్టగా, వైసీపీ ప్రభుత్వ నిరంకుశ, విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రజలు పొత్తులో పోటీ చేసిన బీజేపీకి కొన్ని చోట్ల ఓటేసి గెలుపునందించారు. ఆ పార్టీ పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి తొమ్మిది చోట్ల గెలిచింది. ఆరు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి మూడు చోట్ల నెగ్గింది. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. నోటా కంటే తక్కువగా, ఒక్క శాతం లోపు ఓట్లే బీజేపీకి వచ్చాయి. కూటమి కట్టి ఈమారు ఆ పార్టీ లాభపడింది. రెండున్నర శాతానికిపైగా ఓట్లు తెచ్చుకున్నట్లు ప్రాథమిక సమాచారం. కేంద్రంలో మోడీ సారథ్యంలో బీజేపీ అధికారంలోకొచ్చాక ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ఒక పథకం ప్రకారం దేశ వ్యాప్తంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందేందుకు యత్నిస్తోంది. ఏపీలోనూ అటువంటి ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. మరోవైపు తెలంగాణలోనూ బీజేపీ ఎనిమిది సీట్లను కైవసం చేసుకున్నది. ఇప్పటికే ఒడిశాను కమలం గుప్పెట్లోకి తెచ్చుకున్నది. ఎలాగైనా దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని బీజేపీ ఎప్పటి నుంచో ఎత్తులేస్తోంది.

మత భావనల వ్యాప్తి

టీడీపీ హయాంలో విజయవాడలో రోడ్ల విస్తరణలో హిందూ దేవాలయాలను కూలగొట్టారని బీజేపీ పరివారం నానా యాగీ చేసింది. వైసీపీ వచ్చాక అంతర్వేదిలో రథం దగ్ధం హిందూ వ్యతిరేకుల కుట్ర అంటూ సాధు సంతులను పోగేసి గోల చేసింది. రామతీర్థంలో విగ్రహాలు, ఇంకా పలు ప్రదేశాల్లో హిందూ దేవుళ్ల విగ్రహాల ధ్వంసం వంటి సంఘటనలపై కృత్రిమ ఆందోళనలను ప్రేరేపించింది. తిరుమలలో వెంకటేశ్వర స్వామికి అపచారం జరిగిందని వాపోయింది. జగన్ క్రైస్తవాన్ని అనుసరిస్తూ హిందువులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపణలు గుప్పించింది. వీలు చిక్కినప్పుడల్లా బీజేపీ, సంఘ్‌లు ప్రజల్లో మతోన్మాద భావనలను రెచ్చగొ డుతున్నా వైసీపీ పెద్దగా పట్టించుకోలేదు. పైన బీజేపీతో ఉన్న లాలూచీ వల్లనే జగన్ సర్కారు మతోన్మాద ప్రేరేపిత చర్యలపై సాచివేతగా ఉందని ఆరోపణలూ వచ్చాయి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం హిందూపురంలో హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలను బీజేపీ లేవదీసింది. అప్పుడు కేంద్రంలో వాజ్‌పేయి ప్రభుత్వం, రాష్ట్రంలో టీడీపీ సర్కారు ఉంది. అప్పుడు కూడా టీడీపీ ఎన్డీఏలో ఉంది. కదిరిలోనూ గొడవలు జరిగాయి. ఈ పూర్వరంగంలో ఈసారి రాష్ట్రంలో సీట్లు తెచ్చుకున్న బీజేపీ ఊరికనే ఉండదని, ఏదొక వంకతో ప్రజల మధ్య విద్వేషాలకు ఒడిగడుతుందన్న ఆందోళనలు పౌరసంఘాలు, లౌకిక వాదుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇది చంద్ర బాబు ప్రభుత్వానికి తలనొప్పేనని అభిప్రాయపడుతున్నాయి. అస్సలు బీజేపీ అంటే తెలియని ధర్మవరం, జమ్మలమడుగు అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ గెలిచింది. బీజేపీ జాతీయ కార్యదర్శి, సంఘ్‌తో సంబంధా లున్న సత్యకుమార్ ధర్మవరంలో గెలిచారు. అలాగే నర్సాపురం ఎంపీగా గెలిచిన వర్మ సైతం సంఘ్‌కు అత్యంత ప్రీతిపాత్రుడని లౌకిక వాదులు గుర్తు చేస్తున్నారు.

పొరుగు నుంచీ...

మరో పొరుగు రాష్ట్రం ఒడిశా కూడా బీజేపీ సీట్లను పెంచుకుంది. ఒడిశాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన బీజేపీ అనూహ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి పెరిగింది. ఆ రాష్ట్రంలోని 21 ఎంపీ స్థానాలకుగాను 2019 ఎన్నికల్లో 8 గెలిచిన ఆ పార్టీ, ఇప్పుడు 19 సీట్లకు ఎగబాకింది. తెలంగాణాలో ఒక్క అసెంబ్లీ సీటు ఉన్న బీజేపీ, 2023 ఎన్నికల్లో 8 సీట్లు తెచ్చుకుంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో అంతే సంఖ్యలో ఎంపీ స్థానాలను గెలిచింది. ఇక కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఇప్పటి లోక్‌సభ ఎన్నికల్లో 28 స్థానాలకు గాను 17 గెలిచింది. ఇటు రాష్ట్రం లోపల గతంలో లేని విధంగా ఎంఎల్‌ఎ, ఎంపీ స్థానాలను తెచ్చుకున్న బీజేపీ, పొరుగు రాష్ట్రాల్లోనూ ప్రాబల్యం చూపింది. ఈ నేపథ్యంలో ఎలాంటి మతోన్మాద జాడలూ లేని తెలుగు రాష్ట్రాల్లో ఉద్రిక్తతలు తలెత్తడానికి ఆస్కారం ఉందని, ప్రజలు, ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని లౌకిక, ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు.



నీ సోదరినైనందుకు
గర్వపడుతున్నా..
రాహుల్ గాంధీకి ప్రియాంక భావోద్వేగ పోస్టు

న్యూఢిల్లీ : నీ సోదరి అయినందుకు గర్వపడుతున్నానని రాహుల్‌గాంధీని ఉద్దేశించి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రియాంక భావోద్వేగంగా ఒక పోస్టు చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో ఈ పోస్టును చేశారు. ఎన్నికల యుద్ధభూమిలో రాహుల్‌గాంధీ సత్యాన్ని, నమ్మకాన్ని ప్రియాంక గాంధీ అభినందించారు. 'ఎవరు ఎన్ని అన్నా.. ఎన్ని చేసినా.. మీ నమ్మకాన్ని అనుమానిం చినా మీరు ధైర్యంగా ఉన్నారు. మీ నమ్మకాన్ని విడిచిపెట్టలేదు. నిజం కోసం పోరాటం ఆపలేదు. నిజాలను అణగదొక్కడానికి వారు అబద్ధాలను ప్రచారం చేసినా.. మీరు కోపం, విద్వేషం వ్యక్తం చేయలేదు' అని ప్రియాంక ప్రశంసించారు. రాహుల్ తన హృదయంలోని ప్రేమ, నిజం, దయతో పోరాటం చేసినందుకు ప్రియాంక అభినందించారు. 'ఇప్పటి వరకూ నిన్ను చూడలేని వారిని ఇప్పుడు నిన్ను చూడనీ.. కానీ మాలో చాలా మందికి తెలుసు, చూశాం నువ్వు మా అందరికంటే ధైర్యవంతుడని' అని ప్రియాంక తెలిపారు. హుల్‌గాంధీ.. నేను మీ సోదరి అయినందుకు గర్వపడుతున్నాను' అని ప్రియాంక చెప్పారు.

యూపీపై అంచనాలు తప్పాయి

- ప్రభుత్వ వ్యతిరేకతను పసిగట్టలేకపోయాం
- కులాల ప్రభావాన్ని ఊహించలేదు
- ఎగ్జిట్ పోల్స్‌పై సర్వే సంస్థల అంగీకారం



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు మంచి ఆధిక్యత లభిస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా వాస్తవ ఫలితాలు అందరికీ దిగ్భ్రాంతిని కలిగించాయి. ఉత్తరప్రదేశ్‌లో తమ అంచనాలు తప్పాయని పలు సర్వే సంస్థలు అంగీకరించాయి. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ 37 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ కూడా దాదాపు అంతే సంఖ్యలో స్థానాలు పొందింది. అయితే కాషాయ పార్టీకి యూపీలో 60 సీట్లు వస్తాయని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసిన సంగతి తెలిసిందే. అన్నింటికంటే ఆశ్చర్యాన్ని కలిగించిన విషయమేమంటే అయోధ్య (ఫైజాబాద్)లో బీజేపీ అభ్యర్థి పరాజయం చవిచూశారు. అక్కడ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవదేష్ ప్రసాద్ గెలుపొందారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏకు 361 నుండి 401 స్థానాలు, ఇండియా బ్లాక్‌కు 131-166 స్థానాలు వస్తాయని ఇండియా టుడే-యాక్సిస్ మై ఇండియా తెలిపింది. తమ అంచనాలు తప్పడంపై యాక్సిస్ మై ఇండియా ఛైర్మన్, ఎండీ ప్రదీప్ గుప్తా మాట్లాడుతూ తాము అనుకున్న దాని కంటే ఎన్డీఏకు 60 స్థానాలు తక్కువ వచ్చాయని చెప్పారు. పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌పై తాము సరైన అంచనాలు వేయలేకపోవడమే దీనికి కారణమని ఆయన అంగీకరించారు. దళితుల ఓట్లు ఎటు వెళ్లాయో ఊహించలేకపోయామని, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలో సైతం తమ అంచనాల కంటే ఎన్డీఏకు 14, 10 స్థానాలు తగ్గాయని వివరించారు.

ఎన్డీఏకు 371-401 స్థానాలు వస్తాయని ఇండియా టీవీ-సీఎన్‌ఎక్స్ పోల్ తెలిపింది. యూపీ విషయంలో తమ అంచనాలు ఎందుకు తప్పాయో ఇంకా అధ్యయనం చేయలేదని సీఎన్‌ఎక్స్ డైరెక్టర్ భవేష్ ఝా చెప్పారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించి తమ అంచనాలు దాదాపు వాస్తవ ఫలితాలకు దగ్గరగానే ఉన్నాయని తెలిపారు.

ఎగ్జిట్ పోల్స్‌ను 'మోడీ ఫాంటసీ పోల్స్'గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసేందుకు, డబ్బు సంపాదించాలని అనుకునే వారికి సాయపడేందుకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించారని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. సర్వేల నిర్వాహ కులు, సెఫాలజిస్టులు మాత్రం తమను తాము సమర్థించుకునే ప్రయత్నం చేశారు. అయితే కీలక రాష్ట్రంలో ప్రజల మొగ్గు ఎటు వైపు ఉన్నదో ఊహించడంలో విఫలమయ్యామని, తప్పుడు అంచనాలకు వచ్చామని అంగీకరించారు. 'రాష్ట్రాల వారీగా వేసిన అంచనాల్లో కేవలం యూపీ విషయంలో మాత్రమే పొరపాటు జరిగింది. బెంగాల్, మహారాష్ట్రపై సరిగానే అంచనాలు వేశాం. యూపీలో మాత్రం అంచనాలు, ఫలితాలు వేర్వేరుగా ఉన్నాయి' అని సీ ఓటర్‌కు చెందిన యశ్వంత్ దేశ్‌ముఖ్ చెప్పారు. ఎన్డీఏకు 353-383, ఇండియా బ్లాక్‌కు 152-182 స్థానాలు వస్తాయని ఏబీపీ-సీ ఓటర్ తెలిపింది. సీట్ల విష యంలో అంచనాలు తప్పినా పార్టీలకు వచ్చిన ఓట్ల శాతాన్ని మాత్రం దాదాపుగా సరిగానే చెప్పామని దేశ్‌ముఖ్ తెలిపారు. ఎన్డీఏకు 362-392, ఇండియా బ్లాక్‌కు 141-161 సీట్లు వస్తాయని జన్ కీ బాత్ చెప్పింది. యూపీలో ప్రభుత్వ వ్యతిరేకత, కుల ప్రభావాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయామని జన్ కీ బాత్‌కు చెందిన ప్రదీప్ భండారీ చెప్పారు. సమాచారాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి అంచనాలు రూపొందిస్తామని, అయితే యూపీలో కులాల ప్రభావాన్ని సరిగా ఊహించలేదని ఆయన తెలిపారు.

దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభకు గానూ మొత్తం 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో.. మైనారిటీలైన ముస్లిం అభ్యర్థులు తక్కువ మంది మాత్రమే ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పలు పార్టీల నుంచి మొత్తం 78 మంది బరిలో ఉండగా.. 24 మంది మాత్రమే గెలిచినట్టు సమాచారం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 115 మంది ముస్లిం అభ్యర్థులు పోటీలో నిలిచారు. 27 మంది మాత్రమే ఎన్నికయ్యారు. అయితే, బీజేపీ నుంచి ఏ ఒక్క అభ్యర్థి ఎన్నిక కాకపోవటం గమనార్హం.

తగ్గిన ముస్లిం ప్రాతినిధ్యం

- బరిలో 78 మంది.. ఎన్నికైంది 24 మంది
- పోటీలో, గెలుపులో తగ్గిన అభ్యర్థుల సంఖ్య
- కాంగ్రెస్ నుంచి అధికంగా ఏడుగురు విజయం
- టీఎంసీ నుంచి ఐదుగురు, ఎస్పీ నుంచి నలుగురు
- గత ఎన్నికల్లో బరిలో 115 మంది.. గెలిచినవారు 27 మంది
- బీజేపీ నుంచి శూన్యం



కాంగ్రెస్ నుంచి అధికం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నుంచి ముస్లిం ఎంపీలు అధిక సంఖ్యలో గెలిచారు. హస్తం పార్టీ గుర్తుపై ఏడుగురు విజయం సాధించారు. యూపీలోని ప్రధాన ప్రతిపక్షం సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచి నలుగురు గెలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నుంచి ఐదుగురు లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) నుంచి ముగ్గురు, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నుంచి ఇద్దరు విజయం సాధించారు. ఎంఐఎం నుంచి ఒకరు, స్వతంత్రులు ఇద్దరు గెలుపొంది 18వ లోక్‌సభకు వెళ్లనున్నారు.

పశ్చిమ బెంగాల్ నుంచి మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్

ఈ సారి ఎన్నికల్లో గెలిచిన ముస్లిం అభ్యర్థుల్లో భారత మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ కూడా ఉన్నాడు.తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయన పశ్చిమ బెంగాల్‌లోని బహరమ్‌పూర్ నుంచి తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) టికెట్‌పై పోటీ చేశాడు. ఈయన.. ఆరు సార్లు ఎంపీగా గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అధిర్ రంజన్ చౌధురీని 85,022 ఓట్ల తేడాతో ఓడించాడు. రాజకీయ అరంగేట్రంతోనే విజయం సాధించిన డాషింగ్ క్రికెటర్ యూసఫ్ పఠాన్.. తొలిసారిగా పార్లమెంట్ మెట్లు ఎక్కబోతున్నాడు.

యూపీలో ఇలా..

యూపీలోని సహరన్‌పూర్ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఇమ్రాన్ మసూద్ 64,542 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అభ్యర్థి ఇక్రా చౌదరీ (29) కైరానా నుంచి గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి ప్రదీప్ కుమార్‌పై 69,116 ఓట్ల తేడాతో నియోజకవర్గాన్ని సొంతం చేసుకున్నారు. ఘాజీపూర్ సీటు నుంచి అఫ్జల్ అన్సారీ విజయం సాధించారు. ఎస్పీ అభ్యర్థి మొహిబుల్లా రాంపూర్ స్థానం నుంచి పోటీ చేసి 87వేలకు పైగా మెజారిటీతో బీజేపీ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ లోధిపై గెలుపొందాడు. అదే పార్టీ నుంచి సంభాల్ లోక్‌సభ స్థానానికి బరిలో దిగిన జియా ఉర్ రెహమాన్.. 1.2 లక్షల మెజారిటీని సాధించి బీజేపీ క్యాండిడేట్ పరమేశ్వర్‌లాల్ సైనీపై విజయం సాధించారు.

ఉమ్మడి జమ్మూకాశ్మీర్‌లో చక్కటి ప్రదర్శన

ఉమ్మడి జమ్మూకాశ్మీర్‌లోనూ ముస్లిం అభ్యర్థులు తమ సత్తా చాటారు. లడఖ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మహమ్మద్ హనీఫా.. 27,862 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జమ్మూకాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ కూడా విజయం సాధించారు. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) టికెట్‌పై అనంత్‌నాగ్-రాజౌరీ నుంచి పోటీ చేసిన మియాన్ అల్తాఫ్ అహ్మద్.. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీపై విజయం సాధించారు. శ్రీనగర్ ఎన్‌సీ అభ్యర్థి అగా సయీద్ రుహుల్ల మెహ్‌ది 3.56లక్షలకు పైగా ఓట్లను సాధించి గెలుపును సొంతం చేసుకున్నాడు.

అసద్.. హైదరాబాద్'షా'

ఇక హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తన స్థానాన్ని మరోసారి నిలబెట్టుకున్నాడు. 3,38,087 ఓట్ల భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థి మాధవీ లతను ఓడించి మరోసారి తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. ఆయనకు 6,61,981 ఓట్లు వచ్చాయి. ఈ విజయంతో ఆయన వరుసగా ఐదు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004 నుంచి ఆయన హైదరాబాద్ స్థానం నుంచి విజయం సాధిస్తూ వస్తున్నారు. అంతకముందు, 1984 నుంచి 1999 వరకు ఈ నియోజకవర్గం నుంచి అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలాహుద్దీన్ ఓవైసీ వరుసగా ఆరు సార్లు ఎంపీగా ఎన్నికయ్యాడు.

ఒక వ్యక్తి జీవితం అతని ప్రాథమిక విద్య, ఆరోగ్య సదుపాయాలపై ఆధారపడి వుంటుంది - డా. అమర్త్యసేన్

సంపాదకీయం

దొంగ దెబ్బ



దేశ వ్యాప్తంగా ప్రజానీకం ఎన్నికల హడావిడిలో మునిగిఉన్న వేళ కేంద్ర ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా భారీ భారాన్ని మోపింది. కౌంటింగ్ కూడా జరగక ముందే కేంద్రం మోపిన ఈ భారాన్ని అత్యధికమంది ప్రజానీకం గుర్తించనే లేదు. జేబులు ఖాళీ కావడం ప్రారంభమైన తరువాతే అత్యధికులు ఈ భారాన్ని గుర్తించారు. ఇటువంటి వంచనా విన్యాసాలు నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి కొత్తేమీ కాదు. గతంలో కూడా ఈ తరహా అనుభవాలు ముఖ్యంగా పెట్రో ఉత్పత్తుల ధరల విషయంలో దేశ ప్రజానీకానికి ఉన్నాయి. ఎప్పటికప్పుడు మోసపు మాటలతో ప్రజానీకాన్ని మభ్య పెట్టే మోడీ ప్రభుత్వం ఈ సారి కూడా అటువంటి పనికే తెగబడింది. లోక్‌సభకు ఏడు విడతల పోలింగ్ ప్రక్రియ జూన్ ఒకటవ తేదీన ముగిసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే (జూన్ 2) దేశ వ్యాప్తంగా టోల్ ఛార్జీలను పెంచింది. అదే రోజు దేశ వ్యాప్తంగా అమూల్, మదర్ డెయిరీ సంస్థలు పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ రెండూ ప్రభుత్వ నియంత్రణలో ఉండే సంస్థలే కావడం గమ నార్హం. ఈ సంస్థలు ధరల పెంపునకు సంబంధించి ప్రతిపాదనలు ఇచ్చి కొన్ని నెలలైనట్లు సమాచారం. ఇంత కాలం ఆ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పక్కన పెట్టిందో, పోలింగ్ ప్రక్రియ ముగిసీ, ముగియగానే ఎందుకు అనుమతించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ధరల పెంపునకు అనుమతివ్వడంతో కేంద్ర ప్రభుత్వ పెద్దల మాటల్లోని అసలు నిజం బట్ట బయలైంది. 2022లో అమూల్ సంస్థ మూడు సార్లు ధరలను పెంచింది. అదే సంవత్సరం మార్చి డిసెంబర్ నెలల మధ్య మదర్ డెయిరీ దఫ దఫాలుగా లీటర్‌కు పది రూపాయాలు పెంచింది. ఎన్నికల ఏడాది కావడంతో 2023లో ఎటువంటి పెంపు చేయని కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే బాదుడు ప్రారంభించింది. ఏరు దాటాక తెప్ప తగలేయడం మోడీ సర్కారుకు కొత్తేమీ కాదు. అందుకే ప్రజలు ఎన్నికల్లో కర్ర కాల్చి వాతపెట్టినట్టు తీర్పిచ్చారు.

టోల్ ఫీజుల సవరణకు సంబంధించిన నిర్ణయం వార్షిక ప్రాతిపదికన జరుగుతుంది. ఈ ఏడాది కూడా దానికి సంబంధించిన ప్రతిపాదనలను గత డిసెంబర్, జనవరి నెలల్లోనే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) కేంద్ర ప్రభుత్వానికి అందచేసింది. నూతన ఆర్థిక సంవత్సరంలో మొదటిరోజైన ఏప్రిల్ ఒకటి నుండి ఈ ప్రతిపాదనలు అమలులోకి రావాల్సి ఉంది. ఎన్నికల సమయం కావడంతో ఆ ప్రతిపాదనలకు తాత్కాలికంగా నిలుపుదల చేసిన కేంద్ర ప్రభుత్వం పోలింగ్ ప్రక్రియ ముగిసిన మరుసటి రోజు నుండే పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న 855 టోల్‌ప్లాజాల్లో సగటున 5 శాతం టోల్‌ఫీజు పెరిగింది. ఈ పెంపునకు సంబంధించిన ముందస్తు సమాచారం ఏమాత్రం లేకపోవడంతో అనేక చోట్ల వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొ న్నట్లు వార్తలు వచ్చాయి. కనీసం 5 రూపాయల నుండి 20 రూపాయల వరకు రోజువారీ ప్రయాణీకులపైనా, నెల పాస్‌లున్న వారికి రూ100 నుండి 400 రూపాయల వరకు భారం పడినట్లు వార్తలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ చేపట్టిన ఏడు పనుల్లో 7.50 లక్షల కోట్ల రూపాయల మేర అవకతవకలు చోటుచేసుకున్నట్లు గతేడాది కాగ్ ఇచ్చిన నివేదికలో పేర్కొంది. ఆ నివేదికలోని అంశాలపై ఇంతవరకు నామమాత్రపు చర్యలు కూడా తీసుకోని కేంద్ర ప్రభుత్వం టోల్ ఫీజుల పెంపునకు మాత్రం అనుమతిచ్చింది.

పాల ధరల పెంపు విషయంలోనూ ఇంతే. అన్ని రకాల పాలపై లీటరకు రెండు రూపాయల వంతున పెంచుకోవడానికి అమూల్, మదర్ డెయిరీలకు కేంద్రం అనుమతిచ్చింది. ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో ఉత్పత్తి ఖర్చు పెరగుతోందని, ఫలితంగా ధరలు పెంచాల్సి వస్తోందని ఈ సంస్థలు ప్రభుత్వానికి నివేదించాయి. నెలల తరబడి దేశవ్యాప్తంగా చేసిన ఎన్నికల ప్రచారంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచామని, ధరలను నియంత్రించామని కేంద్ర మంత్రులు చేసిన ప్రచారానికి ఇది విరుద్ధం కావడం గమనార్హం. పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ధరల పెంపునకు అనుమతివ్వడంతో కేంద్ర ప్రభుత్వ పెద్దల మాటల్లోని అసలు నిజం బట్ట బయలైంది. 2022లో అమూల్ సంస్థ మూడు సార్లు ధరలను పెంచింది. అదే సంవత్సరం మార్చి డిసెంబర్ నెలల మధ్య మదర్ డెయిరీ దఫ దఫాలుగా లీటర్‌కు పది రూపాయాలు పెంచింది. ఎన్నికల ఏడాది కావడంతో 2023లో ఎటువంటి పెంపు చేయని కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే బాదుడు ప్రారంభించింది. ఏరు దాటాక తెప్ప తగలేయడం మోడీ సర్కారుకు కొత్తేమీ కాదు. అందుకే ప్రజలు ఎన్నికల్లో కర్ర కాల్చి వాతపెట్టినట్టు తీర్పిచ్చారు. దీని నుంచైనా బీజేపీ ప్రభుత్వం ఏమైనా నేర్చుకుంటుందేమో చూడాలి. లేని పక్షంలో ప్రతిఘటనకు సిద్ధం కావడమే ప్రజానీకం ముందున్న మార్గం.


మతోన్మాదాన్ని తిప్పికొట్టిన ప్రజాతీర్పు



ఎస్. వీరయ్య

ఎన్నికల ఫలితాల అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ప్రధాని ముఖంలో నెత్తురు చుక్క లేదు. నిన్నటి దర్పం, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం కానరాలేదు. ఆయన మూడోసారి ప్రధానమంత్రి కాలేనేమోనన్న భయం ఉన్నదని అనుకోలేము. తాము, తమ మిత్రులు కలిపి చావుతప్పి కన్ను లొట్టబోయినా మేజిక్ ఫిగర్ దాటారు. అయినా ప్రధానిలో ఎందుకంత నిర్వేదం? మరోవైపు ఏపి అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి ఛాయలు కనుచూపుమేరలో కనిపించలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ నేత ప్రజలకు ముఖం కూడా చూపించకుండా ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. ఈ మూడు సందర్భాలకూ ఒక సారూప్యత కనపడుతున్నది. అహంభావం, ఏకపక్ష ధోరణులను ప్రజలు అంగీకరించలేదు. కేవలం సంక్షేమ చర్యలతో శాశ్వత ఓటు బ్యాంకుగా మారడానికి ప్రజలు సిద్ధంగా లేరు. బీజేపీ విషయంలో కూడా మతం పేరుతో శాశ్వతంగా మోసపోవడానికి సిద్ధపడలేదు. వారి సమస్యలకు పరిష్కారం కోరుకుంటు న్నారు. పోరాడేందుకు హక్కులు కావా లంటున్నారు. శ్రామికులు ఐక్యంగా పోరాడాలను కుంటున్నారు. అందుకు ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను కోరుకుంటున్నారు.

గత ఎన్నికలలో ఒంటరిగానే మెజారిటీ సాధించిన బీజేపీ ఇప్పుడు మిత్రులు ఉంటే తప్ప ప్రభుత్వం ఏర్పాటు చేయ గల స్థితిలో లేదు. సొంతగానే 370 సీట్లు సాధించాలనీ, ఎన్‌డిఏగా 400 దాటాలని కన్న కలలు కల్లలయ్యాయి. తాను ఆడింది ఆటగా సాగాలనుకున్న ప్రధానికి పగ్గాలు పడ్డాయి. మోడీ నాయకత్వంలో జరిగిన ఏ ఎన్నికలలోనూ ఇంతటి ఎదురు దెబ్బ చవిచూడలేదు. బీజేపీకి 65 సీట్లు తగ్గాయి. తన మంత్రివర్గ సహచరులు 13మంది ఓడిపోయారు. తమకు ప్రతిష్టాత్మకమైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో



గత ఎన్నికలలో ఒంటరిగానే మెజారిటీ సాధించిన బీజేపీ ఇప్పుడు మిత్రులు ఉంటే తప్ప ప్రభుత్వం ఏర్పాటు చేయ గల స్థితిలో లేదు. సొంతగానే 370 సీట్లు సాధించాలనీ, ఎన్‌డిఏగా 400 దాటాలని కన్న కలలు కల్లలయ్యాయి. తాను ఆడింది ఆటగా సాగాలనుకున్న ప్రధానికి పగ్గాలు పడ్డాయి. మోడీ నాయకత్వంలో జరిగిన ఏ ఎన్నికలలోనూ ఇంతటి ఎదురు దెబ్బ చవిచూడలేదు. బీజేపీకి 65 సీట్లు తగ్గాయి. తన మంత్రివర్గ సహచరులు 13మంది ఓడిపోయారు. తమకు ప్రతిష్టాత్మకమైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో మోడీ దిగ్భ్రమకు లోనయ్యే ఫలితాలు చవిచూడాల్సి వచ్చింది. చివరకు తనకే వారణాసిలో మెజారిటీ అట్టడుగుకు జారిపోయింది. 2019లో 4,79,505ఓట్లు మెజారిటీ నుంచి ఇప్పుడు 3లక్షలకు పైగా తగ్గి కేవలం 1,52,513 ఓట్లు మాత్రమే ఆధిక్యత లభించింది. అంతేనా! అయోధ్య అంతర్భాగంగా ఉన్న ఫైజాబాద్ నియోజక వర్గంలో, పైగా 80శాతం హిందువులున్న చోట కూడా బీజేపీ ఓడిపోయింది.

మోడీ దిగ్గ్రమకు లోనయ్యే ఫలితాలు చవిచూడాల్సి వచ్చింది. చివరకు తనకే వారణాసిలో మెజారిటీ అట్టడుగుకు జారిపోయింది. 2019లో 4,79,505ఓట్లు మెజారిటీ నుంచి ఇప్పుడు 3లక్షలకు పైగా తగ్గి కేవలం 1,52,513 ఓట్లు మాత్రమే ఆధిక్యత లభించింది. అంతేనా! అయోధ్య అంతర్భాగంగా ఉన్న ఫైజాబాద్ నియోజక వర్గంలో, పైగా 80శాతం హిందువులున్న చోట కూడా బీజేపీ ఓడిపోయింది. "సీతయ్య ఎవరి మాటా వినడు" అన్నట్టు అహంభావం ప్రదర్శించే ప్రధాని ఈ ఫలితాలతో నిశ్చేష్టుడైపోవడంలో ఆశ్చర్యమేముంది? పేలవంగా ప్రసంగించడం సహజమే కదా!

వారణాసిలో వాతలను, అయోధ్యలో ఓటమిని ఎట్లా అర్థం చేసుకోవాలి? ఈ రెండూ నిరంతరం భక్తిపారవశ్యంలో మునిగిన జనంతోనూ, ఆధ్యాత్మిక వాతావరణంలోనూ ఉంటాయి. పైగా ఏడు దశలలో జరిగిన పోలింగ్ ప్రక్రియలో ప్రధాని మోడీ విడతకొక్క నాటకానికి తెరలేపారు. ప్రపంచవ్యాపితంగా మోడీ ఘనత వికసిస్తున్నదనీ, ఇది వికసిస్తున్న భారతదేశమనీ, రెండు దశల పోలింగ్‌లో ఎంత ప్రచారం చేసుకున్నా జనం పట్టించుకోలేదు. మూడవ దశ పోలింగు నుంచి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. మతపరమైన విభజనతో 80శాతంగా ఉన్న హిందువులను తన ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. మరో రెండు దశలు దాటిన తరువాత మత సామరస్యానికి తానే ప్రతీకగా చెప్పుకోవడం మొదలుపెట్టారు. బాల్యం నుంచి ముస్లిం కుటుంబాలతోనే కలిసిపోయి జీవించినట్టు చెప్పుకున్నారు. ఆరవ దశకు తానే దేవుడిని అన్నారు. ఏడవ దశ తర్వాత ధ్యానంలోకి వెళ్ళిపోయానన్నారు. నలభైఅయిదు గంటల ధ్యానం కూడా మతపరమైన పోలరైజేషన్‌కు ఉపయోగపడుతుందన్నది ఆయన ఎత్తుగడ. ఊసరవెల్లిని మోడీ మాత్రం మరపించారు. ఇన్ని జిత్తులు ప్రదర్శిస్తేగానీ ఆమాత్రం ఫలితాలు రాలేదు. అయినా అయోధ్యలో, వారణాసిలో వచ్చిన ఫలితాలతో మోడీకి, ఆయన భక్తులకు నిద్ర పట్టక పోవచ్చు. ఇందులో పెద్దగా ఆశ్చర్యపడవల్సింది లేదు. ప్రజలలో అత్యధికులు భక్తులే. మోడీ పుట్టకముందునుంచీ, బీజేపీ ఆవిర్భవించకముందు నుంచీ, ఆర్ఎస్ఎస్ అంకురించకముందునుంచీ భక్తులే. సమస్యలు పెరిగినపుడు, పట్టించుకునే దిక్కు లేనపుడు దేవుడే దిక్కు అని జనం నమ్మకం. తాతల తండ్రుల నుంచీ కుటుంబంలో నేర్చుకుంటున్నది అదే. కానీ ఆధునిక సమాజంలో మనం ఉన్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించాలని వారు కోరుకుంటారు. పాలకులూ, పార్టీలు కూడా సమస్యల పరిష్కారానికి దేవుడినీ, మతాన్ని ఆశ్రయించమని ఉచిత సలహాలు ఇస్తే, ఆపాటికి అధికారంలో మీరు ఎందుకున్నారని ప్రశ్నిస్తారు. తమ బాధ్యతల నిర్వ హణలో విఫలమయినప్పుడే పాలకులు దేవుడివైపు, మతంవైపు ప్రజల దృష్టి మరలిస్తారని అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు. మతం గురించి చెప్పడానికి వారికి మతగురువులు ఉన్నారు. ఆధునిక వ్యవస్థలో ఒక రాజకీయ పార్టీనుంచి ప్రజలు ఆశిస్తున్నది అది కాదు.

ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావాలని కోరుకున్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు కావాలనుకున్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే మార్చే ప్రయత్నాలను అంగీకరించలేదు. అందుకే మోడీ ఒళ్లు జలదరించే తీర్పునిచ్చారు. 50రోజులు తనకు అధికారమిస్తే లీటరు పెట్రోలు రూ.50కే అందిస్తానని మోడీ 2014లో చెప్పారు. ఇప్పుడు 50 రోజులు కాదు, 3650 రోజులు గడిచాయి. పెట్రోలు రూ.50 కాదు, రూ.110కి పెరిగింది. డీజిల్, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. నిత్య జీవితావసర సరుకుల ధరలన్నీ ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మాట మరచిపోయారు. మద్దతు ధర చట్టబద్ధం చేసేందుకు సిద్ధంగా లేనని తెగేసి చెప్పారు మోడీ. కార్మికులు, వ్యవసాయ కార్మికులన్న మాటలే ప్రధానికి నచ్చవు. మహిళలపైన పెరిగిన లైంగిక దాడులు సైతం సంస్కారమనేలా దాని అర్థాన్ని మార్చేశారు. కుల దురహంకార దాడులు సహజం అనిపించారు. ఇవన్నీ ఇహలోకపు సుఖాలనీ, వీటిని త్యజించాలనీ భావించి ఆధ్యాత్మిక చింతనతో బీజేపీకి ఓటు వేయాలని ఆయన కోరిక.

'ఊరంతా ఒక దారయితే ఉలిపికట్టెది మరో దారి' అని సామెత. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలన్నీ బీజేపీ దూసుకుపోతున్నదని ఉర్రూతలూ గించాయి. ఇవన్నీ గాలిమాటలేనని తేలిపోయింది. అంచనాలు తప్పాయా, లేక అంచనాల బేరమా? బేరసారాలే అయితే ఎవరికి లాభం? పోలింగ్ అయిపోయింది. అయినప్పటికీ ఉన్నది లేనట్టుగా చెప్పడం వల్ల రెండు రోజుల్లో వచ్చే లాభమేంటి? ప్రతిష్టాత్మక స్థానం పొందిన సెఫాలజిస్టు ప్రశాంత్‌కిషోర్‌కు కూడా బేరం గిట్టుబాటయిందని జనం మాట. కొంతమందికి నిజంగానే అంచనాలు తప్పి ఉండవచ్చు. బహుశా అందుకేనేమో ఒక సంస్థ యజమాని బహిరంగంగా టీవీ చర్చల్లోనే కంటతడి పెట్టారు. తమ విశ్వసనీయతకు సవాలుగా మారిందన్న బాధతో కావచ్చు. అత్యధిక సంస్థలకు ఈ బాధ లేదు. కావల్సిందేదో గిట్టినట్టే ఉన్నది. లేకపోతే ఐదు రాష్ట్రాలలో, ఉన్న స్థానాలకంటే ఎక్కువ సీట్లు బీజేపీ గెలుస్తుందని చెప్పవలసిన అవసరం ఏమున్నది? తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, బీహార్‌లలో ఉన్న పార్లమెంటు స్థానాలకంటే ఎక్కువ స్థానాలు బీజేపీ గెలుస్తుందని కొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పాయి. అప్పటికప్పుడు రగిలే ఉద్వేగంలో ఇన్ని లోతులు చూడటం కష్టం. ఇవి అర్థం కావడానికి ఒకటి రెండు రోజులు పట్టింది. ఈలోపే జరగవల్సింది జరిగిపోయింది. అదానీ, అంబానీల కంపెనీల షేర్లు ఎగిసిపడ్డాయి. షేర్‌మార్కెట్ దూసుకుపోయింది. అదానీ కంపెనీల షేర్లు దుమ్మురేపాయి. అంబానీ కంపెనీల షేర్లు చరిత్రలో గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. వీరికి ఇంకేం కావాలి? వాస్తవ ఫలితాలతో అదే షేర్ మార్కెట్ అమాంతం కుప్పకూలింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన మధ్యతరగతి ప్రజలు 31లక్షల కోట్ల రూపాయలు కోల్పోయారు. రూపాయి విలువ 45పైసలు మరింత దిగజారింది. ఇది దేశం మీద మరింత భారం మోపింది. మోడీ గెలుస్తున్నాడంటే అదానీ, అంబానీల షేర్లు దూకుడు ప్రదర్శించాయి. ప్రజలు గెలుస్తున్నారంటే అవే షేర్లు కుప్పగూలాయి. అంబానీ, అదానీ, మోడీల బంధం అర్థం చేసుకోవడానికి ఇంకా ఏం కావాలి?

రాష్ట్రంలో మాత్రం బీజేపీ ఓట్లు, సీట్లు పెరిగాయి. ప్రత్యామ్నాయంగా ఎదిగిపోయామని బీజేపీ నేతలు ప్రకటించారు. కానీ ఇది బీఆర్ఎస్ స్వయంకృతాపరాధమే తప్ప బీజేపీ సొంత బలం కాజాలదు. ఆరు నెలల క్రితం శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పొందిన ఓట్లు ఇప్పుడు 51 లక్షలు కోల్పోయింది. ఆమేరకు బీజేపీ అదనంగా 45లక్షల ఓట్లు పొందింది. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి పడ్డాయి. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకత్వం కండ్లు తెరిస్తే ఈ మార్పు స్థిరపడకుండా చూడవచ్చు. కాంగ్రెస్ వ్యవహార శైలి కూడా ఇందుకు కొంత కారణం. బీజేపీ ప్రమాదాన్ని గుర్తించడంలో ఎవరి బలహీనతలు వారు ప్రదర్శించారు. ఏమైనా వామపక్షాల మీద పెరిగిన బాధ్యతను ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. ప్రజా ఉద్యమాల ఆవశ్యకతను పునరుద్ఘాటిస్తున్నాయి. ■

తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, బీహార్‌లలో ఉన్న పార్లమెంటు స్థానాలకంటే ఎక్కువ స్థానాలు బీజేపీ గెలుస్తుందని కొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పాయి. అప్పటికప్పుడు రగిలే ఉద్వేగంలో ఇన్ని లోతులు చూడటం కష్టం. ఇవి అర్థం కావడానికి ఒకటి రెండు రోజులు పట్టింది. ఈలోపే జరగవల్సింది జరిగిపోయింది. అదానీ, అంబానీల కంపెనీల షేర్లు ఎగిసిపడ్డాయి. షేర్‌మార్కెట్ దూసుకుపోయింది. అదానీ కంపెనీల షేర్లు దుమ్మురేపాయి. అంబానీ కంపెనీల షేర్లు చరిత్రలో గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. వీరికి ఇంకేం కావాలి? వాస్తవ ఫలితాలతో అదే షేర్ మార్కెట్ అమాంతం కుప్పకూలింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన మధ్యతరగతి ప్రజలు 31లక్షల కోట్ల రూపాయలు కోల్పోయారు. రూపాయి విలువ 45పైసలు మరింత దిగజారింది. ఇది దేశం మీద మరింత భారం మోపింది. మోడీ గెలుస్తున్నాడంటే అదానీ, అంబానీల షేర్లు దూకుడు ప్రదర్శించాయి. ప్రజలు గెలుస్తున్నారంటే అవే షేర్లు కుప్పగూలాయి. అంబానీ, అదానీ, మోడీల బంధం అర్థం చేసుకోవడానికి ఇంకా ఏం కావాలి?

ప్రపంచవ్యాపితంగా మోడీ ఘనత వికసిస్తున్నదనీ, ఇది వికసిస్తున్న భారతదేశమనీ, రెండు దశల పోలింగ్‌లో ఎంత ప్రచారం చేసుకున్నా జనం పట్టించుకోలేదు. మూడవ దశ పోలింగు నుంచి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. మతపరమైన విభజనతో 80శాతంగా ఉన్న హిందువులను తన ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. మరో రెండు దశలు దాటిన తరువాత మత సామరస్యానికి తానే ప్రతీకగా చెప్పుకోవడం మొదలుపెట్టారు. బాల్యం నుంచి ముస్లిం కుటుంబాలతోనే కలిసిపోయి జీవించినట్టు చెప్పుకున్నారు. ఆరవ దశకు తానే దేవుడిని అన్నారు. ఏడవ దశ తర్వాత ధ్యానంలోకి వెళ్ళిపోయానన్నారు. నలభైఅయిదు గంటల ధ్యానం కూడా మతపరమైన పోలరైజేషన్‌కు ఉపయోగపడుతుందన్నది ఆయన ఎత్తుగడ. ఊసరవెల్లిని మోడీ మాత్రం మరపించారు. ఇన్ని జిత్తులు ప్రదర్శిస్తేగానీ ఆమాత్రం ఫలితాలు రాలేదు.

రెండు నెలవంకలు

రఫా గుడారాలు
చిద్రమవుతూ
పిల్లల దేహాలు
ముక్కలవుతూ
శత్రువు వేసిన బాంబు
కూడా నెత్తుటి కన్నీటి
చుక్క
విడుస్తున్నది.

రఫా ఆకాశమంతా
మిస్సైల్లు కమ్ముకుని
చిన్నారుల కలలను
చిదిమేస్తున్నవి

ప్రపంచమంతా
చూస్తూ నిస్సహాయంగా
దుఃఖిస్తున్నది



పిడికిలెత్తిన
విశ్వ విద్యాలయాలు
నీ స్వేచ్ఛ కోసం
నినదిస్తున్నవి

ఇక్కడి బస్తర్
ఆదివాసీ గూడేలపై
కార్పొరేట్
డ్రోన్ల కళ్లతో శత్రువు
చూస్తూ సాగిస్తున్న
హత్యాచార దమనకాండ

పాలస్తీనా
బస్తర్ రెండూ
నెత్తుటి ఆకాశంలో
వెలసిన నెలవంకలు

మీ ఆశల విత్తులు
నాటిన ఈ భూమి
మీ కలల ఫలాలను
తప్పక పుష్పిస్తుంది....

- కెక్యూబ్ వర్మ
9493436277

ఇజ్రాయిల్ - హమాస్: ఉగ్రవాది ఎవరు?



ఎ. సునీత
9490804098

అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయిల్ కట్టుకున్న నిర్భేద్యమయిన గేట్లు, గోడలని పాలస్తీనా రాజ్యంలోని గాజా ప్రాంతాన్ని పరిపాలించే హమాస్‌కి చెందిన సాయుధులు (పాలస్తీనాకి సైన్యం లేదు) ఛేదించినప్పుడు జరిగిన పాశవికమైన కొట్లాటల్లో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ సాయుధులు రెండు వందల మందిని కిడ్నాప్ చేసి తీసుకుపోయి వారిని వదలటానికి కొన్ని షరతులు విధించారు. 'ఇజ్రాయిల్ పాలస్తీనాపై తన దురాక్రమణకి, గాజాపై పద్దెనిమిదేండ్ల నుండి నడుస్తున్న దిగ్బంధానికి అంతం పలకాలి. పాలస్తీనా స్వతంత్ర రాజ్య సరిహద్దుల్ని గుర్తించి తన హద్దుల్లో తానుం డాలి. ఇప్పటివరకూ ఇజ్రాయిల్ కిడ్నాప్ చేసుకెళ్లి సైనిక కోర్టుల్లో విచారణ జరిపి, లేక అసలు విచారణ లేకుండానే జైళ్లల్లో కుక్కి పెట్టిన ఆరు వేలమంది పాలస్తీనా వాసులని (పిల్లలు, కవులు, స్త్రీలు, ఎన్నికయిన రాజకీయ ప్రతినిధులతో సహా) విడిచి పెట్టాలి. అంతేకాక, తనకిష్టమొచ్చినప్పుడల్లా పాలస్తీనా ప్రాంతా లపై, ప్రజలపై జరిపే మారణకాండల్ని, దాడుల్ని ఆపె య్యాలి.' ఈ షరతులతో గత ఆరునెలల్లో అనేక సార్లు హమాస్ తన దగ్గరున్న బందీలని విడుదల చేయడానికి ముందు కొచ్చింది. ఖతార్, ఈజిప్ట్ ప్రభుత్వాలు మధ్యవర్తులుగా ఇజ్రాయిల్ పభుత్వంతో చర్చలు జరిపాయి, కానీ ఇప్పటి వరకూ ఇజ్రాయిల్, నెతన్యాహూ, అతని పార్టీ ఏ చర్చలనీ ముందుకు సాగనివ్వలేదు.

అప్పటికే అనేక రకాలుగా జన సమ్మతి కోల్పోయిన అతివాద బెంజమిన్ నెతన్యాహూ ప్రభుత్వం అక్టోబర్ 7న జరిగిన దాడుల్ని దేశం మీద, యూదు అస్తిత్వం మీద దాడిగా చూపించి కనీవినీ ఎరుగని రీతిలో 25 మైళ్ళ గాజా అంతు చూస్తామని (బిబ్లికల్ భాషలో ఆర్మగెడాన్) ప్రకటించింది. అన్నట్టుగానే గాజా ప్రాంతం మీద వేల టన్నుల బాంబులు కురిపించింది. 14 లక్షల మంది ప్రజల్ని ఇల్లూ, వాకిలీ, ఊరూ అన్నీ వదిలేసి ఉత్తర గాజా నుండి పొమ్మంది. అక్కడ నుండి ఖాన్ యూనిస్ ప్రాంతానికి, తర్వాత రఫాకి పొమ్మని, ఇప్పుడు రఫా మీద బాంబింగ్ మొదలుపెట్టింది. రఫా పక్కనే ఈజిప్టు సరిహద్దులు. లక్షలాది ప్రజల్ని అటు నుండి ఇటూ, ఇటు నుండి అటూ తరిమికొడుతూ, తిరిగే వాళ్ళ మీద బాంబులేస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో అనేక జర్నలిస్టులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, కవులు, రాజకీయ నాయకులని, ఎవరయితే సమాజ మనుగడకి, అస్తిత్వానికి అవసరమో వారినీ, వారి కుటుంబాలని గురి చూసి చంపుతోంది. ఒక ప్రజా అస్తిత్వానికి అవసరమయ్యే ఆస్పత్రులు, యూనివర్సిటీలు, ఫ్యాక్టరీలు, స్కూళ్ళు, శ్మశానవాటికలతో సహా నామరూపాలు లేకుండా నాశనం చేసేసింది. రక్షిత నీటి సరఫరా, వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్ సదుపాయాల పైనా బాంబులు వేసింది.

ఐక్య రాజ్య సమితి పంపించిన తిండి సామాగ్రి వచ్చినప్పుడు తీసుకోవటానికి వచ్చిన ప్రజల మీద కాల్పులు జరిపి వందలాది మందిని చంపింది. ఆ సిబ్బంది పైన దాడులు చేస్తోంది. హాస్పిటల్లో రోగుల్ని, వారిని వదలి వెళ్లలేమన్న డాక్టర్లని, చిత్ర హింసలు పెట్టి, కాళ్లూ చేతులూ కట్టేసి, బతికున్న వారిని పాతి పెట్టి వారిపైన బుల్డోజర్లు నడిపింది. బయటి నుండి వచ్చే సహాయ సామాగ్రిని రాకుండా గేట్లు మూసేసింది. 20 లక్షల జనాభాని (హైదరాబాద్‌లో పావు వంతు చోటులో) ఏ సౌకర్యం లేకుండా భయంకరంగా, బలవంతంగా మాడ్చి చంపాలనే ప్రయత్నంలో వుంది. పదేండ్లలో ఇరాక్ మీద, ఇరవై ఏండ్లలో అప్ఘనిస్తాన్ మీద అమెరికా వేసినన్ని బాంబులు ఇప్పటికే వేసేసింది. అన్నేండ్లలో అమెరికా చంపినంతమంది పిల్లల్ని ఆరు నెలల్లో చంపేసింది. ఇజ్రాయిల్ సైన్యం తాము చేస్తున్న తాము ఘోరాలని తామే షూట్ చేసి అన్ని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారు. పాలస్తీనా బందీలని బట్టలువిప్పి, మంచాలకి కట్టేసి, నెలల తరబడి తిండి పెట్టకుండా కొట్టి, ఆడవాళ్ళపై లైంగికంగా దాడులు చేసి, చిత్రహింసలు పెట్టి చంపుతున్నారు. రోజుకొక మాస్ గ్రేవ్ (సమూహ సమాధి) బయట పడుతోంది. వారు చేసే ఘోరాలకి అంతూ పొంతూ లేకుండా వుంది.

దీనికంతా కారణం హమాస్ అక్టోబర్ 7న పాల్పడిన చర్యలు అంటూ ఒక ఉధృతమైన ప్రచార యుద్ధాన్ని ప్రపంచం మీదికి వదిలింది. నలభై మంది పసిపిల్లల కంఠాలు తెగ కోశారని, ఆడవాళ్లపై పాశవికంగా అత్యాచారాలు జరిపారని అంటూ అబద్ధపు డిజిటల్ వీడియోల్ని తయారు చేసింది. అయితే ఇజ్రాయిల్ కె చెందిన హార్ట్స్ దిన పత్రిక కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే చనిపోయారని, చనిపోయిన స్త్రీలలో ఎవరూ అత్యాచారానికి గురి కాలేదని తన పరిశోధనా వ్యాసంలో ప్రచురించింది. పోలీసు అధికారులు దాన్ని ధ్రువ పరిచారు. ఆ రోజున చనిపోయిన 1200 మందిలో దాదాపు 400లకు పైగా పౌరులు ఇజ్రాయిల్ సైన్యం జరిపిన కాల్పుల్లో చనిపోయారని ఆ ప్రభుత్వ దర్యాప్తులోనే తేలింది. పెద్దగా బయటికి రాని ఇజ్రాయిల్ విధానం ఏంటంటే - బందీల గురించి పట్టించుకోవద్దు అనే హానిబాల్ విధానం. బందీలపై సంప్రదింపులు బలహీనతకి దారి తీస్తాయని, పాలస్తీనా రాజకీయ ప్రతినిధుల డిమాండ్లకు అనవసరంగా ఒప్పుకోవాల్సి వస్తుందని, ఎవరయినా బందీలయితే వారిని చనిపోయిన వాళ్ల కింద పరిగణించాలన్నదే ఈ విధాన సారాంశం. అందువల్లే బందీల గురించిన ఏ చర్చలనూ ముందుకు పోనివ్వలేదు. హమాస్ వదిలేసిన ఇద్దరు బందీలని, తెల్ల జండాలు ఊపుతూ వచ్చిన వారిని, ఇజ్రాయిల్ సైన్యం కాల్చి చంపేసింది. గాజా మీద చేసిన దాడుల్లో చాలా మంది బందీలు చనిపోయారు. తమ వాళ్లని తీసుకురావాలని నిరసనలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులపై, యుద్ధం ఆపాలనే వాళ్లపై ఇజ్రాయిల్ పోలీసులు దురుసుగా వ్యవహరిస్తున్నారు.

హమాస్ గురించిన ప్రచార ఉధృతంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ 1948 నుండి చేస్తూ వస్తున్న, ఇప్పుడు చేస్తున్న ఘోరాలు ఎంత మరుగు పడిపోయాయంటే పాలస్తీనా ప్రజలకి దశాబ్దాల పాటు మద్దతిచ్చిన మన దేశంలో కూడా ఇజ్రాయిల్‌కి వెళ్లి దాని తరపున పోరాటం చేస్తాం అనే వాళ్ళు, 'ముస్లిములు ఎక్కడుంటే అక్కడ అలజడి ఉంటుంది' అనే వాళ్ళు, 'టెర్రరిస్టులంటే ముస్లింలు' అనే వాళ్ళు కూడా తయారయ్యారు. 'టెర్రరిజం' అనే బూచి గత ముప్పయి ఏండ్లుగా తెల్లజాతి దేశాల ప్రభుత్వాలకి (వారి తోకల్లాంటి ఇతర ప్రభుత్వాలకి) ప్రధానంగా ముస్లిం దేశాలయిన ఇరాక్, ఆఫ్ఘానిస్తాన్, సిరియా, లిబియా, లెబనాన్‌దేశాలపై అమెరికా నేతృత్వంలో జరిపిన అనేక మారణ హోమాలకి జన సమ్మతి (కన్సెన్ట్)ని ప్రభావశీలంగా కూడగట్టుకోవటానికి పనికొచ్చింది. 'టెర్రరిజం'కి ఇస్లాం మతానికి అవినాభావ బంధాలున్నాయనే నమ్మకాన్ని, ముస్లిం ద్వేష ప్రచారం (ఇస్లామోఫోబియా)లో భాగంగా అనేక దేశాల ప్రజల్లో అనేక సమాచార సాధనాల ద్వారా చొప్పించారు. ఇజ్రాయిల్ పాత్ర ఇందులో కీలకం. అరబ్బు దేశాల్లో జాతీయతా భావాలుండటం వల్ల తన ఉనికికే ముప్పొస్తుందనే జ్ఞానం ఇజ్రాయిలకుంది. దానితో పాటుగా ప్రపంచంపై తన ఆధిప త్యం కోసం, చమురు నిల్వల కోసం అమెరికా, దాని మిత్ర దేశా లు ఇజ్రాయిల్ ఏం చేసినా దాన్ని వెనకేసుకుంటూ రావటంతో, ఎవరూ తననేమీ చెయ్యలేరని అంతులేని ధైర్యం దానికి వచ్చింది.

ఉగ్రవాదం అనే ముద్రని అన్ని రకాల సాయుధ పోరాటాలకు, సంస్థలకి, గుంపులకి వాడటం 2001లో న్యూయార్క్‌లో ట్విన్ టవర్ల పై దాడి జరిగిన తర్వాత గత రెండు దశాబ్దాలలో పెరిగింది. వివిధ రకాల భావజాలాలతో, ఉద్దేశాలతో, లక్ష్యాలతో రక రకాల దేశాల్లో ఆయా ప్రభుత్వాలకి వ్యతిరేకంగా లేక స్వతంత్రం కావాలని, లేదా దేశాల కతీతంగా పనిచేసే సాయుధ పోరాటాలు, సంస్థలన్నింటినీ కలిపి 'ఉగ్రవాదం' అని వర్ణించటం అమెరికా నేతృత్వంలో జరిగిన గ్లోబల్ ప్రచార ఫలితమే. అమెరికా కూడా అంతర్జాతీయ ఉగ్రవాది అని నిషేధించి, యుద్ధం చేసిన తాలిబాన్ సంస్థకే అప్ఘనిస్తాన్‌ని అప్పగించి అక్కడి నుండి వైదొలగింది. ఇజ్రాయిల్ కూడా పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌ని ఉగ్రవాది అనేది, ఆ తర్వాత దాని ఎన్నికల అంగమైన ఫతాని దెబ్బకొట్టటానికి హమాస్‌ని వెనుక నుంచి ప్రోత్సహించింది కానీ గాజా ప్రజలు వారిని 2006లో ఎన్నుకున్న తర్వాత టెర్రరిస్టులని ముద్ర వేసింది. ప్రభుత్వాలు తాము చేసే హింస సాధికారమైందనీ, ఇతరులు చేసే హింసని ఉగ్రవాదమనీ ఆయా దేశ ప్రభుత్వాలు ముద్ర వేస్తాయని గుర్తుంచుకుంటే టెర్రరిజం చుట్టూ నడిచే రాజకీయ ఎత్తుగడలు అర్థమవుతాయి.

హమాస్‌పై ఉగ్రవాద ముద్ర వేసే ముందు అప్ఘనిస్తాన్‌లో బిన్‌లాడెన్ ఉన్నాడని బాంబులు వేసిన అమెరికాను ఎలా చూడాలి? ఇరాక్‌లో అణుబాంబులు, మారణాయుధాలు ఉన్నాయని యుద్ధానికి దిగి ఏకంగా ఆ దేశ అధ్యక్షుడినే ఉరితీయడాన్ని ఏ చర్య కింద పరిగణించాలి? ఇప్పుడు హమాస్ నెపంతో ఇజ్రాయిల్‌కు దన్నుగా నిలిచి గాజాపై టన్నులకొద్దీ బాంబులేసి వేలాది మందిని చంపటాన్ని ఏమనాలి? లక్షలాది మంది నిరాశ్రయుల్ని చేసి, ఆర్థికంగా దిగ్బంధించి ప్రజలు అత్యవసరమైన మందులు దొరక్కపోవడం, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిని కల్పించడాన్ని ఏ చట్టంకింద చూడాలి? పాలస్తీనా పౌరులను అత్యంత క్రూరంగా హింసించి, కసితో, పగతో, తీరని ప్రతీకారేచ్ఛతో, అంతులేని దుర్మార్గంతో ప్రవర్తించటాన్ని ఏ ఉగ్రవాదంగా పిలవాలి? ■



హమాస్‌పై ఉగ్రవాద ముద్ర వేసే ముందు అప్ఘనిస్తాన్‌లో బిన్‌లాడెన్ ఉన్నాడని బాంబులు వేసిన అమెరికాను ఎలా చూడాలి? ఇరాక్‌లో అణుబాంబులు, మారణాయుధాలు ఉన్నాయని యుద్ధానికి దిగి ఏకంగా ఆ దేశ అధ్యక్షుడినే ఉరితీయడాన్ని ఏ చర్య కింద పరిగణించాలి? ఇప్పుడు హమాస్ నెపంతో ఇజ్రాయిల్‌కు దన్నుగా నిలిచి గాజాపై టన్నులకొద్దీ బాంబులేసి వేలాది మందిని చంపటాన్ని ఏమనాలి? లక్షలాది మంది నిరాశ్రయుల్ని చేసి, ఆర్థికంగా దిగ్బంధించి ప్రజలు అత్యవసరమైన మందులు దొరక్కపోవడం, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిని కల్పించడాన్ని ఏ చట్టంకింద చూడాలి? పాలస్తీనా పౌరులను అత్యంత క్రూరంగా హింసించి, కసితో, పగతో, తీరని ప్రతీకారేచ్ఛతో, అంతులేని దుర్మార్గంతో ప్రవర్తించటాన్ని ఏ ఉగ్రవాదంగా పిలవాలి?

విద్యార్థుల బస్సు పాసుల జారీకి ఆర్టీసీ సిద్ధం

- 2024-25 విద్యాసంవత్సరానికి ఏర్పాట్లు
- ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు అడ్మినిస్ట్రేటివ్ చార్జీల మినహాయింపు
- అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు చెల్లించే ప్రయివేట్ విద్యాసంస్థలకే బస్సు పాసుల జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో పాఠశాలలు, కళాశాలలు తెరుచుకోనున్న నేపథ్యంలో టీఎస్ ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ స్టూడెంట్ బస్‌పాసుల జారీకి సిద్ధమవుతోంది. 2024-25 సంవత్సరానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా స్టూడెంట్స్ బస్సు పాస్‌లను జారీ చేయటానికి ఏర్పాట్లు చేసింది. బస్సు పాసుల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా టీఎస్ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, అన్ని ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రతి విద్యా సంవత్సరం లాగానే ఈ సారి కూడా అడ్మినిస్ట్రేటివ్ చార్జీలను చెల్లించాలన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థలు అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు చెల్లించకుండా మినహాయింపునిచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించిన ప్రయివేట్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు మాత్రమే బస్సు పాసులు ఇవ్వనున్నారు. విద్యార్థులు బస్సు పాస్ కోసం టీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్ https://tgsrtc-pass.com ద్వారా దరఖాస్తు చేసుకుని, తమ విద్యాసంస్థ నుంచి ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేయించుకొని, దరఖాస్తు ఫారంపై ప్రిన్సిపల్ సంతకం, సీల్ వేయించుకొని, వారు ఎంచుకున్న బస్సు పాసు కేంద్రంలో పాస్ పొందవచ్చు.



బస్సు పాసులు జారీ చేయు కేంద్రాలు ఇవే..

విద్యార్థులు ఈనెల ఒకటో తేదీ నుంచి గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని అబిడ్స్, అఫ్జల్‌గంజ్, అరాంఘర్, బాలానగర్, బోరబండ, సీబీఎస్, చార్మినార్, దిల్‌సుఖ్ నగర్, ఈసీఐఎల్ క్రాస్ రోడ్, ఫారుఖ్‌నగర్, జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, ఘట్కేసర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, జేబీఎస్, కాచిగూడ, కోఠి టెర్మినల్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి బస్సు స్టేషన్, ఎల్‌బీ నగర్, లింగంపల్లి, లోతుకుంట, మేడ్చల్, మెహిదీపట్నం, మిధాని, మొయినాబాద్, ఎన్‌జీవో కాలనీ, పటాన్‌చెరు, రైతీఫైల్-సికింద్రాబాద్, ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు, రిసాలా బజార్, సనత్‌నగర్, శంషాబాద్, ఎస్ఆర్‌నగర్, షాపూర్‌నగర్, సుచిత్ర, తార్నాక, తక్కుగూడ, ఉప్పల్ క్రాస్ రోడ్, వనస్థలిపురం, ఉమ్మెన్ కాలేజీ కోఠిలోని బస్సు పాసు కేంద్రాల్లో పాస్‌లు పొందవచ్చు. 12 ఏండ్లలోపు బాలురు (7వ తరగతి), 18 ఏండ్లలోపు బాలికలకు(10వ తరగతి) ఉచిత బస్‌పాసులు జారీ చేస్తారు. దరఖాస్తు ఫారాన్ని ఆర్టీసీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. దానిని పూర్తిచేసి ఫొటో పైన, బోనఫైడ్ సర్టిఫికెట్ కాలమ్‌లో ప్రిన్సిపాల్/హెడ్ మాస్టర్ సంతకం చేయించాలి. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిం చారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ప్రత్యేక కౌంటర్‌లో పాసులు జారీ చేస్తారు. మరిన్ని వివరాలకు టీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్ లేదా 8008204216కు సంప్రదించాలి.

విద్యార్థులకు జారీ చేయు బస్సు పాసులు

క్రసం	బస్ పాస్‌ల వివరాలు	ధర(రూ.లలో)
1.	స్టూడెంట్ జనరల్ పాస్ (నెలకు)	400
2.	స్టూడెంట్ జనరల్ పాస్ (మూడు నెలలకు)	1200
3.	స్టూడెంట్ రూట్‌పాస్(మూడు నెలలకు) (600(8కి.మీ),900(12కి.మీ),1150(18కి.మీ),1350(22కి.మీ))	450(4కి.మీ)
4.	స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ పాస్ (నెలకు)	400+70 (ప్ర.2కి.మీ.కు)
5.	స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ పాస్ (మూడు నెలలకు)	1200+210 (ప్ర.2కి.మీ.కు)
6.	స్టూడెంట్ సిటీ స్పెషల్ పాస్ (నెలకు)	450
7.	స్టూడెంట్ సిటీ స్పెషల్ పాస్ (మూడు నెలలకు)	1350
8.	స్టూడెంట్ ఎక్స్‌క్లూజివ్ పాస్ (నెలకు) (16కి.మీ.కు)	1020
9.	స్టూడెంట్ ఎక్స్‌క్లూజివ్ మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్(నెలకు)	1190 (16కి.మీ)
10.	12 ఏండ్లలోపు విద్యార్థులకు ఉచిత పాస్ (7వ తరగతి వరకు)	ఉచితం
11.	18 ఏండ్లలోపు విద్యార్థినులకు ఉచిత పాస్ (10వ తరగతి వరకు)	ఉచితం

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై
ఏం చర్యలు తీసుకున్నారు?

- వివరాలు తెలపాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- కేసు విచారణ ఈ నెల 10కి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురిపై తీసుకున్న చర్యలేంటో తెలపాలంటూ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ.వివేకానంద వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే... ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కొత్తగూడెం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. వారిపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను తొలుత స్పీకర్ కార్యాలయం తీసుకోలేదు. దాంతో వారు కోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వ న్యాయవాది ద్వారా స్పీకర్ కార్యాలయానికి ఫిర్యాదులు అందజేయాలని ఆదేశించింది. అప్పటి నుంచి పిటిషన్లు అసెంబ్లీ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో స్పీకర్ కార్యాలయం ద్వారా వివరాలు తెలుసుకుని కోర్టుకు సమర్పించాలని పేర్కొన్న హైకోర్ట్... తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ వి విజయసేనరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

చట్టసభ సభ్యులపై కేసులను సత్వర విచారణ చేయాలి: హైకోర్టు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలపై నమోదైన కేసుల్ని సత్వర విచారణ చేయాలంటూ ఇటీవల సుప్రీంకోర్ట్ జారీ చేసిన మార్గదర్శకాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్ట్ బుధవారం వాటిపై విచారించింది. చట్ట సభ్యుల కేసుల విచారణ విషయంలో గతంలో ఇదే హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించింది.

ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8లో పేర్కొన్న కేసుల్ని జాప్యం లేకుండా వెంటనే విచారించాలని గత ఏడాది సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలపై చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది.

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి, హూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1	శృతికీర్తి తియాగరాజన్ / శ్రీకాంత్ గుత్తికొండ / 1-111/2/1 ప్రెజర్స్ అదర్శ్ రెసిడెన్సీ, అనద్ నగర్ కాలనీ, గణేష్ వీధి, హైదరాబాద్ -500084/ LBHYD00004859675	**ఆస్తి 'ఏ' యొక్క షెడ్యూల్ :-** ప్లాట్ నెం.278-బి కలిగియున్న మొత్తం, మొత్తం భూమి విస్తీర్ణం: 300చ. గజాలు లేదా 250.08 చ. మీటర్లు, సర్వే నెం.73, "కోన్ దాపూర్ గ్రామం" వద్ద ఉన్నది, శేరిలింగంపల్లి మండలం & జిహెచ్ఎంసి, ఆర్.ఆర్. జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు **సరిహద్దులు ఈ విధంగా** :-ఉత్తరం:30 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.294, తూర్పు:ప్లాట్ నెం.277, పడమర: ప్లాట్ నెం.279., **ఆస్తి 'బి' యొక్క షెడ్యూల్ :-** "ఫ్లర్టీస్ బిరాస్" యొక్క మొదటి అంతస్తు యొక్క మొత్తం మరియు భాగం, 1950 చ.అడుగుల బిల్టప్ ఏరియాతోపాటు(కామన్ ఏరియాస్‌తో కలిపి) మరియు 200 చ.అడుగుల రెండు కారు పార్కింగ్‌లు(ఒక్కొకటి 100 చ.అడుగులు), 90 చ.గజాల అవిభాజ్య భూమిలో వాటాతోపాటు(300 చ.గజాలు లేదా 250.8 చ.మీటర్లకు సమానం నుండి),ప్లాట్ నెం.278-బి కలిగియున్న దానిపై, సర్వే నెం.73, కొండాపూర్ గ్రామం వద్ద ఉన్నది, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి కింద, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు **సరిహద్దులు:**-ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	10/04/2024 / 1975664.00	03/02/ 2024
2	బొల్లం నరేష్ గౌడ్ / బొల్లం వాణి / ప్లాట్ నెం. 665, ఎస్/పి మరియు 666 ఎన్/పి సాయి బాలజీ హోమ్స్ బడంగ్‌పేట్, హైదరాబాద్-500058/ LBHYD00005295212 / LBHYD00005295213	(లోన్ డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం/ఆస్తి డాక్యుమెంట్‌లో కవరైనది :- ప్లాట్ నెం.665 దక్షిణ భాగంపై పాక్షికంగా పూర్తయిన ఇల్లు మొత్తం, విస్తీర్ణం: 50 చ.గజాలు మరియు ప్లాట్ నెం. 666 ఉత్తర భాగం, విస్తీర్ణం:100 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం:150 చ.గజాలు లేదా 125.41 చ.మీటర్లు, 1100 చ.అడుగుల ప్లింత్ ఏరియాతోపాటు, ఆర్‌సిసి రూఫ్, సర్వే నెంబర్లు: 744, 744/ఏ మరియు 744/ఇ లలోనిది, శ్రీ సాయి బాలాజీ హెూమ్స్ వద్ద ఉన్నది, నాదెర్‌గుల్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు సరిహద్దులు:- (ప్లాట్ నెం.665 దక్షిణ భాగం విస్తీర్ణం:50 చ.గజాలు మరియు ప్లాట్ నెం. 666 ఉత్తర భాగం, విస్తీర్ణం:100 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం:150 చ.గజాలు లేదా 125.41 చ.మీటర్లు, 1100 చ.అడుగుల ప్లింత్ ఏరియాతోపాటు, ఆర్‌సిసి రూఫ్, ., ఉత్తరం: ప్లాట్ నెం.665 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం. 666 దక్షిణ భాగం, తూర్పు: 30' వెడల్పు రోడ్, పడమర: ప్లాటెడ్ ఏరియా	12/04/2024 / 3064998.00	05/02/ 2024
3	శ్వేత బొబ్బిలి / రాఘవేందర్ రెడ్డి దుర్గంపూడి / ప్లాట్ నెం.22 ఎస్ఎల్ఎన్ స్వామి కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ టౌన్, హైదరాబాద్-500801/ LBHYD00005331195 / LBHYD00005423196	ప్లాట్ నెం.402 కలిగియున్నది పాక్షికంగా పూర్తయిన మొత్తం, "సహారాస్ బ్లూ బెల్స్ అపార్ట్‌మెంట్స్" యొక్క నాల్గో అంతస్తులోనిది, 1152 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగియున్నది(కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తోపాటు), 50 చదరపు గజాల అవిభాజ్య భూమిలోని వాటాతోపాటు, 400 చదరపు గజాల మొత్తం భూమి నుండి , ప్లాట్ నెంబర్లు: జి10 మరియు జి-11 కలిగియున్న దానిపై, సర్వే నెం.95లో, మణికొండ జాగీర్ గ్రామం వద్ద ఉన్నది, రాజేంద్రనగర్ మండలం(ప్రస్తుతం గండిపేట మండలం కిందికి వస్తుంది), ఆర్.ఆర్.జిల్లా-టి.ఎస్., **సరిహద్దులు:- ప్లాట్‌కు సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.జి-12, దక్షిణం:ప్లాట్ నెం.జి-9, తూర్పు:ప్లాట్ నెం. జి-36 మరియు జి-37, పడమర: 30'-0" వెడల్పు రోడ్., **ఫ్లాట్‌కు సరిహద్దులు:**-ఉత్తరం: కారిడార్, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	03/04/2024 / 4914907.00	03/02/ 2024
4	ధర్మవరం రాజ శేఖర్ రాకేష్ / రాజశేఖర్ ధర్మవరం / ఇ.నెం. 586, 587 లావణ్య ఎన్‌క్లేవ్ 6వ ఫేస్ కెపిహెచ్‌బి కాలనీ, బాలానగర్ ఐసిఐసిఐ బ్యాంక్ దగ్గర, హైదరాబాద్-500072/ LBHYD00005396942	**ప్లాట్ యొక్క షెడ్యూల్ :-** ప్లాట్ నెం.355, సర్వే నెం.1009లో, విస్తీర్ణం: 503.73 చ.గజాలు లేదా 421.11 చ.మీటర్లు, హిగ్ ఫేజ్-6 వద్ద ఉన్నది, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, ఆర్.ఆర్.జిల్లా.,**సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెంబర్లు: 342 & 341, దక్షిణం:40-0" వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.356, పడమర:ప్లాట్ నెం.354., అపార్ట్‌మెంట్ యొక్క షెడ్యూల్ :- పాక్షికంగా పూర్తయిన ఎ11, ఫ్లాట్ నెం.జి-4 (గ్రౌండ్ ఫ్లోర్‌లో 555 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో, కామన్ ఏరియాతో కలిపి, ల్యాండ్ ఫ్లోర్‌లోని అవిభాజ్య వాటాతోపాటు), విస్తీర్ణం : 22.00 చ.గజాలు, ప్లాట్ నెం.355పై, సర్వే నెం.1009లో,హిగ్ ఫేజ్-6 వద్ద ఉన్నది, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, ఆర్.ఆర్.జిల్లా, రాగా రెసిడెన్సీగా తెలిసినది., మరియు **సరిహద్దులు:**-ఉత్తరం: కారిడార్, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.జి-5.	06/04/2024 / 1122058.00	05/02/ 2024
5	దేవర శ్రీధర్‌రెడ్డి / దేవర స్వప్న / నెం.28, 3వ అంతస్తు కాకతీయ నగర్ కెకె నగర్ కాలనీ, బండ్లగూడ , టాగోర్ సన్‌సిటీ, 3వ ఫేస్ కెకె ఫౌండేషన్ హాల్ దగ్గర, తెలంగాణ - 500091/ LBHYD00006234897 / TBHYD00006234192	**షెడ్యూల్ ప్రాజెక్ట్ భూమి :-** భూమి యొక్క మొత్తం విస్తీర్ణం: ఎకరాలు 1-11.,48 గుంటలు లేదా 5208.76 చ.మీటర్లు లేదా 6229.62 చ.గజాలు,,ఇక్కడ షెడ్యూల్ ప్రాజెక్ట్ భూమి అనగా.. మొత్తం భూమి విస్తీర్ణం ఎకరాలు 1-17 గుంటలలోనిది, సర్వే నెం. 153లో ఉన్నది ఎకరాలు 1-00 గుంటలు మరియు సర్వే నెం.154/1/ఇలోనిది ఎకరాలు 0-17 గుంటలు, కోకాపేట గ్రామం వద్ద ఉన్నది, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ మరియు దాని **సరిహద్దులు ఈ విధంగా :-** ఉత్తరం: సర్వే నెం. 154/2 లోని భూమి, దక్షిణం : రోడ్, తూర్పు: సర్వే నెం. 153లోని భూమి, పడమర: సర్వే నెం. 154/2 లోని భూమి., **షెడ్యూల్ "ఎ" ఆస్తి :-** (ఈ ఆస్తి కొనుగోలుదారుకు అమ్మడానికి అంగీకరించినది), పూర్తయిన రెసిడెన్షియల్ ఫ్లాట్ మొత్తం, విస్తీర్ణం: 2565 చ.అడుగులు, అమ్మకానికి బిల్టప్ ఏరియా కార్పెట్ ఏరియాను కలిగియున్నది, బాల్కనీ ఏరియా మినహాయించి, వరండా ఏరియా మరియు 11వ అంతస్తుపై రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.1105 కలిగియున్న నైష్పత్తిక కామన్ ఏరియాలు మినహాయించి, "సివిఆర్-పొలోమి 90"గా తెలిసిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని 2 కారు పార్కింగ్ ప్రదేశాలతోపాటు(ఏదైతే అసోసియేషన్‌కు అప్పజెప్పిన మరియు బదిలీ చేసిన షెడ్యూల్ ప్రాజెక్ట్ భూమిలోని 62 చ.గజాలకు సమానమైన అవిభాజ్య భూమిలోని వాటాతోపాటు)., ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్., అక్కడ అమరియున్న హక్కులు, స్వేచ్ఛలు, సౌకర్యాలు మరియు పరికరాలతోపాటు	03/04/2024 / 8220421.00	03/02/ 2024
6	ఎదుల మురళీధర్ రెడ్డి / ఎదుల తులసిధర్ రెడ్డి / ఫ్లాట్ నెం. 302 రాఘవేంద్ర నిలయం, సర్దార్ పటేల్ నగర్, హైదరాబాద్ - 500072/ LBHYD00006478568 / TBHYD00006390781	**ఆస్తి 'ఏ' యొక్క షెడ్యూల్ :-** ప్లాట్ నెం.5 కలిగియున్న స్థిరాస్తి మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : ఎకరాలు(1-7691) సెంట్లు లేదా 8562.44 చ.గజాలు, ప్లాట్ నెం.5 ఒక పెద్ద ఆస్తి నుండి వంపు తిరిగింది మరియు చెప్పబడిన ప్లాట్ నెం.5 యొక్క విస్తీర్ణం: ఎకరాలు(2-00) సెంట్లు (లేదా) 9680 చ.గజాలు, సర్వే నెం. 72/1 & 72/3 లోని భూమి నుండి ఏర్పడినది, మామిదాలపాడు గ్రామం వద్ద ఉన్నది, కర్నూలు మండలం, రెవెన్యూ వార్డు నెం.94లో, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు **సరిహద్దులు ఈ విధంగా :-** లింక్ డాక్యు.నెం.4379/2021 కర్నూల్(ఆర్.ఓ) & కాన్ఫిర్మేషన్ డీడ్ నెం. 17111/2021 కర్నూలు (ఆర్.ఓ.),తూర్పు: ప్లాట్ నెం.6 ఒక పెద్ద ఆస్తి, పడమర: సర్వే నెం.62లోని భూమి, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: నూతనంగా ఏర్పడిన ప్లాట్ నెం. 5 ఎ నుండి 5 ఇ, సర్వే నెం. 72/1 & 72/3 లో, ప్లాట్ నెం.5 యొక్క విస్తీర్ణం : ఎకరాలు(1-7691) సెంట్లు, తూర్పు నుండి పడమరకు: 293.2 అడుగులు ఉత్తరం వైపున & 283.9 అడుగులు దక్షిణం వైపున, ఉత్తరం నుండి దక్షిణం: 294.10 అడుగులు తూర్పువైపున & 242.10 అడుగులు పడమర వైపున, విస్తీర్ణం: 77061.96 చ.అడుగులు లేదా 8562.44 చ.గజాలు., **ఆస్తి 'బి' యొక్క షెడ్యూల్ :** (ఇక్కడి ఆస్తి కొనుగోలుదారులకు కన్వే చేయబడినది), రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.304 యొక్క మొత్తం మరియు భాగం, అమ్మకపు ప్రాంత విస్తీర్ణం: 2085 చ.అడుగులు, 1108.26 చ.అడుగుల కార్పెట్ ఏరియా, అవుటర్‌వాల్స్ ఏరియాను కలిగియున్నది, బాల్కనీ ఏరియా, వరండా ఏరియా మినహాయించి, మరియు రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.304 నైష్పత్తిక కామన్ ఏరియాస్‌ను కలిగియున్నది, మూడో అంతస్తుపైన, "స్కందాన్ని క్లౌడ్ 9"గా తెలిసిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో కారు పార్కింగ్ ప్రదేశాలతోపాటు (ఆస్తి "ఎ" యొక్క షెడ్యూల్‌లోని ఎంటైటిల్ చేయబడిన 52.73 చ.గజాల అవిభాజ్య భూమిలోని వాటాతోపాటు)., తూర్పు: 9'10" వెడల్పు కారిడార్, స్టెయిర్ కేసు & ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై., అక్కడ అమరియున్న హక్కులు, స్వేచ్ఛలు, సౌకర్యాలు మరియు పరికరాలతోపాటు.	18/04/2024 / 6920196.00	05/02/ 2024
7	ప్రవీణ్ కుమార్ సెటికం / చిరుగాడి సుగుణ సాయి / ఫ్లాట్ నెం. డి-3, వాసవి ఎన్‌క్లేవ్ 13-1-145/2, బోరబండ రోడ్, వెంకటనగర్, హైదరాబాద్ - 500018/ LBSKK00001531693 / LBSKK00004550874	పాత్రునివలస గ్రామం & గ్రామపంచాయతీ, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం జిల్లా ఆం.ప్ర-532401లోని సర్వే నెం.317/3, 318/1, 3, 5లోని 144.61చ.గ.లు లేదా 120.91చ.మీ.ల విస్తీర్ణంతో ఎస్‌సి నెం.059988, అసెస్‌మెంట్ నెం.473, ప్లాట్ నెం.40 పశ్చిమ భాగంమొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తిపత్రంలో వివరించినట్లుగా. సరిహద్దులు: ఉత్తరం: లేఅవుట్ రోడ్, దక్షిణం: ఉంద్రాళ్ల పుడట, తూర్పు: ప్లాట్ నెం.40 తూర్పు భాగం, పశ్చిమం: ప్లాట్ నెం.39	23/04/2024 / 1390248.00	03/11/ 2023
8	చెన్నబోయిన రాజు / చెన్నబోయిన సరిత / నెం.2-69 కాట్రపల్లి, రాయపర్తి మండలం, కమలమ్మ వరంగల్ హైదరాబాద్ - 500051/ LBHYD00006679996 / LBWNL00006496501	కేశవ నగర్ కాలనీ", ఘట్‌కేసర్ గ్రామం, ఘట్‌కేసర్ మునిసిపాలిటీ కింద, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ ఘట్‌కేసర్ ఎస్ఆర్‌ఓ. మల్కాజిగిరి జిల్లా. టి.ఎస్‌లోని ఆర్‌సిసి రూఫ్‌తో 639.57చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా కలిగియున్న 100చ.గ.లు లేదా 83.6చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.93లోని ప్లాట్ నెం.935 పశ్చిమ పార్ట్‌పై అసంపూర్తి ఇంటి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తిపత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: (ఆర్‌సిసి రూఫ్‌తో 639.57చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్‌లోప్లింత్ ఏరియా కలిగియున్న 100చ.గ.లు లేదా 83.6చ.మీ.ల విస్తీర్ణం ఏరియా: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.927, తూర్పు: ప్లాట్ నెం. 935 తూర్పు భాగం, పశ్చిమం: ప్లాట్ నెం.934	19/04/2024 / 3223227.00	26/02/ 2024
9	రామన్ వధావన్ / వాహ్రిన్ బానో / వార్డు నెం. 26 ఎం/209, కొరియా కాలనీ, బర్జుంగా చిరిమిరి, ఛత్తీస్‌గాడ్-497449 LBRCD00005854503 / LBRCD00005854513 / LBRCD00005926636	అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం, సంగారెడ్డి, జిల్లా-తెలంగాణ రాష్ట్రంలోని "శ్రీనివాస హోమ్స్"గా తెలిసిన 1058చ.అ.ల (ఆర్‌సిసి) యొక్క నిర్మితమైన ఏరియా కలిగియున్న 140చ.గ.లు లేదా 117.04చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ఏరియాతో ప్లాట్ నెం.39పై ఇంటి నెం.7-119/1/39 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. మరియు సరిహద్దులు: (140 చదరపు గజాలు లేదా 117.04 చదరపు మీటర్‌కు సమానం. ఉత్తరం: ప్లాట్ నెం.38, దక్షిణం: ప్లాట్ నెం.40, తూర్పు : ప్లాట్ నెం.29, పడమర 30'-0" వెడల్పాటి రోడ్డు.	06/04/2024 / 6246384.00	01/02/ 2024
10	పూంగవనం కానీ / పూంగవనం నారాయణమ్మ / పూంగవనం విజయ్ కుమార్ / పూంగవనం పుష్ప / ఫ్లాట్ నెం. 507, తేజ బ్లాక్, మై హోమ్ నవద్వీప అపార్ట్‌మెంట్స్, మదాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్-500081/ LBVPM00004426707	పూర్తి ఆస్తి/ షెడ్యూలు ఆస్తి: 62 (అరవై రెండు) ఎకరాలు మరియు 70 (డెబ్బై) సెంట్లు విస్తీర్ణంలో ఉన్న యెండడ గ్రామంలో సర్వే నంబర్ I/ P మరియు 17 (పదిహేడు) ఎకరాలు మరియు 30 (ముప్పై) సెంట్లు విస్తీర్ణంలో ఉన్న మధురవాడ గ్రామంలో సర్వే నంబర్ 386/సి, విశాఖపట్నం జిల్లా, చినగదిలి మండలం, ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆస్తులు కలిగియున్న 80 (ఎనభై) ఎకరాల విస్తీర్ణపు భూమి మొత్తం మరియు సరిహద్దులు:మధురవాడ విల్లాలోని యెండడ గ్రామ సర్వే నంబర్ 386/బిలో సర్వే నంబర్ I/ P సరిహద్దులు. తూర్పు: ప్రైవేట్ ఆస్తి, పశ్చిమం: ప్రైవేట్ ఆస్తి, ఉత్తరం: ఎన్‌హెచ్-5ను కలుపుతూ 100 అడుగుల రోడ్డు మరియు బీచ్ రోడ్డు , దక్షిణం: ప్రైవేట్ ఆస్తి. ప్రైవేట్ ఆస్తి., షెడ్యూలు ఎ1 ఆస్తి: 62 (అరవై రెండు) ఎకరాలు మరియు 70 (డెబ్బై) సెంట్లు విస్తీర్ణంలో ఉన్న యెండడ గ్రామంలో సర్వే నంబర్ I/ P మరియు 17 (పదిహేడు) ఎకరాలు మరియు 30 (ముప్పై) సెంట్లు విస్తీర్ణంలో ఉన్న మధురవాడ గ్రామంలో సర్వే నంబర్ 386/సి, విశాఖపట్నం జిల్లా, చినగదిలి మండలం, ఆంధ్ర ప్రదేశ్ మరియు సరిహద్దులు:మధురవాడ విల్లాలోని యెండడ గ్రామ సర్వే నంబర్ 386/బిలో సర్వే నంబర్ I/ P లోని విస్తీర్ణపు స్థలం. సరిహద్దులు. తూర్పు: ప్రైవేట్ ఆస్తి ప్రైవేట్, పశ్చిమం: ప్రైవేట్ ఆస్తి ఎస్ఎస్ఎస్ ప్రైవేట్ ఆస్తి, ఉత్తరం: ఎన్‌హెచ్-5 మరియు బీచ్ రోడ్డును కలుపుతూ 100 అడుగుల రోడ్డు. దక్షిణం: ప్రైవేట్ ఆస్తి. షెడ్యూలు ఏ1 ఆస్తి యొక్క ఏరియా ఏ1: 38 (ముప్పై ఎనిమిది) ఎకరాలు మరియు 08 (ఎనిమిది) సెంట్ల భూమి సర్వే నంబర్ 1/సి కలిగి ఉంది, ఇది ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా, చినగదిలి మండలం యెండడ గ్రామంలో ఉంది. సరిహద్దులు: మధురవాడ విల్లాలోని యెండడ గ్రామ సర్వే నంబర్ 386/బిలో సర్వే నంబర్ I/ P లోని విస్తీర్ణపు స్థలం. సరిహద్దులు. తూర్పు: సర్వే నెం.1/సిలోని మిగతాభాగం, పశ్చిమం: ప్రైవేట్ ఆస్తి, ఉత్తరం: ఎన్‌హెచ్-5 మరియు బీచ్ రోడ్డును కలుపుతూ 100 అడుగుల రోడ్డు. దక్షిణం: ప్రైవేట్ ఆస్తి. షెడ్యూలు 'బి' ఆస్తి: షెడ్యూల్ ఏ1 యొక్క ప్రాంతం ఏ1యొక్క భాగం ఆస్తి సంఖ్య ఆర్‌వి-88 ప్లాట్ సంఖ్య ఓ.ఆర్-86 కలిగి ఉంది, ఇది పూర్తిగా 444.44 చదరపు గజాలు మరియు మరియు విస్తీర్ణం: తూర్పు నుండి పడమర:50 అ.లు మరియు ఉత్తరం నుండి దక్షిణం:80 అ.లు మరియు సరిహద్దులు: తూర్పు: ఓఆర్ 87 (ఆర్కిడ్ విల్లా) & ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: 12 మీటర్ల రోడ్డు, దక్షిణం: ఓపెన్ స్పేస్, షెడ్యూల్ 'సి' ఆస్తి ఒక ఆర్కిడ్ విల్లా ప్రాపర్టీ నెం.ఆర్‌వి-88, విల్లా ఓఆర్ 86 షెడ్యూల్ 'బి' (సూపర్ బిల్ట్-అప్ ఏరియా కలిగి ఉన్న ఆస్తి3374 చ.ల రెసిడెన్షియల్ విల్లా ప్రాజెక్ట్‌లో 4 బెడ్‌రూమ్‌లు, కిచెన్, బాత్రూమ్ మొదలైనవాటిని కలిగి ఉన్న అడుగులు (సుమారుగా) ప్రాజెక్ట్‌లోని షెడ్యూల్ ఏ1 ప్రాపర్టీలో ఏరియా ఏ1 నిర్మించబడతాయి).	17/04/2024 / 8258213.00	03/01/ 2024
11	రవి కుమార్ ఎస్ / హనుమక్క / ఇ.నెం.6-83, (విల్లే) ఉప్పేర్ దారుర్, గద్వాల (జిల్లా) మహబూబ్‌నగర్ గద్వాల, హెచ్.ఒ గద్వాల, హెచ్.ఒ.-509125/ L3HYD00001745237	ఉప్పేరు గ్రామం, ధారూర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లాలోని సర్వే నెం.1375లోని 204 చ.మీ.ల విస్తీర్ణం ప్లాట్ నెం.305 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. ఉత్తరం:రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం 306, తూర్పు: ప్లాట్ నెం.307, పశ్చిమం: ప్లాట్ నెం.303	30/03/2024 / 1688019.00	30/10/ 2008
12	మురళీ చందవోలు / నూతలపాటి నాగలక్ష్మీ / ఫ్లాట్ నెం.301, అంజనాద్రి, ఎన్‌క్లేవ్ ఇక్రిశాట్ కాలనీ, పేస్ 2 క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర, బీరంగూడ, మెదక్-502032 LBHYD00005552990	ఫ్లాట్ నెం.209 మొత్తం (రెండో అంతస్తు), బి-బ్లాక్, "శ్రీ అయ్యప్ప సాయిరామ్ రెసిడెన్సీ-5"గా తెలిసినది, సర్వే నెం.134/60లోనిది, 48.88 చ.గజాలు, 40.86 చ.మీటర్ల అవిభాజ్య ఏరియా గల భూమితోపాటు(మొత్తం విస్తీర్ణం : 6821 చ.గజాలు లేదా 5702.35 చ.మీటర్ల నుండి), 1100 చ.అడుగుల బిల్టప్ ఏరియాతోపాటు(కామన్ ఏరియాస్, కారు పార్కింగ్ ఏరియాస్‌తో కలిపి), ఆర్‌సిసి రూఫ్ కలిగినది, కిష్టారెడ్డిపేట గ్రామం వద్ద ఉన్నది, అమీన్‌పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా, టి.ఎస్., జి.పి.కిష్టారెడ్డిపేట కింద, అమీన్‌పూర్ మండలం, జెడ్‌పిపి సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ జూరిస్‌డిక్షన్ కింద, ఉప-జిల్లా సంగారెడ్డి మరియు **మొత్తం ఆస్తికి సరిహద్దులు ఈ విధంగా :-** ఉత్తరం: సర్వే నెం. 158 మరియు 159 లోని భూమి, దక్షిణం :సర్వే నెం. 135 మరియు 136 లోని భూమి, తూర్పు: 40' వెడల్పు రోడ్, పడమర: సర్వే నెం.5లోని భూమి, 147 నుండి 157 వరకు, **ఫ్లాట్‌కు సరిహద్దులు :-** ఉత్తరం: ఫ్లాట్ నెం.210, దక్షిణం: ఫ్లాట్ నెం.208, తూర్పు: 7' కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై	30/03/2024 / 3258717.00	01/02/ 2024
13	ప్రాచీ మిత్రా / గౌరి ప్రసాద్ మిత్రా / ఫ్లాట్ నెం. 406 బ్లాక్-ఇ, పీర్ల్స్ అపార్ట్‌మెంట్స్, అప్పొ జంక్షన్, వార్డు ధరంపుర నెం.8, జగ్దల్‌పూర్-494001/ LBHYD00005643718	పావని ట్రినిటీ", చట్టన్‌పల్లి గ్రామం, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా (గతంలో మహబూబ్‌నగర్ జిల్లా) తెలంగాణలోని సర్వే నెం. 359పి, 360, 362, 364పి, 367పి, 368 & 369పి (లేఅవుట్ అనుమతి నెం.04/ఎల్‌ఓ/సిజిజి/హెచ్ఎండిఎ/2020 తేదీ:15-09-2020)లోని 153చ.మీ.లకు సమానమైన 183 చ.గ.ల విస్తీర్ణపు నివాసిత ఓపెన్ ప్లాట్ నెం.296 మొత్తం కవరుచేస్తున్న రుణపత్రం/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా: సరిహద్దులో (153 చ.మీ.లకు సమానమైన 183చ.గ.ల విస్తీర్ణం ఉత్తరం: ప్లాట్ నెం. 295, దక్షిణం: ప్లాట్ నెం. 297, తూర్పు: ప్లాట్ నెం. 317, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు.	16/03/2024 / 800466.00	01/01/ 2024
14	పల్లెం నరేష్ / అమనగంటి విజయ లక్ష్మీ / ఫ్లాట్ నెం. 601 బి బ్లాక్ మాధవరం సెరినిటీ, కర్మాన్‌ఘాట్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్-500079/ LBHYD00005965913	మొత్తం ఆస్తి యొక్క షెడ్యూల్:- స్థల భాగం, మొత్తం విస్తీర్ణం : 4191.12 చదరపు గజాలు లేదా 3504.30 చదరపు మీటర్లకు సమానమైనది, సర్వే నెం.147/బి, 147/బి1, 147/బి2 & 147/బి3లలో, బడేపల్లి గ్రామం వద్ద ఉన్నది, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, మరియు **సరిహద్దులు ఈ విధంగా :-**ఉత్తరం: 20-0" వెడల్పు రోడ్, దక్షిణం : 40'-0" వెడల్పు రోడ్, తూర్పు: 25'-0" వెడల్పు రోడ్, పడమర: ఇతరుల ప్లాట్. షెడ్యూల్-బి:-పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.104, ఫ్లాట్ విస్తీర్ణం 1548.00 చ.అడుగులు కలిగియున్నది, మొదటి అంతస్తుపైన, 60.56 చ.గజాల విస్తీర్ణంగల అవిభాజ్య భూమితోపాటు, మొత్తం 4191.12చ.గజాలలోనిది,"టిఎస్ఎస్ఆర్ హరినివాసం"లో, బడేపల్లి, **ఆస్తి సరిహద్దులు:**ఉత్తరం: ఓపెన్‌టు స్కై, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టుస్కై, పడమర:6'-6" వెడల్పు కారిడార్.	23/01/2024 / 3090410.00	03/11/ 2023
15	లింగాల వెంకటనర్సింగ్ రావు/ సరిత రావు లింగాల/ 2 25 గ్రా॥ నందిమేడారం, మం॥ ధర్మారం, కరీంనగర్, కరీంనగర్-505416/ LBHYD00006090382 / LBHYD00006130195	షెడ్యూలు 'ఏ'ఆస్తి: హిమాయత్‌నగర్, హైదరాబాద్, టి.ఎస్.లోని మున్సిపల్‌నెం.3-6-778 గల ఆవరణలో నిర్మించిన "కోరట్ల భవన్"గా తెలిసిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని 32చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటుగా 1130చ.అ.ల విస్తీర్ణపు 3వ అంతస్తులోని జిహెచ్ఎంసి నెం.3-6-778/401 గల ఫ్లాట్ నెం.401 మొత్తం భాగం, ఇక్కడ జతచేయబడిన ప్లాన్‌లోమరింత స్పష్టంగా చూపబడింది & ఎరుపురంగులో వివరించబడింది &ఫ్లాట్ యొక్క సరిహద్దులలో ఈ క్రింది విధంగాఉత్తరం: ఫ్లాట్‌నెం.402, దక్షిణం:ఓపెన్ టుస్కై, తూర్పు: ఓపెన్ టుస్కై, పశ్చిమం:ఫ్లాట్ నెం.409. ఈ క్రింది విధంగా మొత్తం బిల్డింగ్ కాంప్లెక్స్‌కు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు,' దక్షిణం:సుదర్శన్ రెడ్డి ఇల్లు, తూర్పు: రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఫ్లాట్.	30/11/2023 / 6354051.00	03/09/ 2023
16	కొండూరు దేవరాజు / కొండూరు శిరీష / ఇ.నెం. 2-3 పొట్లపల్లి మాలెమ్మపూరం, మాలెమ్మపూరం, కడప-516128/ LBHYD00006231599 / LBRCD00006177776	పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.403 మొత్తం, (4వ అంతస్తులో), 1390 చ.అడుగుల ప్లింత్ ఏరియాతోపాటు(కామన్ ఏరియాస్‌తో కలిపి), లిఫ్ట్, 67.11 చ.గజాల అవిభాజ్య భూమిలోని వాటా కలిగిన బాల్కనీలు మరియు కారు పార్కింగ్(మొత్తం విస్తీర్ణం 2420 చ.గజాలు లేదా 2022 చ.మీటర్ల లోనిది), సర్వే నెంబర్లు: 126/ఎఎ1, ఎఎ2, & ఎఎ3 లలో నిర్మాణమైనది, విస్తీర్ణం: 0 ఎకరాలు, 18 గుంటలు మరియు సర్వే నెం.127, విస్తీర్ణం : 0 ఎకరాలు, 2 గుంటలు, 2420 చ.గజాలు లేదా 2022 చ.మీటర్లకు సమానమైనది("చెప్పబడిన భూమి"), "వివిఆర్ లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్" వద్ద ఉన్నది, రామచంద్రారెడ్డి నగర్, రామచంద్రాపురం పట్టణం, రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, సంగారెడ్డి వద్ద.,**మొత్తం భూమికి సరిహద్దులు:-** తూర్పు: శ్రీనివాస్ మరియు సుధాకర్‌రెడ్డి యొక్క భూమి, పడమర: యాదగిరి యొక్క భూమి, ఉత్తరం: శ్రీశైలంగౌడ్ యొక్క భూమి, దక్షిణం : ఓల్డ్ బొంబే హైవే హెడింగ్: ఈస్ట్ ఫేసింగ్., **ఫ్లాట్ నెం.403కు సరిహద్దులు :-** తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం:అపార్ట్‌మెంట్ నెం.404, దక్షిణం : అపార్ట్‌మెంట్ నెం.402.	14/02/2024 / 4337645.00	04/12/ 2023
17	సయ్యద్ సర్ఫుద్దీన్ / ట్రైప్ 3క్వా నెం.3 అంగ్రావ్ క్యాంపస్ దగ్గర, శంషాబాద్ రోడ్, రాజేంద్రనగర్, రంగారెడ్డి - 500030/ LBHYD00005944681 / LBHYD00005953936	(లోన్ డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం/ఆస్తి డాక్యుమెంట్‌లో కవరైనది:- ఇంటి నెం.6-189/డి/1/2 కలిగియున్న మొత్తం, (పిటిఐఎన్/అస్సెస్‌మెంట్ నెం.1199506984), ప్లాట్ నెం.13పైన, విస్తీర్ణం : 300 చదరపు గజాలు లేదా 250.8 చదరపు మీటర్లు, సర్వే నెంబర్లు: 22,21,22 & 33/పార్ట్‌లోనిది, 1482 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌పై & 1482 చదరపు అడుగులు మొదటి అంతస్తుపైన, మొత్తమ్మీద విస్తీర్ణం : 2964 చదరపు అడుగులు, ఆర్‌సిసి రూఫ్‌తో కవర్ చేయబడినది, మెహ్ది గార్డెన్ వద్ద ఉన్నది మరియు శంషాబాద్ హౌసింగ్ కాలనీగా కూడా తెలిసినది, శంషాబాద్ గ్రామం మరియు మున్సిపాలిటీ, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, వార్డు మరియు బ్లాక్ నెం.06 కింద కవరైనది & **సరిహద్దులు:-** (విస్తీర్ణం : 300 చదరపు గజాలు లేదా 250.8 చదరపు మీటర్లు), సర్వే నెంబర్లు: 22,21,22 & 33/పార్ట్‌లోనిది, 1482 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌పై & 1482 చదరపు అడుగులు మొదటి అంతస్తుపైన, మొత్తమ్మీద విస్తీర్ణం : 2964 చదరపు అడుగులు), ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.13/ఏ, తూర్పు: ప్లాట్ నెం.12, పడమర:ప్లాట్ నెం.14.	29/04/2024 / 7266150.00	03/03/ 2024
18	బొంగు రాజి / అముదాల గౌరమ్మ రవీంద్ర రెడ్డి/ ఇ.నెం.9-2-380, రెగిమెంతల్ బాజాల్, సికింద్రాబాద్, హైదరాబాద్- 500003 / LBRJY00005176255	రాయలం గ్రామం మరియు జిపి, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలోని సర్వే నెం.93/6 లోని డోర్ నెం.1-148 కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా (145.88 చ.గజాల విస్తీర్ణం. ఉత్తరం: మట్టపర్తి యేసు భూమి, దక్షిణం: జాయింట్ రోడ్, తూర్పు: వేము సోమేశ్వర శర్మ భూమి, పశ్చిమం: వి.రాఘవ రాజు మరియు ఇతరుల భూమి	15/04/2024 / 2843878.00	26/06/ 2023
19	పూర్ణచంద్ర కిరణ్ కుమార్ గుప్త కక్కిరాల/ జయంతి సుమంజలి/ ఫ్లాట్ నెం. 11, మొదటి అంతస్తు, స్నేహ కిరాణం పైన, జనరల్ రోడ్ నెం.3 న్యూ సంతోషపురి కాలనీ, న్యూ నాగోల్, హైదరాబాద్-500050/ LBVPM00005608536	బ్లాక్ నెం.8, బోడుప్పల్ గ్రామం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 604చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న 130.6చ.గ.లు లేదా 109 చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెంబర్లు 201& 202 లోని ప్లాట్ నెం.17పైగల ఇంటి నెం.8-43/49 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. సరిహద్దులు: ఉత్తరం: 30' వైడ్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.18, తూర్పు: 30' వైడ్ రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం.16.	23/04/2024 / 4144301.00	03/02/ 2024
20	పూర్ణచంద్ర కిరణ్ కుమార్ గుప్త కక్కిరాల/ జయంతి సుమంజలి/ ఫ్లాట్ నెం. 201, ఐఎస్‌పి దీపక్ ప్రెస్టెజ్ రోడ్ నెం. 7 పిజెఆర్ లేఅవుట్, మాధవపురి హిల్స్, హైదరాబాద్-500050/ LBVPM00005464633	పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్-రిజిస్ట్రీ, తాడేపల్లిగూడెం మండలం, కుంచనపల్లి గ్రామ పంచాయతీ, కుంచనపల్లి రెవెన్యూ గ్రామం, సర్వే నెం.414/7, డోర్ నెం.1-55, 1-41/1 = ప్రస్తుతం డోర్ నెం.1-54 మరియు టైల్డ్ ఇల్లు కలిగిన డోర్ నెం. 1-147/1 ఆర్‌సిసి షాపులతో పాటు 566.25చ.గ.ల ఇన్‌సైట్ మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. ఉత్తరం: కాళ్ల శ్రీనివాసరావు మరియు బుద్దిరాజు వీర వెంకట సత్య కృష్ణారావు మరియు ఇతరులకు చెందిన సైటు, దక్షిణం: రోడ్ (పంచాయితీ రోడ్, తూర్పు: ఇతరులకు చెందిన బిల్డింగ్ ప్రహరీ గోడ, పడమర: జిల్లా పరిషత్ రోడ్డు.	23/04/2024 / 9231901.00	03/02/ 2024
21	టింకు పి / పాటి సుమిత్ర / మా సంధ్య మార్బుల్స్, గ్రానైట్, ఇ.నెం. 42-478/4/3 శ్రీడి హిల్స్, హైదరాబాద్-500037/ LBHYD00005525327	నిజాంపేట్ గ్రామం, మరియు మునిసిపల్ కార్పొరేషన్, బాచుపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ (గతంలో కుత్బుల్లాపూర్ మండలం, రంగా రెడ్డి జిల్లా)లోని సర్వే నెం.లు 223, 224, 225 & 226లోని (ఎక 4.23గుంటలకుగాను) 29.00చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటుగా 1000చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 'భవ్యస్ ఆనందం యొక్క హెచ్-బ్లాక్'లోని మున్సిపల్ డోర్ నెం.3-86/హెచ్/810, పిటిఐఎన్: 1266206010 గల (8వ అంతస్తులో) ఫ్లాట్ నెం.810 మొత్తం భాగం మరియు సరిహద్దులుగా: స్థలానికి సరిహద్దులు. ఉత్తరం: సర్వే నెం.226 & 223 పార్ట్, దక్షిణం: సర్వే నెం.233, తూర్పు: సర్వే నెం.233 & 220, పశ్చిమం: నిజాంపేట్ గ్రామానికి వెళ్తున్న రోడ్, ఫ్లాట్ నెం.810 కోసం సరిహద్దులు. ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై & మెట్లు.	20/04/2024 / 2051538.00	18/02/ 2024
22	తిమ్మి వెంకటేశం / తిమ్మి జ్యోతి / ఇ. నెం. 4-7 8/25/40/2/ఏ/1, ద్వారకానగర్ కాలనీ టౌన్ మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా మెదక్, తెలంగాణ-502001/ LBHYD00006649807/ LBHYD00006682643/ LBHYD00006716352/ TBSNG00006614461/ TBSNG00006614463	(లోన్ డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం/ఆస్తి డాక్యుమెంట్‌లో కవరైనది :- నెం.20 కలిగియున్న ఓపెన్ ప్లాట్ యొక్క నిర్మాణమైన ఇల్లు మొత్తం, విస్తీర్ణం: 100 చ.గజాలు, 83.6 చ.మీటర్లకు సమానమైనది, సర్వే నెంబర్లు: 402/ఎ,402/ఎ మరియు 402/ఎ1లోనిది, 800 చ.అడుగుల ప్లింత్‌తో ఏరియాతోపాటు, ఆర్‌సిసి రూఫ్ కలిగియున్నది, ఇక్కడి అనుబంధంలోని ప్లాన్‌లో చూపిన విధంగా, వార్డు నెం.4 మరియు బ్లాక్ నెం.7 వద్ద ఉన్నది, రాజంపేట యొక్క "రెవెన్యూ కాలనీ", సంగారెడ్డి పట్టణం & మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి నగర మున్సిపల్ కింద, రెవెన్యూ మండలం: సంగారెడ్డి, ఎం.పి.పి సంగారెడ్డి, జెడ్.పి.పి సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా: సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, 100 చ.గజాల విస్తీర్ణం గల ఏరియా, 83.6 చ.మీటర్లకు సమానమైనది, సర్వే నెంబర్లు: 402/ఎ, 402/ఎ మరియు 402/ఎ1లోనిది, 800 చ.అడుగుల ప్లింత్‌తో ఏరియాతోపాటు., ఉత్తరం: ప్లాట్ నెం.21, దక్షిణం : పొరుగువారి ఆస్తి, తూర్పు: 30' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.23.	04/04/2024 / 4200953.00	05/02/ 2024
23	కొత్త మహేష్ / కొత్త ఉమాదేవి / ఫ్లాట్ నెం. 59 4వ క్లాస్ ఎంప్లాస్ కాలనీ, మహిళా ప్రాంగనం ఎదురుగా, బై పాస్ రోడ్, సంగారెడ్డి, మెదక్ - 502001/ LBHYD00005948452 / LBMEK00005887296	**ఆస్తి యొక్క షెడ్యూల్ ఎ:-** నెం.11-82/32/2/ఎ/1 కలిగిన రెసిడెన్షియల్ హౌస్ మొత్తం(జి+1), ప్లాట్ నెం:29 పార్ట్‌పై నిర్మించినది, సర్వే నెం.236/ఎఎ లోనిది, విస్తీర్ణం: 93.66 చదరపు గజాలు లేదా 78.29 చదరపు మీటర్లు, బిల్టప్‌లో: 530.00 చ.అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ & 530.00 చ.అడుగుల మొదటి అంతస్తు, సైట్ మొత్తం 1060 చ.అడుగులు, ఓపెన్ ఏరియా: 313.02 చ.అడుగులు, అనుబంధం-1ఎ ప్రకారం కింద పేర్కొన్న విధంగా మరియు **సరిహద్దులు ఈ విధంగా :-**ఉత్తరం: నారాయణ యొక్క ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం.27 & 28, తూర్పు:33'-00" వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.29 యొక్క మిగతా భాగం., షెడ్యూల్ ఆస్తి తొడేల్‌గూడెం వద్ద ఉన్నది, హెచ్/ఓ: మల్కాపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ పరిధిలో, రెవెన్యూ మండలం, మండల పరిషద్ :కొండాపూర్, సంగారెడ్డి జిల్లా, టిఎస్, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా: సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, జెడ్.పి. & రిజిస్ట్రేషన్ జిల్లా: సంగారెడ్డి.	12/02/2024 / 3331952.00	04/12/ 2023
24	గువ్వల పుష్పలత / గువ్వల నాగేశ్వరరావు / జమ్ములదిన్నె సోనియా క్రిష్ణ / గువ్వల సందీప్ / ఎఫ్‌బి 81 గజాల రాజం బస్తీ, కొత్తగూడెం, కొత్తగూడెం, కోల్స్ ఖమ్మం-507101/ LBVJW00005197685	రాజుపేట గ్రామం, తిరువూరు నగర పంచాయతీ ఇలాకా, తిరువూరు మండలం, తిరువూరు ఉప జిల్లా తిరువూరి మండలం రిజిస్ట్రీ: కృష్ణా జిల్లా లోని రెవెన్యూ గ్రాముఆర్ఎస్ నెం.132/12 (ఒకటి ముప్పైరెండు/పన్నెండు)లోని సదరువైపు ఎక 0.04 సెంట్లలోని ఎక0.08సెంట్ల దక్షిణ వైపునగల సైట్ యొక్క 193.63చ.గ.లు (161.849చ.మీ.ల) విస్తీర్ణంతో రూ.1,17,000/- విలుగల విస్తి వివరాలలో మాలో 1వ వారైన గువ్వల వెంకటేశ్వర రావు ఆస్తి కలిగియున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా ఉత్తరం: గువ్వల వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: గువ్వల శేఖర్ ఆస్తి, తూర్పు: నగర పంచాయతీ రోడ్డు, పశ్చిమం: నాటకశాల సత్యనారాయణ ఆస్తి.	19/04/2024 / 3426486.00	03/01/ 2024

నోటీసు సరిగా బట్వాడా అగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 06 జూన్, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

నైతిక విజయం 'ఇండియా' దే..

పడిపోయిన మోడీ గ్రాఫ్

- చంద్రబాబు, నితీశ్‌కుమార్.. ఇద్దరూ మోడీ బాధితులే..
- వారు 'ఇండియా'కు మద్దతివ్వాలి
- సీపీఐ(ఎం)కు ఓటేసిన వారందరికీ కృతజ్ఞతలు : విలేకరుల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ -మిర్యాలగూడ

దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో గతంలో బీజేపీకి 303 ఎంపీ సీట్లు ఉండేవని, ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందని చెప్పారు. 63 సీట్లు బీజేపీ కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. రాముని పేరుతో అయోధ్యలో ఎన్నికలకు వెళితే అదే నియోజకవర్గంలో ఆ పార్టీ ఓడిపోయిందన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా బ్లాక్‌ను ప్రజలు ఆదరించారని, మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ సరిగా పని చేయలేదని, విపక్షాలు చేసిన ఫిర్యాదులపై స్పందించినట్లయితే ఇండియా బ్లాక్‌కు మరిన్ని సీట్లు పెరిగేవని తెలిపారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు కు చంద్రబాబు, నితీశ్‌కుమార్ కీలకంగా మారారని, వీరు కూడా గతంలో మోడీ బాధితులేనని.. అనివార్యంగా, గత్యంతరం లేక మోడీకి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్‌ను కాపాడేందుకు, లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా బ్లాక్‌కు మద్దతు ఇస్తే బాగుంటుందని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి క్రాస్ అయ్యాయని, అందువల్లే ఎనిమిది స్థానాలు గెలిచిందని చెప్పారు. గెలిచిన ప్రజాప్రతినిధులు, పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్లో సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేసిందని, డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరాభిమానా లతో 28,730 ఓట్లు సాధించుకోవడంతో జహంగీర్ నైతికంగా విజయం సాధించి నట్టు చెప్పారు. సీపీఐ(ఎం)కు ఓటు వేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, బావండ్ల పాండు, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల్లోనే ఉంటా..

- భావోద్వేగానికి గురైన సుగుణ
- నైతికంగా కాంగ్రెస్‌దే విజయం : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల్లో గెలుపోటములు సహజం.. తాను ఓడినా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రజాసేవ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సుగుణ భావోద్వేగానికి గురవుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం, ఒక గొప్ప ఆశయంతోనే ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి తరపున ప్రశ్నించే గొంతుకగా ఉంటానని అన్నారు. ఇప్పుడు ఓటమి చెందినా కుంగిపోకుండా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పారు. ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చామని, ప్రజల తీర్పును గౌరవిస్తామని అన్నారు. ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ నైతిక విజయం కాంగ్రెస్‌దేనన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ స్వాగతిస్తామన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా రాజకీయాల్లో రాణించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్టానం ఆదివాసీ మహిళ ఆత్రం సుగుణక్కకు టికెట్ కేటాయించిందన్నారు. అందరి సమిష్టి కృషి వల్లే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ఓట్లు సాధించిందన్నారు. ఇదే తమ గొప్ప విజయంగా భావిస్తున్నామని అన్నారు. బీజేపీ నాయకులు సంబరాలు చేసుకోవడం కాదని, ప్రజా సేవకు అంకితం కావాలని హితవు పలికారు. పార్లమెంట్‌లో ఓటమి చెందడానికి కొందరు కాంగ్రెస్ నేతలే కారణమని కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారం చేశాయని, అందులో వాస్తవం లేదని అన్నారు.

నిద్రిస్తున్న కార్మికుని పై నుంచి వెళ్లిన లారీ

- అక్కడికక్కడే మృతి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పొట్టకూటి కోసం సొంతూరును వదిలి వచ్చి భవన నిర్మాణ పని చేస్తున్న కార్మికున్ని నిద్రలోనే లారీ పొట్టనపెట్టుకుంది. నిర్మాణంలో ఉన్న భవనం ఆవరణలో పడుకున్న కార్మికుని పైనుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన హరేరామ్ భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నాడు. నిర్మాణంలో ఉన్న భవనం ఆవరణలోనే నిద్రించాడు. ఆ సమయంలో అతనిపై నుంచి రెడీమిక్స్ లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో బాలుడి మృతి

- రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో ఘటన

నవతెలంగాణ-మియాపూర్

కుక్కల దాడిలో బాలుడు మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్షాటన చేస్తున్న కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్(6) మంగళవారం సాయంత్రం ఆడుకుంటానని వెళ్లి కనిపించకుండా పోయాడు. ఎంత వెతికినా బాలుడి ఆచూకీ లభించలేదు. కాగా, బుధవారం ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుని మృతదేహం కనిపించింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలుని శరీరంపై ఉన్న గాయాలను బట్టి కుక్కలు దాడి చేసినట్టు గుర్తించారు. డంపింగ్ యార్డు కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉంటాయని, కుక్కలే దాడి చేసి ఉంటాయని నిర్ధారించారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రజాతీర్పును గౌరవిస్తాం

సీపీఐ(ఎం)ను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు

- ఎన్నికల్లో పోటీ చేసి లక్ష్యాలను చేరుకున్నాం
- ప్రజా పోరాటాలు ఆగవు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని, సీపీఐ(ఎం)ను ఆదరించిన ఓటర్లకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రజలే సీపీఐ(ఎం)కు విరాళాలు ఇచ్చి ఓట్లు వేశారని తెలిపారు. గతం కన్నా అధికంగా ఓట్లు వేసి ఆదరించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి ఎంపీగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఐ(ఎం) మూడు లక్ష్యాలతో ముందుకొచ్చిందన్నారు. పార్టీ చరిత్రను, విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. ప్రజా పోరాటాలతో వచ్చిన ఫలితాలను ప్రజలకు వివరించామన్నారు. వీటితోపాటు ఇతర పార్టీలు చేస్తున్న అవినీతి, అక్రమాలను బయట పెట్టామని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలు, మతోన్మాద, ఆర్థిక, రాజకీయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురాగలిగామన్నారు.

ఎన్నికల సందర్భంగా తనకు సహకరించిన పార్టీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల, గ్రామ కమిటీలు, పార్టీ సానుభూతిపరులు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీపీఐ(ఎం)కి వచ్చిన ఓట్లపై సమీక్ష చేసి లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. భువనగిరి ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు తీసుకు రావాలని కోరారు.ఎయిమ్స్ వైద్యశాలలో పూర్తిస్థాయి లో సేవల కోసం పోరాటం చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలతో పాటు మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్ల రాక కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు రైలు సౌకర్యం కల్పిస్తామని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కల్లూరు మల్లేశం, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ పాల్గొన్నారు.

తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదే

- ఓటుబ్యాంకు 35 శాతానికి పెరిగింది
- పేదలకు సొంతిండ్లు కట్టించడం మా బాధ్యత : ఎంపీ ఈటల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు 8 స్థానాలను కట్టబెట్టి తెలంగాణలో భవిష్యత్తు బీజేపీ దేనని సంకేతాలిచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు కట్టించే బాధ్యత తమదని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ మరోసారి ప్రధాని కావాలని యావత్ తెలంగాణ ప్రజానీకం కోరుకున్నదన్నారు. అందుకే ఈస్థాయిలో ఫలితాలు వచ్చాయని చెప్పారు. తమ పార్టీ ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందని చెప్పారు. ఓడిపోయిన స్థానాల్లో ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో తప్ప అన్నింటిలోనూ ద్వితీయ స్థానంలో తమ అభ్యర్థులు నిలిచారన్నారు. బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మల్కాజిగిరి తన సీటు, మహబూబ్‌నగర్ తన సొంత నియోజకవర్గం అని విర్రవీగిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ సహాయసహకారాలను తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే వెంటపడి పని చేయిస్తామన్నారు. నెహ్రూ తరువాత దేశ చరిత్రలో మోడీ మూడోసారి ప్రధాని కాబోతున్నారని చెప్పారు. ఇండియా కూటమి అధికారం చేపడుతుందనీ, చంద్రబాబు, నితీశ్‌కుమార్‌ను కలుస్తామని కాంగ్రెస్ నేతలు వెకిలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐదేండ్ల పాటు ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

పర్యావరణ విధ్వంసంపై గళమెత్తాలి

- చెరువులు, కుంటల కబ్జా పెను ప్రమాదం
- అడవులు అంతరించడం వల్లే కరువు, కాటకాలు : ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ లుబున సర్వత్



నవతెలంగాణ- ఓయూ

పర్యావరణ విధ్వంసంపై ప్రతి ఒక్కరూ గళం ఎత్తాలని ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ లుబున సర్వత్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల సంయుక్తంగా ఓయూలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సెమినార్‌లో లుబున సర్వత్ మాట్లాడుతూ.. నగరంలో వందల సంఖ్యలో చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయని, తద్వారా పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కబ్జాకోరుల నుంచి చెరువులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందివ్వా లంటే నేడు సమాజంలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిర్మూలించాల్సిందేనని చెప్పారు. ప్రముఖ పర్యావరణవేత్త,ఐఐటీ శాస్త్రవేత్త బాబురావు మాట్లాడుతూ.. మానవుడు తన అవసరం కోసం ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో పెను విధ్వంసాన్ని కోరుకుంటున్నాడని చెప్పారు. కొందరు స్వార్థపరులు, స్వార్థ రాజకీయాలు, అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య దాహం పంచభూతాలను కాలుష్య కాసారంగా మార్చుతున్నాయని చెప్పారు. ఉపరితల వనరులతోపాటు భూగర్భాలు, ఖనిజాలను విచక్షణా రహితంగా వాడటం వల్ల రానున్న రోజుల్లో కాలుష్యం పెరిగి సహజ వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. అడవులు అంతరించిపోవడం వల్ల కరువు కాటకాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ సైనిక కార్యకలాపాల్లో వాడుతున్న ద్రావణాలు,ఇంధనాలు, విష రసాయనాలు పర్యావరణంలోకి విషాన్ని చేర్చుతున్నాయని వివరించారు.

జేఎన్‌టీయూ అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ కెఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ.. విచ్చలవిడి వాహన వినియోగంతో వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతోందన్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగంపై ప్రభుత్వం ఆంక్షలు విధించాలని కోరారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులంతా నడుం బిగించాలని కోరారు. భవిష్యత్‌లో ఎండల తీవ్రత పెరగకుండా ఉండాలన్నా, కరువు, కాటకాలు రాకుండా ఉండాలన్నా,సరైన సమయంలో వర్షాలు పడాలన్నా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చెప్పారు. ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి.రజిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి రాజా, లింగస్వామి, అల్తాఫ్, సాయి, విద్యాసాగర్, మాణిక్యాలరావు, కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి, అధ్యాపకులు ప్రమీల, సంధ్యారాణి, కిరణ్ మై, విద్యార్థులు పాల్గొన్నారు.

2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం

- భూమి ఎడారీకరణను నివారించాలి
- రిటైర్డ్ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశంలో ఉష్ణోగ్రతలు ప్రస్తుతంలాగే పెరిగితే 2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని రిటైర్డ్ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్ రోడ్డులోని లవ్ హైదరాబాద్ వద్ద మానవహారం నిర్వహించారు. "సేవ్ హుస్సేన్ సాగర్ - సేవ్ హైదరాబాద్" నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి "మనభూమి - మన భవిత" నినాదంతో భూమి ఎడారీకరణను నిరోధించాలని, భూమిని కాపాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ఎడారీకరణ 23 శాతంగా ఉండి, పెరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. దీనిని నిరోధించాలన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ అవసరాల కోసం విచ్చలవిడిగా థర్మల్ ప్లాంట్లను ప్రోత్సహించిందని, ఫలితంగా పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడిందని తెలిపారు. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ సమీక్షను ఆర్థిక దుర్వినియోగం అనే కోణంలోనే చూస్తున్నదని, పర్యావరణ కోణంలో కూడా పరిశీలన జరగాలని సూచించారు. నగరాన్ని ఫార్మా హబ్‌గా మార్చి పెట్టుబడిదారుల లాభాల కేంద్రంగా మారుతున్నారని, కానీ పర్యావరణపరంగా నగరం తీవ్ర ప్రమాదంలో ఉందన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. హుస్సేన్ సాగర్ మంచి నీటి సాగర్‌గా ఉండేదని, నేడు కాలుష్య కేంద్రంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక వ్యర్థాలు ముఖ్యంగా ఫార్మా వ్యర్థాలు సాగర్‌లోకి వదులుతున్నారని, దాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హుస్సేన్ సాగర్‌ను ప్రక్షాళన చేసి మంచినీటి కొలనుగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ప్రభుత్వం.. ఆచరణలో కొబ్బరిలా హుస్సేన్ సాగర్‌ను భక్షించారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మూసీ, హుస్సేన్‌సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో "మనభూమి-మన భవిత" అనే ఐక్యరాజ్యసమితి నినాదాన్ని ప్రతిబింబించేలా చేసిన "భూగోళం చిహ్నం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అధ్యక్షత వహించగా, ఎం.శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. హైదరాబాద్ జిందాబాద్ నాయకులు మల్లం రమేష్, పి.శ్రీనివాస్, మోహన్, సైదులు, సుకుమార్, రాజమౌళి, అస్మిత, సంగీత, మాధవి, శ్రీవల్లి, గోపాల్, నర్సింగ్‌రావు, రమేష్, రఘు, మల్లయ్య, బాబు పాల్గొన్నారు.

నేనెవ్వరి దయాదాక్షిణ్యాలతో గెలవలేదు

- రేవంత్‌రెడ్డి కన్నా రెండు ఆకులు ఎక్కువే చదివా
- మెదక్‌లో నీలం మధు బలిపశువు : ఎంపీ రఘునందన్‌రావు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తానెవ్వరి దయాదాక్షిణ్యాలతో ఎంపీగా గెలువలేదనీ, ప్రజల ఆశీస్సులతో విజయం సాధించానని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్‌రావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సొంత జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థిని, ఎంపీని గెలిపించుకోలేని రేవంత్‌రెడ్డి పొంకణాలు కొడుతున్నారని విమర్శించారు. ఆయన పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ అని సమాజానికంతా తెలుసునని దెప్పిపొడిచారు. రేవంత్‌రెడ్డీ..మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు అని ప్రశ్నించారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే పట్టించుకోవడం లేదుగానీ మెదక్ గురించి ఎందుకని నిలదీశారు. హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిలో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావును ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయావని నిలదీశారు. ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదని బాంబు పేల్చారు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీ అభ్యర్థినే అని నొక్కి చెప్పారు. తాను తెలంగాణ కోసం రోడ్లెక్కి కొట్లాడాననీ, తన గురించి మాట్లాడేప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ గెలిచిన ఎనిమిది చోట్లా బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా? అని ప్రశ్నించారు.హరీశ్‌రావు తనకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయడానికి రేవంత్‌రెడ్డి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. నీలం మధు హరీశ్‌రావు శిష్యుడు కాదా? ఆయన్ను బలిపశువును చేసింది రేవంత్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. వాళ్లిద్దరూ కలిసి మధును బకరా చేశారని విమర్శించారు. పౌరుషముంటే కేసీఆర్, హరీశ్‌రావులను 25 రోజుల్లో అరెస్టు చేయాలని సవాల్ విసిరారు

మోడీకి ఎదురుదెబ్బ

తగ్గిన భారత ప్రధాని ప్రాభవం

- అధికారానికి కావాలి సాయం
- లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై
- ప్రపంచ మీడియా నివేదన



న్యూఢిల్లీ : భారత్‌లో మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై జాతీయ మీడియానే కాదు.. ప్రపంచ మీడియా కూడా దృష్టి సారించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, దాని కూటమికి చేదు ఫలితాలు వచ్చాయని పలు మీడియా సంస్థలు నివేదించాయి. పలు రకాల శీర్షికలతో కథనాలను, వార్తలను అందించాయి. ఇందులో 'ది వాషింగ్టన్ పోస్ట్', 'ది గార్డియన్', 'బీబీసీ' వంటి అంతర్జాతీయ వార్త సంస్థలు ఉన్నాయి.

మోడీకి, ఆయన పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ : ది వాషింగ్టన్ పోస్ట్

అమెరికా డైలీ 'ది వాషింగ్టన్ పోస్ట్'.. భారత్‌లోని లోక్‌సభ ఎన్నికలు ప్రధాని మోడీకి, ఆయన పార్టీ (బీజేపీ)కి పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించింది. ప్రధాని మోడీ నాయకత్వాన్ని ఊహించని తిరస్కరణగా ఓటర్లు నిర్ణయించారని పేర్కొన్నది. ఈ ఫలితాలు దశాబ్దకాలంగా అత్యంత ప్రబలమైన భారత రాజకీయ నాయకుడి అజేయత ప్రకాశాన్ని ప్రభావితం చేశాయని వివరించింది. ఇన్నేండ్ల తర్వాత తొలిసారి మోడీ బలహీనంగా కనిపించారని ది వాషింగ్టన్ పోస్ట్ రాసుకొచ్చింది.

మెజారిటీ కోల్పోయిన మోడీ : ది గార్డియన్

ఎన్నికల్లో బీజేపీకి విజయం ఏకపక్షమని వేసిన అంచనాలు నిజం కాలేదని బ్రిటీశ్ డైలీ ది గార్డియన్ పేర్కొన్నది. బలమైన ప్రధానికి, ఆయన హిందూ జాతీయవాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎదురుదెబ్బలు తగిలినట్టు స్పష్టమైందని వివరించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మోడీకి 'ఊహించని దెబ్బ'గా ఎలా నిలిచాయో తన కథనంలో 'ది గార్డియన్' రాసుకొచ్చింది.అలాగే, ఎన్నికల ప్రచారాల్లో మత రాజకీయాలను తీసుకొచ్చి ఓట్లను పొందుదామని బీజేపీ భావించిందని వివరించింది. ప్రతిపక్ష ఇండియా కూటమి విజయాన్ని హైలెట్ చేసింది.

తగ్గిన మెజారిటీతో మోడీ విజయం : బీబీసీ

లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ మెజారీటీతో ప్రధాని మోడీ విజయాన్ని సాధించారని బీబీసీ నివేదించింది. మోడీ పదేండ్ల పాలనకు ఈ ఎన్నికలు రెఫెరెండం అని అంతా భావించారనీ, అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఎక్కువగా నిరుత్సాహపర్చాయని వివరించింది. ఆశించిన ఫలితాలు సాధించకపోవటంతో దేశవ్యాప్తంగా బీజేపీ కార్యాలయాలు 'విచారంగా, చీకటి'గా కనిపించాయని బీబీసీ రిపోర్టర్లు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు బీజేపీకి పోటీనిచ్చాయని బీబీసీ గుర్తించింది.

అధికారం కోసం కావాలి సాయం : ది న్యూయార్క్ టైమ్స్

ది న్యూయార్క్ టైమ్స్.. మోడీ తన ప్రాభవాన్ని కోల్పోయారని పేర్కొన్నది. ఈ ఎన్నికల్లో ఆయన అధికారంలో ఉండాలంటే ఇతర పార్టీల సాయం కావాల్సి ఉంటుందని నివేదించింది. ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత మోడీపై కనబడిందని వివరించింది.

ఉత్కంఠగా పట్టభద్రుల కౌంటింగ్

- కొనసాగుతున్న మొదటి రౌండ్ లెక్కింపు
- ప్రతి రౌండ్‌లోనూ 48 వేల ఓట్ల లెక్కింపు
- రాత్రి వరకు తేలనున్న ఫలితం
- పకడ్బందీగా కౌంటింగ్ : కలెక్టర్
- లెక్కించిన ఓట్లలో మల్లన్న ముందంజ

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ఉత్కంఠ రేపుతోంది. బుధవారం ఉదయం 8 గంటలకు నల్లగొండలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కేంద్రంలో ప్రారంభమైన కౌంటింగ్ తొలుత బ్యాలెట్ బాక్స్‌లో నుంచి బ్యాలెట్ తీసి 25 చొప్పున కట్టలు కట్టారు. సాయంత్రం నాలుగ్గంటల వరకు కట్టలు కట్టడం పూర్తయింది. ఆ తర్వాత మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొత్తం కౌంటింగ్‌లో నాలుగు హాళ్లలో 96 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క హాల్లో 24 టేబుల్స్ ఉన్నాయి. టేబుల్‌కు 500 ఓట్ల చొప్పున ప్రతి రౌండ్లో 48 వేల ఓట్లు లెక్కించే విధంగా ఏర్పాటు చేశారు. మొదటగా చెల్లిన, చెల్లుబాటు కానీ ఓట్లను వేర్వేరు చేశారు. బుధవారం రాత్రి పది గంటల వరకు అందిన సమాచారం మేరకు లెక్కించిన ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముందంజలో ఉన్నారు. కాంగ్రెస్‌కు 2167 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి 1573 ఓట్లు వచ్చాయి. అయితే చెల్లని ఓట్లు కూడా భారీగా పడినట్టు సమాచారం. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 750 ఓట్లు పడ్డాయి.

ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 4,63,839 ఓట్లు ఉండగా, గత నెల 27న జరిగిన పోలింగ్‌లో 3,36,013 ఓట్లు నమోదయ్యాయి. ఓట్లను లెక్కించేందుకు 1800 మంది సిబ్బందిని నియమించారు. షిఫ్ట్‌ల వారీగా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఒక బ్యాచ్ 900మంది విధులు నిర్వహించగా, మధ్యాహ్నం 3 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మరో బ్యాచ్ విధులు నిర్వర్తించారు.

పకడ్బందీగా లెక్కింపు : కలెక్టర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్, రిటైనింగ్ అధికారి దాసరి హరి చందన తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు.. పోలైన ఓట్లలో 51 శాతం వస్తే విజేతగా ప్రకటిస్తామని, రానిపక్షంలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేసి అతని రెండో ప్రాధాన్యత ఓటును పోటీలో ఉన్న అభ్యర్థులకు కలిపి లెక్కిస్తామన్నారు. ఆ విధంగా 51 శాతం ఓట్లు వచ్చే వరకు లెక్కింపు జరుగుతుందన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపు :తీన్మార్ మల్లన్న

పట్టభద్రులు అన్ని విధాలుగా ఆలోచించి ఓట్లు వేశారని, విజయం తనదేనని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు రమేష్ రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు. **నవతెలంగాణ - హస్తినాపురం**

నీట్ ఫలితాల్లో
సత్తా చాటిన బడంగ్‌పేట్ వాసి సీత ప్రనూష

నవతెలంగాణ - బడంగ్‌పేట్



నీట్ ఫలితాల్లో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీ నిలయ కాలనీలో నివసిస్తున్న సీత ప్రనూష 640 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభకనబర్చింది. ఆమె స్వస్థలం ఆకుతోటపల్లి, ఆమనగల్ మండలం. సంతోష - కృష్ణ దంపతుల కుమార్తె సీత ప్రనూష. ఆమె ప్రాథమిక విద్యాభ్యాసం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ అమనగల్. 6 నుండి 10వ తరగతి వరకు శ్రీ వంశీదర్ హైస్కూల్ నాదర్ గుల్, ఇంటర్మీడియెట్ నారాయణ కాలేజీ బడ్లగూడలో పూర్తి చేసుకున్నది. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ శ్రీనిలయ కాలనీ వాసులు తదితరులు సీత ప్రనూషను అభినందించారు.

వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు
- కమిషనర్ వాణిరెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ రానున్న వర్షాల పట్ల మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో నివాసం ఉండకూడదని తెలియజేస్తూ, మున్సిపల్ సిబ్బంది శిథిలాల భవనాలకు సంబంధించిన నివేదిక సమర్పించాలన్నారు. దానికి అనుగుణంగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు కాలనీలలో చెత్తా చెదారం లేకుండా, డ్రైనేజీలు శుభ్రం, రోడ్లపై వర్షం నీరు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షపు నీరు ఆగడం, డ్రైనేజీ లికేజీలు వంటి సమస్యలు తలెత్తిన వెంటనే మున్సిపల్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి సమస్యను తెలపాలన్నారు. ఆ డైల్ టోల్ ఫ్రీ నెంబర్ 7330877393 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ సుదర్శన్, డీఈఈ వెంకన్న, రిటైయిడ్ ఫారెస్ట్ అధికారి సుధీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు అధికారులు, శానిటరీ సుపర్వైజర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అనుమతి లేని
ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

అనుమతి లేని ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటర్ విద్యాధికారిని (డీఐఈఓ)కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య యాదవ్, గ్యార నరేష్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, ప్రభుత్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి పరచాలని కోరారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు విద్యనందించాలన్నారు. ఇంకా సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోకుండా.. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తే ఏఐఎస్ఎఫ్ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసుకుని దశల వారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో
అపోలో మెడికల్ అకాడమీ ప్రభంజనం



నవతెలంగాణ - చైతన్యపురి

దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాలలో చైతన్యపురిలోని అపోలో మెడికల్ అకాడమీ ప్రభంజనం సృష్టించి అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు అపోలో మెడికల్ అకాడమీ డైరెక్టర్ పోసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకాడమీలో ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ అకాడమీ నుండి దాదాపు 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా...338 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. 720 మార్కులకు గాను నవీన్ చౌదరి 715 మార్కులు, మౌనిక, సాయి కీర్తనలకు 712, రిషిక 705, శ్వేత 700 మార్కులు సాధించినట్లు తెలిపారు. 650 మార్కులు 22 మందికి, 600 మార్కులు 38 మందికి, 550 మార్కులు 45 మందికి, 500 మార్కులు 156 మందికి, 450 మార్కులు 90 మందికి వచ్చినట్లు తెలిపారు. దాదాపు 28 మందికి ఎయిమ్స్‌లో సీట్లు సాధించినట్లు చెప్పారు. తమ అకాడమీ నుండి పరీక్షకు హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు ర్యాంకులు సాధించినట్లు హర్షం వ్యక్తం చేశారు. విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధించడం వల్లనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూదన్, అధ్యాపక బృందం శ్రీధర్, రాజు గోవర్ధన్ రెడ్డి, కెవిఆర్, సురేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -నాగోల్

నాగోల్‌లో బుధవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. సాయంకాల సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో డివిజన్‌లోని ఆయా కాలనీల రోడ్లన్నీ జలమయం అయ్యాయి. డివిజన్‌లోని జయపూర్ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద, నాగోల్ ఫ్లైఓవర్ భారత్ పెట్రోల్ పంపు, జైపూర్ కాలనీ స్మశాన వాటిక తదితర ప్రాంతాలలో రోడ్లపై వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం పలు ప్రాంతాలకు వెళ్లిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు తమ ఇళ్లలోకి చేరుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అదేవిధంగా రోడ్లపై వర్షపు నిలిచి ఉండడంతో ఎక్కడ మ్యాన్ హోల్ కవర్లు తెచ్చుకొని ఉన్నాయో.. ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆ రోడ్ల వెంట నడిచి వెళ్లడానికి పాదచారులు భయాందోళనకు గురయ్యారు. వర్షాకాల దృష్ట్యా విద్యుత్, జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగోల్ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.







నవతెలంగాణ - చైతన్యపురి

రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థలో పర్యావరణ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శశి ధర్ రెడ్డి మాట్లాడుతూ 'పర్యావరణ పరిరక్షణ సమాజానికి అత్యంత అవసరం అని అన్నారు. పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా మొక్కలు నాటడం, పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించడం వలన పర్యావరణంలో మార్పు తీసుకురావడానికి అవ కాశం ఉంటుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం పెంపొందించడం, జల వనరులను సరిగ్గా వినియో గించడం వంటి చర్యలు తీసుకోవాలరాంరకె, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ పాత్రను గుర్తించి, దానికి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా మన భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చు అని అన్నా రు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీ డాక్టర్ పట్టాభి రామ రావు, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీదేవి, జిల్లా జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, న్యాయ వాదులు, కక్షిదారులు, ప్యారా లీగల్ వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేటి సమాజంలో కాలుష్య నియంత్రణకు మొక్కలు ఎంతో అవసరం అని, విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి.. కాలుష్య నియంత్రణకు సహకరించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలో అనేక రకాల కాలుష్య పరిశ్రమలు ఉన్నాయని.. వాటి నుండి బయటకు వచ్చే కాలుష్యంతో ప్రజలు రోగాల భారీన పడే ప్రమాదం ఉందన్నారు. అందుకోసం మున్సిపల్ సిబ్బంది ఇంటి అనుమతి తీసుకోవడానికి వచ్చే ప్రజలకు తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటితేనే ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలన్నారు. రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి చెట్లను పెంచడమేనన్నారు. అందుకోసం ప్రతి పౌరుడు తమ పుట్టినరోజు కానీ ఇతరత్రా సందర్భాలలో మొక్కలను వారి గుర్తుగా నాటలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న ఏ.ఈ అయేషా, రిటైర్ పారెస్టు అధికారి ఏం.వి. సుధీర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రతన్, శానిటరీ జవాన్ బి. కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





నవతెలంగాణ - హయత్‌నగర్

మొక్కలకు ప్రాణం పోస్తే.. మనకు ఈ భూమిపై ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని ఎంటమాలజీ సూపర్ వైజర్ జనార్దన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్‌లోని సౌత్ ఎండ్ పార్క్‌లో కాలనీ వాసులతో కలిసి బుధవారం మొక్కలు నాటారు.

అక్రమ లే అవుట్‌పై
చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని అక్రమ లే అవుట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు బుధవారం బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 338లోని రెండున్నర ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ చేసి, ప్లాట్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఈ భూమి ఓ ట్రస్ట్ ఆధీనంలో ఉండేదన్నారు. ఇప్పుడు ఎలాంటి నాలా కన్వర్షన్ లేకుండా, హెచ్ఎండీఏ పర్మిషన్ తీసుకోకుండా, గత గ్రామ పంచాయతీ అనుమతి తీసుకున్నట్టు అక్రమ లే అవుట్ సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. లే అవుట్‌లో 25 ఫీట్ల రోడ్లు వేసి 30 ఫీట్లుగా మభ్యపెడుతున్నారన్నారు. అలాగే ఎలాంటి పార్క్ స్థలాన్ని చూప లేదన్నారు. ఈ అక్రమ లే అవుట్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్‌కు, ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్‌కు, టీపీవోలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

కొండ విశ్వేశ్వర్ రెడ్డికి అభినందల వెల్లువ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధించడంతో బుధవారం ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవి ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఎంపీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బొకేను అందచేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు, దండోరా సోషల్ మీడియా ఇంచార్జి ముచ్చర్ల ఆనంద్, మండల నాయకులు తోట శ్రీనివాస్, డీకే నరసింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో 3వ డివిజన్ కార్పొరేటర్ రామిడి మాధురి వీర కర్ణారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ - హయత్‌నగర్

క్రీడా వ్యవసాయ పరిశోధన కేంద్రం హయత్ నగర్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి అన్నాడు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి సర్వీస్ చేస్తున్న వారు కూడా ఉన్నారని, వారిని పర్మినెంట్ చేయలేదని తక్షణమే రెండు సంవత్సరాల పైబడిన కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫామ్, ష్, ఐడెంటి కార్డులు ఇవ్వాలన్నారు. కనీస బోనస్ 8.33 శాతం కార్మికులందరికీ ఇవ్వాలని కోరారు. క్రీడా ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఫామ్ మేనేజర్లు బెదిరించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తమ సమస్యలన్నీ పరిష్కరించాలని నిరసన, ఆందోళన చేసే హక్కు కార్మికులకు ఉందన్నారు. నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ఫామ్‌లోకి వస్తే మీ ఉద్యోగం తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న అధికారులపై మండి పడ్డారు. ఆరు రోజుల నుండి నిరసన చేస్తున్నా క్రీడా యాజమాన్యం స్పందించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే క్రీడా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దర్శన్ రాజు, నాగయ్య, బాలరాజు, కోటేశు, శ్రీకాంత్, డి. అనిత, బి. గీత, డి. నాగమణి, కె. సమంత, జై. సుకన్య తదితరులు పాల్గొన్నారు.

'ఎల్బీనగర్'ను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి

- బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

మోడీ పట్ల యావత్ భరత్ దేశ ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ లోక్ సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. మన్సూరాబాద్‌లో ఉన్న బీజేపీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సిట్టింగ్ సీట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి, సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లలో బీజేపీ సాధించిన విజయం కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలకున్న వ్యతిరేకతకు ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. మల్కాజిగిరిలో తొలిసారి కాషాయ జెండా ఎగరవేసి మల్కాజిగిరి గడ్డ బీజేపీ అడ్డా అని ఈటల రాజేందర్ నిరూపించారన్నారు. ఇప్పటి వరకు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన బీఆర్ఎస్, అనుకోకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేసిన ఘనత బీజేపీకే దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ నాయకత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట్ కార్పొరేటర్ పవన్ కుమార్, ఠాకూర్ అశ్విన్ సింగ్, తోట మహేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ టీచర్స్ కాలనీలో రోడ్డు సైడ్ చెత్త భారీగా పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ వెంటనే జీహెచ్ఎంసి శానిటేషన్ అధికారులతో మాట్లాడి సిబ్బంది ద్వారా శుభ్రం చేయించారు. అలాగే కాలనీ వాసులు, ఇతరులు చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా స్వచ్ఛ ఆటో వారికి వేయాలని సూచించారు.

నవతెలంగాణ-కాప్రా

లైసెన్స్ ఆయుధాలు ఉన్న వారు రెన్యూవల్ చేసుకోవాలి

- జవహర్ నగర్ సీఐ నాగరాజు



నవతెలంగాణ-జవహర్ నగర్

లైసెన్స్ ఆయుధాలు కలిగి ఉన్న వారందరూ వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో అన్నారు. రాచకొండ కమిషనరేట్ మల్కాజిగిరి జోన్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గడువు ముగిసిన లైసెన్స్ ఆయుధాలు కలిగి ఉన్న 42 మందికి రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆయుధాల చట్టం, 1959, 1 సెక్షన్ 13 ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ నోటిఫికేషన్ అందిన తేదీ నుండి 30 రోజులలోపు వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో తదుపరి నోటీసు లేకుండానే ఆయుధ లైసెన్స్‌లు రద్దు చేస్తామని చెప్పారు.

బాధితుడిని పరామర్శించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ ఫేజ్ 1 కాలనీ మాజీ ప్రెసిడెంట్ తాండ్ర యాదగిరికొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయ్యారు. దాంతో బుధవారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు. తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్థానిక నాయకులు, కాలనీ వాసులు ఉన్నారు.



ఈటలను కలిసిన బీజేపీ నేతలు

నవతెలంగాణ-కీసర

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవడం తో ఆయనను వారి నివాసంలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువతో ఘనంగా సన్మానించి పులబొకే ను అందజేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ తనపై నమ్మకం తో మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు పెద్ద ఎత్తున్న గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి, యువజన నాయకుడు కౌకుంట్ల రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి , కిషోర్, రాజు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గువ్వ రవి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- మేడ్చల్

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలు బుధవారం మేడ్చల్ పట్టణంలోని ఓం శ్రీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై గువ్వ రవి ముదిరాజ్‌కు శాలువా కప్పి సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో మండల అధ్యక్షుడు రమణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు ఆర్.మల్లారెడ్డి,కౌన్సిలర్ కొడే మహేష్,జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు సురేందర్ ముదిరాజ్,అశోక్ గౌడ్,నాయకులు మల్లేష్ ముదిరాజ్,శాషిన్ పాషా,సుధాకర్,రేగు రాజు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఎంపీలకు శుభాకాంక్షలు

నవతెలంగాణ- మేడ్చల్

మెదక్,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన రఘునందన్ రావు,ఈటల రాజేందర్‌లను బుధవారం మేడ్చల్ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కలిసిన వారిలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ జగన్ గౌడ్, పాతూరి ప్రభాకర్ రెడ్డి,తుప్రాన్ మాజీ ఎంపీపీ రామ్మోహన్ గౌడ్,కళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్,కొత్తూరు మాజీ సర్పంచ్ సురేష్ గౌడ్,వర్గల్ రాంరెడ్డి,బీజేవైఎం కిరణ్ యాదవ్,బిజెపి జిల్లా కార్యదర్శి సాయిబాబా గౌడ్,మండల కార్యదర్శి మహేష్,సాయి ఉన్నారు.



రాంపల్లిలో బీజేపీ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-కీసర

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందర్ భారీ మెజార్టీ సాధించ డం తో నాగారం మున్సిపాలిటీ ,రాంపల్లి గ్రామం లో బీజేపీ నేతలు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాంపల్లి నాలుగు వార్డుల్లో అన్ని పార్టీల కంటే బీజేపీకి అత్యధికంగా మెజారిటీ రావడం ఇది కేవలం కార్యకర్తల కష్టమని నాయకులు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ మునుగంటి సురేష్ , టి.బలరాం , శ్యాం సుందర్ , రామరం బాలేష్ గౌడ్ , ఎల్లారెడ్డి , ఎలాసాని నాగరాజు ,జెమ్మల మధు , పొడువల్ల రవీందర్ ,మంచాల మహేందర్ ,రామరం గిరి గౌడ్ ,ఏనుగు మహేందర్ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-జవహర్ నగర్



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించడంతో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నపురం చౌరస్తాలో టీడీపీ శ్రేణులు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్వీట్స్ తినిపించు కుంటూ అభినందించుకున్నారు. పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున, ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు హేమంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం రేపన్ లక్ష్మణ్, మరియు జవహర్ నగర సీనియర్ నాయకులు చిన్నపురం యాదయ్య, జోజయ్య చౌదరి, భాస్కర్ గౌడ్, ప్రసాద్ మల్లేష్, ఎన్టీఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగిన పీర్జాదిగూడ అవిశ్వాసం

- కిమినల్ కేసే అడ్డంకా..!
- మళ్ళీ తేది వచ్చేది ఎప్పుడో..
- 15 రోజులుగా బ్యాంకాక్ లో మేయర్ శిబిరం
- దించే ప్రయత్నంలో వ్యతిరేక వర్గం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గమే పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఆయన వర్గీయులు బుధవారం పెట్టిన అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది.

అవిశ్వాసానికి క్రిమినల్ కేసే అడ్డంకా?

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గీయులు బుధవారం అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ అనూహ్యంగా మేయర్ పై కార్పొరేటర్లు పెట్టిన చీటింగ్ కేసు నమోదు కావడంతో సీరియస్‌గా తీసుకున్న న్యాయస్థానం కేసు పుర్వపరాలు తెలిసే వరకు అవిశ్వాసం పెట్టొద్దని సూచించింది.

అసలేం జరిగింది....

పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను 14 మంది కార్పొరేటర్లు 6 మే రోజున మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు నోటిస్ అందించారు. అయితే రెండు రోజుల అనంతరం కార్పొరేషన్ అభివృద్ధి కోసం సంతకాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వాడుకున్నారని ఆరోపిస్తూ మే 7న నలుగురు కార్పొరేటర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా లేఖ అందచేశారు. కానీ కలెక్టర్ సదరు లేఖను పరిగణలోకి తీసుకోలేదు దీంతో కార్పొరేటర్లు న్యాయ స్థానాన్ని ఆశ్రయించి కలెక్టర్‌కు సదరు సంతాకలను పరిశీలించాలని ఆదేశాలు జారీ అయ్యేలా చేశారు. అదే సమయంలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారని కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఐపీసీ 420 కేసు నమోదు చేశారు.కేసు నమోదు మేరకు సదరు కేసు పూర్వపారాలు తేలే వరకు ఎలాంటి అవిశ్వాసం పెట్టవద్దని మేడ్చల్ కలెక్టర్ నుండి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి అందుకే బుధవారం జరగాల్సిన అవిశ్వాసం నిలిచిపోయింది.

మేయర్ అక్రమాలపై విచారణ జరపాలి



పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారు. కేవలం తన అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయానే ఆందోళనతో మేయర్ అనేక అక్రమ పద్ధతులకు పాల్పడుతున్నరు. అందులో భాగంగానే కార్పొరేటర్లను నాయనో భయానో మచ్చిక చేసుకుని టూర్ ల పేరితో కాలయాపన చేస్తున్నారు. మేయర్ గా జక్క వెంకట్‌రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలపై త్వరలోనే విచారణ జరుగుతుంది.

- కార్పొరేటర్ అమర్ సింగ్

నిబంధనలకు విరుద్ధంగా అవిశ్వాసం ఆపేశారు



సభ్యులందరూ తమ అభీష్టం మేరకే అవిశ్వాసం తీర్మానం నోటిస్ పై సంతకా లు చేశారు. కానీ కావాలనే కొందరు సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి తనపై తప్పుడు సంతకాలు చేశారు. కలెక్టర్ తనకు లేని అధికారాలను ఉపయోగించి అవిశ్వాస తీర్మానం లేకుండా చేశారు. అదే సమయంలో తప్పుడు కేసులు నమోదు చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చెయ్యాలని చూస్తున్నారు. పీర్జాదిగూడ లో జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారు. త్వరలోనే తమకు న్యాయం జరుగుతుంది.

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మహిళా హక్కుల కోసం నిరంతర పోరు

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి

నవతెలంగాణ-కాప్రా

మహిళా హక్కుల సాధన కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. జ్యోతి అన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాచారం డివిజన్ సమావేశానికి బుధవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు తగ్గాయన్నారు. మహిళా సాధికారత కోసం పాలకులు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె. లక్ష్మీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఫైమీదా, రజని, మమత ,సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ, సీపీఐ నాచారం



డివిజన్ కార్యదర్శి కపాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాచారం డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాచారం డివిజన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రజని, కార్యదర్శిగా యాకమ్మ ఉపాధ్యక్షులుగా విజయ, శోభ, మణాళిని, సహాయ కార్యదర్శిలుగా మరియమ్మ, రేణుక, రవళి, ప్రభావతి,కోశాధికారిగా లక్ష్మీ ఎన్నికయ్యారు.

చేర్యాలలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్ ఆఫ్ చేర్యాల గ్రామంలోని లయన్ ఆర్పీ సేఠ్ ఐరిష్ ఎదు వ్యాలీ స్కూల్‌లో కాప్రా ఏఎస్ రావు నగర్ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ ధరమేందర్ ,ఉపసర్పంచ్ తిరుమల రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించారు. అవసరమైన పేదలకు మరిన్ని క్యాంపులు నిర్వహించాలని కోరారు. ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్లు సునీల్ నాయకత్వంలో కండ్ల పరీక్షలు, సాయి డెంటల్ డాక్టర్ దినేష్ బందం దంత పరీక్షలు చేశారు. సియాన్ క్యాన్సర్ క్లినిక్స్ సుష్మిత ఆధ్వర్యంలో స్త్రీలకు క్యాన్సర్ టెస్టులు చేశారు. హియర్ జాప్ డాక్టర్లు హర్ష చెవు వినికిడి పరీక్షలు చేశారు. మొత్తం 145 మంది రోగులు అన్నిపరీక్షలు చేయించుకున్నారు. క్లబ్ కార్యదర్శి

చనమోలు వరప్రసాద్, కోశాధికారి చందన్ రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కంతేటి విజయ్ కుమార్ ,సభ్యులు శ్రీదేవి ,సునీల్ ,అనిల్ ,డాక్టర్ దినేష్ ,పీవీ నరేష్‌తో పాటు స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, ఇతర స్టాఫ్ పాల్గొని సేవలందించారు .

ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

- రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి
- అక్రమ కట్టడాల కూల్చివేత

నవతెలంగాణ -జవహర్‌నగర్

ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్ నగర్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 499, 500, 502లలో అక్రమంగా నిర్మించిన రూమ్ లను కాప్రా మండల తహసీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు జవహర్ నగర్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి రెవెన్యూ సిబ్బంది సహకారంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఎటువంటి నిర్మాణాలు



చేపట్టినా నిర్మాణ దారులను భూ కబ్జాదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది కాశీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ- మేడ్చల్

మల్కాజ్‌గిరి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఈటల రాజేందర్‌ను బుధవారం వారి నివాసంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజేవైఎం కార్యదర్శి కానుకంటి భరత్ వంజరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీకి సీట్లు తగ్గినా ఎన్డీఏ మిత్రపక్షాల సహకారంతో నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపడతారని అన్నారు.

ఉప్పల్ : మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన ఈటల రాజేందర్‌ను బీజేపీ యువ నాయకుడు గడ్డం సాయి కిరణ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి పుష్పగుచం అందుజేసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తన విజయానికి కృషి చేసిన, కార్యకర్తల కు, నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానన్నారు.



తల్లిని ఇంటి నుంచి గెంటేసిన కొడుకు

- ఉప్పల్ చిలుకనగర్‌లో ఘటన
- కూతుళ్లు, మహిళా మండలి సభ్యులతో కలిసి కొడుకు ఇంటి ముందు తల్లి నిరసన



నవతెలంగాణ-ఉప్పల్

నవమాసాలు మోసి కని పెంచి, కన్న కొడుకు బాగు కోసం ఆస్తి సంపాదిస్తే... ఆస్తిని బలవంతంగా లక్కోవడమే కాకుండా తల్లికి వృద్యాప్యం వచ్చాక ఇంటి నుండి బయటకి గెంటేసిన దారుణ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి చిలకానగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకానగర్ లో నివాసముంటున్న వంగరి రమాదేవికి.. ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు... 1997 లో భర్త సుదర్శన్ చనిపోయారు.. ముగ్గురు కూతుళ్ళ, కుమారుని పెండ్లీలు జరిగాయి. కొడుకు శివశంకర్ కోసం, భారీ ఆస్తిని రమాదేవి కూడబెట్టింది... కొడుకు కోడలు ఓ హై స్కూల్‌ను సొంతంగా నడిస్తున్నారు. ఇదిలా ఉండగా రమాదేవి ఆస్తిని కొడుకు బలవంతంగా తన పేరుపై రాయించుకున్నాడు. సొంత సోదరిలను సైతం పుట్టింటికి రాకుండా చేశాడు. శివశంకర్ వృద్యాప్యంలో ఉన్న రమాదేవిని ఇంటి నుండి బయటకు పంపించేశాడు.

దిక్కుతోచని స్థితిలో ఉన్న రమాదేవి ఓల్డ్ ఏజ్ హెూమ్‌కు వెళ్లింది. కుమారుడు బాగోగులు చూసుకోక, ఆరోగ్యం బాగోలేక ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఉంటున్న రమాదేవిని ముగ్గురు కూతుళ్ల తమ ఇంటికి తీసుకెళ్లారు.

శివశంకర్ ఇంటి ముందు నిరసన

రమాదేవి బుధవారం తన ఇంట్లో తాను ఉంటానని అవేదన వ్యక్తం చేస్తూ కూతుళ్ల్ ,, మహిళ మండలి సభ్యులతో కలిసి చిలకానగర్‌లో శివశంకర్ ఇంటి ముందు నిరసన చేపట్టింది. ఆర్డివో ఆర్డర్ కాపీతో, మహిళ మండలి సభ్యులతో కలిసి న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. తల్లిని చూడని శివ శంకర్ హై స్కూల్ నడిపిస్తూ విద్యార్థులకు ఎలాంటి పాఠాలు చెప్తారు అని సొంత సోదరిలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చట్టం ప్రకారం శివ శంకర్ పై చర్యలు చేపడతామని వారికి తెలియచేసారు

రోడ్లపైకి నీరు.. పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో డ్రయినేజీ లైన్ ఓవర్ ఫ్లో వల్ల వాటర్‌పైకి పొంగుతూ కాలనీ రోడ్లపైకి వస్తుండడంతో కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌కు పిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. తాత్కాలికంగా నిల్వ ఉన్న నీటిని, డ్రయినేజీ నీటిని క్లీనింగ్ వాహనం (ఎయిర్ టెక్) సహాయంతో తీసేసినప్పటికి ఈ సమస్య సుదీర్ఘకాలంగా ఉందని కాలనీవాసులు చెప్పడంతో శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. కాలనీవాసులు, స్థానిక నాయకులు ఉన్నారు.

అధికార పార్టీకి చట్టం చుట్టమా..?

- బీఆర్ఎస్ నాయకులు ఆరోపణ
- కలెక్టర్ తీరుపై సర్వత్రా విమర్శలు

నవతెలంగాణ-బోడుప్పల్

ఆయన ఓ జిల్లా కలెక్టర్. ఆయన పరిపాలనాధికారిగా ఉన్న ఓ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తనపై తానే అవిశ్వాసం పెట్టుకున్నాడు. ఇది మున్సిపల్ సభ్యుల ప్రాథమిక హక్కు కాబట్టి ఆ మేయర్ అవిశ్వాసం దరఖాస్తును స్వీకరించిన కలెక్టర్ జూన్ 5వ తేదీన అవిశ్వాసం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ఆ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కానీ అవిశ్వాసం పెట్టాలని ఆర్డర్ జారీ చేసిన కలెక్టరే అవిశ్వాసం నిర్వహించడానికి కొన్ని నిమిషాల ముందు అవిశ్వాసం ఆపాలని మరో ఆర్డర్ జారీ చేశాడు. ఆ ఆర్డర్ జారీ చేసింది మేడ్చల్ జిల్లా కలెక్టర్, అవిశ్వాసం ఆపింది పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై. దాంతో అందుకు కారణం మున్సిపల్ చట్టం అధికార కాంగ్రెస్ పార్టీ చుట్టమైందని బీఆర్ఎస్ నాయకుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఆ కలెక్టర్ ఏకంగా మున్సినల్ చట్టానికి విరుద్ధంగా ఆర్డర్ జారీ చేశారని విమర్శలు వస్తున్నాయి.

రాష్ట్రంలో అవిశ్వాసం పెట్టిన మున్సిపాలిటీలలో కోర్టు ఆర్డర్లు ఉంటే తప్పా అవిశ్వాసం ఎక్కడా ఆపలేదు. కానీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం కోర్టు అభ్యంతరం లేకున్నా, సభ్యుల ప్రాథమిక హక్కుకు భంగం కలిగిస్తూ, మున్సిపల్ యాక్టుకు విరుద్ధంగా (క్లాజ్ 10(1)పేజీ నంబర్ 416) మేడ్చల్ జిల్లా కలెక్టర్ తనకు లేని అధికారాలను కల్పించుకొని అవిశ్వాసం నిర్వహించాలని తాను జారీ చేసిన తానే అడ్డుకున్నాడని పలువురు విమర్శిస్తున్నారు. ఒక జిల్లా కలెక్టర్ హెూదాలు ఉన్న వ్యక్తులు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి కానీ.. కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్ట విరుద్ధంగా ఆర్డర్ జారీ



చేయడం ఏంటని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొన్ని సంతకాలను పోర్జరీ చేశారని పోలీసులకు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదును ప్రామాణికంగా తీసుకుని కలెక్టర్ ఆర్డర్ జారీ చేశారని వారు ఆరోపిస్తున్నారు. మరి ఆ సభ్యులది తప్పుదోవతో సంతకాలు సేకరించినట్టయితే కలెక్టర్ విచారణ సమయంలో ఎందుకు గుర్తించలేదని, అప్పుడే అవిశ్వాసం దరఖాస్తును ఎందుకు తిరస్కరించలేదని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అలాగే మేయర్‌కు సరిపడ బలం లేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, చట్ట ప్రకారం అవిశ్వాసం నిర్వహిస్తే ఎవ్వరి బలాబలాలు ఏమిటో తేట తెల్లం అవుతాయి కదా..? మరి అవిశ్వాసంను అడ్డుకునేందుకు మేయర్ ను, అతని సహచర కార్పోరేటర్లను కిడ్నప్ చేసేందుకు ఎందుకు యత్నించారని, నిర్వహించవద్దు అని కాంగ్రెస్ నాయకులు కోర్టును ఎందుకు ఆశ్రయించారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కిడ్నప్ యత్నాలు ఫలించకపోవడం, కోర్టులో చుక్కెదురు కావడంతో కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ పై ఒత్తిడి తెచ్చి వారితో చట్టవిరుద్ధమైన ఆర్డర్లను జారీ చేయించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఇప్పటికైనా నిజాయితీగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాసం నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తును ఆందోళన చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిచిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని బుధవారం జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ ఆఫీసు ఎదురుగా గల ఓల్డ్ ఏజ్ హోమ్ నందు బుధవారం "వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే" సందర్భంగా జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, మొక్కలు నాటడం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ రావు, మున్సిపల్ ఇంజనీర్ పి.ప్రవీణ్ కుమార్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ పి.సాత్విక్, అంగనవాడి సూపర్‌వైజర్ స్పందన, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

పర్యావరణ అభివృద్ధికి సహకరించాలి



నవతెలంగాణ-దుండిగల్

పర్యావరణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మానవాళి మనుగడకు పర్యావరణం ఎంతో ముఖ్యమని ప్రతీ కుటుంబం తమ చుట్టుపక్కల పరిసరాలలో మొక్కల పెంపకం చేపట్టాల ని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కే.ఎస్.ఆర్ మాట్లాడు తూ చెట్లు మనకి చాలా విధాలుగా ఉపయోగపడుతు న్నాయని, ప్రధానంగా మనకి ప్రాణ వాయువుని ఇస్తున్నాయని పేర్కొన్నారు. అలాంటి చెట్లని నరికివేసి, పర్యావరణానికి, పాటూ వివిధ జీవుల జీవనానికి హాని కలిగిస్తున్నారని తెలిపారు. అలా చేయటం వల్లనే వేసవి కాలం ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి, ప్రజలు వడదెబ్బలకు గురవుతున్నారని, పర్యావరణ అభివృద్ధికి అందరం కలసికట్టుగా చేయూత ఇవ్వాలని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని..ప్రతీ ఒక్కరు కనీసం రెండు మొక్కలు నాటాలని, జీవన శైలిని మెరుగుపరిచే మార్పు ఎలాంటిదైనా మనతోనే మొదలవ్వాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి మహేష్, లింగాల గంగాధర్, పి.ప్రభాకర్ రెడ్డి, ఎన్.బాలకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, సర్ల లక్ష్మణ్, శివనాగరాజు యాదవ్ పలువురు ప్రజలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఎస్‌పీఆర్ ట్రస్ట్



ఫౌండర్, చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేదలకు, పేదవిద్యార్థులకు అండగా ఎస్.పి.ఆర్. ట్రస్ట్ చేతనందిస్తుందని ఫౌండర్, చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ అంబేద్కర్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న లక్ష్మణ్ నాయక్ అనే విద్యార్థి కంప్యూటర్ అప్లికేషన్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఈమధ్య తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తనకు కాలేజీ ఫీజు కట్టడం చాలా ఇబ్బందిగా ఉందని తనను సంప్రదించారు. ఈ మేరకు స్పందించిన ఆయన ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తనకు తోచిన ఆర్థిక సహాయం తన తల్లిదండ్రులైనటువంటి సొంటిరెడ్డి రమణారెడ్డి, సొంటిరెడ్డి సుశీలమ్మ చేతుల మీదుగా బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం సామాజిక సేవ చేయాలనే లక్ష్యంతో ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి నిరాధారణకు గురైన వారికి, ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరికి ఆదుకునేందుకు తమకు తోచినంతలో ఆదుకుంటూ అండగా నిలబడుతున్నామన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. దండే రాజు, పవన్, లాల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ దాడి చేయడం సరికాదు..

నవతెలంగాణ-దుండిగల్

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ నాయకులు విజయోత్సవం నిర్వహించడంపై బీఆర్ఎస్ కౌన్సిలర్ తన తన అనుచరులతో వారిపై దాడి చేపట్టడం ఎంతవరకు సమంజసం అని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ తెలిపారు. ఈ సంఘటనపై దుండిగల్ పోలీస్ స్టేషన్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ పార్టీ తెలంగాణలో అత్యధిక సీట్లు కైవశం చేసుకున్నందున దేశంలో మళ్లీ మోడీ ప్రభుత్వం జయకేతనం ఎగురవేస్తున్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులు అందరూ అంతట విజయోత్సవ ర్యాలీలు, బాణసంచారాలు కాలుస్తూ సంబరాలు జరుపుకుంటున్న సంగతి అంతట తెలిసిన విషయమే... మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ఫలితాల అనంతరం ర్యాలీ నిర్వహిస్తున్నారు. అక్కడికి చేరుకున్న శంభీకృష్ణ కౌన్సిలర్ కొందరు యువకులతో వచ్చి శంభీపూర్లో బీజేపీ విజయోత్సవం ఇక్కడ జరప వద్దంటూ నాయకులపై బూతులు తిడుతూ దాడి చేశారు. ఈ దాడిని బీజేపీ ఖండిస్తుందని, దీనిపై దుండిగల్ పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాధారణంగా గెలిచిన ఏ పార్టీ అయినా విజయోత్సవం జరుపుకోవడం సాధారణమేనని అన్నారు. గతంలో అన్ని పార్టీలు జరిపాయని, అలాంటిది తమ పార్టీ నిర్వహిస్తుండగా దాడి చేయడం ఎంతవరకు సబబని కుత్బుల్లాపూర్‌లో కొత్తగా కొత్తగా దాడి సంస్కృతి బీఆర్ఎస్ నాయకులు మొదలు పెట్టారని పేర్కొన్నారు. ఈదాడి పై ఊరుకునే చట్టరీత్యా చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని తెలిపారు.

మల్కాజిగిరి ఎంపీ ఈటలకు శుభాకాంక్షలు





నవతెలంగాణ-కూకట్‌పల్లి

లోక్ సభ ఫలితాల్లో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజిగిరిలో, అఖండ మెజారిటీతో ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటల రాజేందర్‌ని, కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు బీజేపీ బృందంతో బుధవారం, శామీర్ పేట్‌లోని ఈటల రాజేందర్ నివాసంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ఎంపీ.ఈటెల రాజేందర్‌ని కలిసారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఈటల రాజేందర్ విజయానికై శ్రమించిన, ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పార్లమెంట్ ఎన్నికలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ శాతం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం, మల్కాజిగిరిలో భారీ మెజార్టీతో ఎంపీ అభ్యర్థిగా గెలిచిన ఈటల రాజేందర్‌ను, బుధవారం రోజు శామీర్‌పేటలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

కుత్బుల్లాపూర్: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్ , ఈటెల జమునని కలిసి 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాధవనేని రఘునందన్ రావుని కలిసి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధా రాణి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, నార్లకంటి పెంటయ్య, చక్రి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్ పాల్గొన్నారు.





స్కూల్ యూనిఫాం తయారీకి ప్రణాళిక

- పొదుపు సంఘాల మహిళలకు స్టిచింగ్ బాధ్యతలు
- జూన్ 12 వరకు ఒక్కో విద్యార్థికి ఒక జత దుస్తులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ రెండు జతల చొప్పున ఏకరూప దుస్తుల (యూ నిఫాం)ను పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కుట్టు కూలి చార్జీలు, యూనిఫాం ఆకతులతో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో జతకు కుట్టు కూలిగా రూ.50 చొప్పున రెండు జతలకు రూ.100 చెల్లించడానికి నిధులు కేటాయించారు. జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అదనంగా మరో రూ.25 చెల్లించనున్నారు. అంటే ఒక్కో జతకు రూ.75, రెండు జతలకు రూ.150 చెల్లించనున్నట్టు డీఆర్డీఓ అధికారి తెలిపారు.

స్వయం సహాయ సంఘాలకు అప్పగింత

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 89,565 మంది విద్యార్థులకు యూనిఫాం అందించనున్నారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం (టీఎస్ హ్యాండ్లూమ్ వీవర్స్ సొసైటీ) ద్వారా విద్యార్థులకు యూనిఫాం, క్లాత్ పంపిణీ చేసి స్టిచింగ్ బాధ్యతలను డీఆర్డీఏ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. కుట్టు పనిలో నైపుణ్యం కలిగిన స్వయం సహాయక బందాలను గుర్తించి వారికి విద్యార్థుల కొలతలు అందించే ప్రక్రియ పూర్తి చేసి, దుస్తులు కుట్టే పనులు మొదలయ్యాయి. విద్యార్థుల కొలతలను తీసుకుని ప్రభుత్వం నిర్దేశించిన ఆకతుల్లో యూనిఫాం తయారు చేసి జూన్ 12వ తేదీ నాటికి ఒక్కో విద్యార్థికి ఒక జత చొప్పున పాఠశాలలకు అందించేందుకు డీఆర్డీఓ అధికారులు ప్లాన్ చేసుకున్నారు.

జిల్లాలో ఇలా..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 507 ప్రభుత్వ పాఠశాలల్లో 89,565 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు. ప్రతి విద్యార్థికీ రెండు జతల బట్టలు అందజేయాల్సి ఉంటుంది. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ఒక్కో విద్యార్థి ఒక జత అందజేసేందుకు డీఆర్డీఓ అధికారులు చర్యలు చేపట్టారు. ఆ దిశగా పనులు కొనసాగుతున్నాయి. జిల్లాలోని 5 గ్రామీణ మండలాలు, 8 మున్సిపాల్టీల్లో స్వయం సహాయ సంఘాలతో యూనిఫాంలు కుట్టిస్తున్నారు. గ్రామీమ మండలాల్లో 125 పాఠశాలలకుగాను 11,278 మంది విద్యార్థులకు, మున్సిపాల్టీల్లో 117 పాఠశాలలకు గాను 9,921 మంది విద్యార్థులకు, జీహెచ్ఎంసీ పరిధిలోని 265 పాఠశాలలకు గాను 28,330 మంది విద్యార్థులకు బట్టలను కుడుతున్నారు. మండలం, జిల్లాలోని ఐదుగురు డీపీఎంలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇందుకుగాను జిల్లాలో 150 కుట్టు మిషన్లకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మోటార్లు ఏర్పాటు చేయించారు.

యూనిఫాం ఇలా..

విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో యూనిఫాం ఆకతులను గతేడాది ప్రభుత్వం నిర్దేశించింది. 1వ తరగతి నుంచి 3వ తరగతి చదువుతున్న బాలికలకు ఫ్రాక్‌తో కూడిన డ్రెస్, 4, 5వ తరగతి బాలికలకు స్కర్ట్, 6వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్ ఆకర్షణీయంగా డిజైన్ చేశారు. అలాగే 1 నుంచి 7వ తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, నిక్కర్, 8 నుంచి 12వ తరగతి బాలురకు షర్ట్, ప్యాంటుతో పాటు బూడిద రంగు చెక్స్ కలిగిన క్లాత్ నిర్ణయించారు. రాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా యూనిఫాం క్లాత్ పంపిణీ చేశారు.

> **జూన్ 12న పంపిణీ చేసేలా ప్రణాళిక**
>
> ఈ నెల 12వ తేదీ వరకు ఒక జత యూనిఫాం అందిస్తాం. డీఈఓ సహకారంతో పొదుపు సంఘాల మహిళలకు డ్రెస్సులు కుట్టించే బాధ్యతలు అప్పగించేందుకు శ్రీకారం చుట్టాం. మహిళా సాధికారత దిశగా జిల్లాలో కొత్త పారిశ్రామికవేత్తలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. అవసరం మేరకు బ్యాంకులు, శ్రీనిధి ద్వారా రుణాలు అందించి పర్మినెంట్ కేంద్రాలు నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.
>
> సాంబశివరావు, డీఆర్డీఓ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

సమస్యలపై కొలన్‌తో చర్చలు



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డితో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల అధ్యక్షులు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కే.ఎస్.ఆర్‌తో వారి వారి ప్రాంత ప్రజలకు ఉన్న సమస్యల గురించి చర్చించారు. వాటికి సానుకూలంగా స్పందించిన కే.ఎస్.ఆర్ పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌళేశ్వరరావు, లింగాల గంగాధర్, పి.ప్రభాకర్ రెడ్డి, అల్లాడి మహేష్, సర్ల లక్ష్మణ్, ఎన్.బాలకృష్ణ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కార్మికుడు మృతి

నవతెలంగాణ-బాలానగర్

తాగిన మైకంలో కిందపడి ఓ హెూటల్ కార్మికుడు మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పి. నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా ఫతేనగర్ కు చెందిన టి.రత్న 44 పని కోసం గత నెల 30న నగరానికి వచ్చి బాలానగర్‌లోని హెూటళ్లలో పనిచేస్తూ రాత్రి వేళల్లో నర్సాపూర్ చౌరస్తాలోని శ్రీగణేష్ లాడ్జిలో నిద్రించేవాడు. సోమవారం రాత్రిపని ముగించుకుని 10గంటల తర్వాత మద్యం సేవించి, మంచంపై పడుకున్నాడు. కొంత సమయం తర్వాత నిద్రలేచి నడుస్తూ కింద పడడంతో తలకు గాయమైంది. లాడ్జి నిర్వాహకులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. హెూటల్ నిర్వాహకుడు రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని మంగళవారం పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యులు అతని మృతిపై అనుమానం ఉందని పోలీసులకు చెప్పడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-బాలానగర్

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఒడిస్సా గజాపాటి జిల్లా శాంతినగర్‌కు చెందిన బాబుల కరద్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న మంగళవారం మూసాపేట మెట్రో స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తుండగా ఏఈఎస్ జీవన్ కిరణ్ నేతృత్వంలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుభాష్, ఎస్ఐ వెంకటేశ్ సిబ్బందితో దాడిచేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 2.1కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని రామానాయుడు బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా కే.ఎస్.ఆర్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కే.ఎస్.ఆర్ నాయుడునీ శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాలకంటి లక్ష్మారెడ్డి, పితాని శ్రీనివాసరావు, లింగాల గంగాధర్, పి.ప్రభాకర్ రెడ్డి, జంపన శ్రీనివాస్, మురళీచారి, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

రోడ్ల పై చెత్త వేసే వారిపై చర్యలుండవా..!

- చెత్త సేకరణ ఆటోలు ఇంటి వద్దకే వచ్చినప్పటికీ రోడ్ల పై చెత్త కుప్పలు ఎందుకుంటున్నాయి..?
- చెత్త సేకరణ పై ప్రజల్లో సరైన అవగాహన కల్పించకపోవడమే ప్రధాన కారణమా..?



నవతెలంగాణ-కూకట్‌పల్లి

గత ప్రభుత్వంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే సదుద్దేశంతో తడి, పొడి చెత్తలను వేరు వేరు బుట్టల్లో వేసి, ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ ఆటోలో వెయ్యాలని, ప్రతీ ఇంటికి రెండు బుట్టలను జీహెచ్ఎంసీ ద్వారా అందించారు. కానీ కొంత మంది అలా చేయకుండా తమ వాహనాల పై ప్రయాణం చేస్తూ, ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ చెత్త కవర్లు తీసుకొచ్చి పడేయడం జరుగుతుంది. అలా చెత్తను రోడ్లపై వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం జీహెచ్ఎంసీ, సానిటేషన్ సిబ్బంది పై ఉందని స్థానికులు కోరారు. తడి చెత్త ,పొడి చెత్త వేరు వేరు చెత్త బుట్టల్లో వేసి ,ఇంటి ముందుకే వచ్చి చెత్త సేకరించి ఆటోల్లో వేయాలని జి హెచ్ ఎం సి అధికారులు ,సిబ్బంది పలు మార్లు ప్రజలకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం శూన్యంగా ఉంది. కూకట్‌పల్లి సర్కిల్‌తో పాటుగా వివిధ సర్కిల్లలో పలు ఖాళీ ప్రాంతాల్లో, ఓపెన్ ప్లాట్లలో, కొందరు వాహనాల పై వెళ్తూ వెళ్తూ చెత్త సంచులు, డెస్మెటల్ వంటి వ్యర్థాలు పోసి డంపింగ్ యార్డ్ లా మార్చేస్తున్నారు. ఇలా చెత్త వేయడంపై స్థానికులు సానిటేషన్ సిబ్బందికి పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. చెత్తను సేకరించే ఆటోల్లో వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించడంలో జీహెచ్ఎంసీ సానిటేషన్ సిబ్బంది విఫలమవుతున్నారు. కూకట్ పల్లి సర్కిల్ ఒక్కటనే కాదు కూకట్‌పల్లి జోన్ పరిధిలోని వివిధ సర్కిల్లలో ఇదే పరిస్థితి నెలకొని ఉందని స్థానికులు వాపోతున్నారు. స్థానికుల ఇండ్లలోకి ఈగలు, దోమలు ముసరడం వల్ల, స్థానికులు అనారోగ్యాల బారిన పడి వారి జేబులు గుల్ల చేసుకోవడం అవుతున్నారు. కాబట్టి జీహెచ్ఎం సీ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గణనీయంగా పెరిగిన కాంగ్రెస్ ఓటింగ్



కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా ఓటింగ్ శాతాన్ని మెరుగుపరుచుకుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తనకు (67 వేల ఓట్లు) 56 శాతం ఓట్లు పోలయ్యాయన్నారు. కేవలం ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేసిన సునీత మహేందర్ రెడ్డికి 48.4 శాతం ఓట్లు 86000 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయన్నారు. సుమారు 20వేల ఓట్లు అధికంగా కాంగ్రెస్ పార్టీ తెచ్చుకుందన్నారు. గత 15 సంవత్సరాలుగా కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీకి అసలు లీడరే లేడు అనే పరిస్థితిలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం 15 రోజుల వ్యవధిలో తనకి కూకట్ పల్లి నియోజకవర్గం సీట్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు తాను తన అస్త్ర శస్త్రాలను సమకూర్చుకొని పోరాటంలోకి దిగి 67 వేల ఓట్లు సాధించానన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీని అంటిపెట్టుకొని తన సేవలు కొనసాగించానన్నారు. ప్రతిరోజు బాలానగర్‌లోని పార్టీ కార్యాలయం రావడం కార్యకర్తలకు అందుబాటులో ఉండటం తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం కార్యకర్తలు ఏ కార్యక్రమానికి పిలిచినా వెళ్లడం పరిచయాలను పెంచుకోవడం ద్వారా పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ప్రకటించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాటిని అమలు చేయడంలో తాను విజయం సాధించమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. తన అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంటు ఎన్నికల్లో 35 శాతం ఓట్లు అధికంగా పార్టీకి వచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని డివిజన్‌ల వారిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, కార్యకర్తలకు సూచించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం ఓటింగ్ సరళిపై బుధవారం బాలానగర్‌లోని కార్యాలయంలో ఆయన పార్టీ నాయకుల కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలల వ్యవధిలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గణనీయ మైన ఫలితాలు సాధించిందని అన్నారు. ఇది ప్రతీ ఒక్క కార్యకర్త గుర్తుంచుకోవాల్సిన విషయన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల్లో 20 వేల ఓట్లు ఎక్కువ రావడంపై ఆయన కార్యకర్తల కృషిని అభినందించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో నియోజక వర్గంలో అన్ని సీట్లను పార్టీ గెలుచుకునే విధంగా ప్రణాళిక రూపొందించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో నియోజకవర్గ అభివృద్ధిపై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను కలుస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ. 10 కోట్ల నిధులతో పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గలో పార్టీ పరంగా బూత్ స్థాయి నుంచి అన్ని కమిటీలను చేయనున్నట్టు రమేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, తూము వేణు, నాగిరెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, విటల్ రెడ్డి, రాఘవేందర్ పాల్గొన్నారు.





సీఎం రేవంత్ రెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ బుధవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల ఫలితాల సరళి పై ఇరువురు చర్చించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గణనీయం గా మెరుగుపడిందన్నారు. సుమారు 20 వేలకు పైగా ఓట్లు అధికంగా సాధించిందని సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..



నవతెలంగాణ-కీసర

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గీత అన్నారు. బుధవారం తిమ్మాయిపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి కాలుష్యాన్ని దూరం చేయాలన్నారు. భావితరాలకు మంచి వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మానవాళి మనుగడ సాధించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సూచించారు. ఈ మేరకు బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్‌లోని ఆయన కార్యాలయం వద్ద స్థానికులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు నడుంబించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, స్థానిక నాయకులు పి.విట్టల్, యాదగిరి, గణేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బడిబాట..

- బడుల బలోపేతానికి 19 వరకు కార్యక్రమాలు
- బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యం
- విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక
- అంగన్‌వాడీల్లో 5 ఏండ్లు నిండిన పిల్లలు సర్కార్ బడులకు..
- ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యంతో ప్రచారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్కారు పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి ఈనెల 19వ తేదీ దాకా జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బడి బయట ఉన్న బడిఈడు పిల్లలను సమీప పాఠశాలల్లో చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, మరమ్మతుల పనులతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన తల్లిదండ్రులకు వివరిస్తూ వారి పిల్లలను బడుల్లో చేర్పించడం, బాలికా విద్యా అవసరాన్ని వివరిస్తూ ఆడపిల్లలు, తల్లిదండ్రులను చైతన్య పరచడమే లక్ష్యంగా 12 రోజుల పాటు జంటనగరాల్లో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అన్ని అవాస ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించడంతో పాటు ఇంటింటికీ తిరుగుతూ బడీడు పిల్లలను గుర్తించడం, వారి తల్లిదండ్రుల తో మాట్లాడడం, బడిలో చేర్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా మంత్రి, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయనున్నారు. ఇదిలావుంటే తొలుత జూన్ 3-19 వరకు బడిబాట నిర్వహించాలని విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించిన విషయం విదితమే. కానీ ఎండల తీవ్రత దృష్ట్యా, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో విద్యాశాఖ మరోమారు కొత్త షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో బడిబాట కార్యక్రమం ఈనెల 3 నుంచి 19వ తేదీ వరకు ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు నిర్వహించనున్నారు.

పథకాల వివరాలతో కూడిన ప్రొఫైల్..

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల యాజమాన్య కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి 7నుంచి 12వ తరగతి బాలికలకు ఉచితంగా ఇచ్చే ఆరోగ్య కిట్ల పంపిణీ, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం పథకం, పాఠ్యపుస్తకాల, యూనీఫాం, ఎస్సీ, ఎస్టీ స్కాలర్‌షిప్ వంటి వాటి వివరాలతో కూడిన ప్రొఫైల్ తయారు చేసు కోవాల్సింది. వాటిని కరపత్రాలు, బ్యానర్ల ద్వారా అందరికీ తెలియజేసే విధంగా బడిబాట ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలి. స్వయం సహాయక మహిళా సంఘాల భాగస్వామ్యంతో బడీడు పిల్లలను గుర్తిం చి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సి ఉంటుంది. పాఠశాల పున:ప్రారంభం నాటికి పాఠశాల ప్రాంగణం, తాగునీరు, గదులు, టాయిలెట్లు, డిజిటల్ తరగతులు, లాబోరేటరీ, లైబ్రరీ అన్ని వినియోగంలో ఉండే విధంగా శ్రద్ధ తీసుకోవాలి.

లక్ష్యాలు ఇవీ..

అన్ని అవాస ప్రాంతాల్లో బడిఈడు పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ప్రధానం. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతిని పూర్తి చేసిన పిల్లలను ప్రాథమికోన్నత పాఠశాలలో, ప్రాథమికోన్నత పాఠశాల పూర్తయిన పిల్లలను ఉన్నత పాఠశాలలో చేర్పించే విధంగా 100 శాతం కృషి చేయాలి. తక్కువ శాతం విద్యార్థులు ఉన్న పాఠశాలలను గుర్తించి సంఖ్యను పెంచి వాటిని బలోపేతానికి చర్యలు చేపట్టాలి. బాలికా విద్యా ప్రాధాన్యతను తెలియజేసి బడిలో చేర్పించాలి.

మొదటి రోజు: అన్ని మండలాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్‌హెచ్‌జీ, ఏపీసీలతో సమావేశం ఏర్పాటు చేసి 'బడిబాట' గురించి చర్చించి ప్రతిజ్ఞ చేయించాలి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, తల్లిదం డ్రులను భాగస్వాములుగా చేయడం.

రెండవ రోజు : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చొరవతో ఇంటింటి ప్రచారం, ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాల పంపిణీతో పాటు బడీడు పిల్లలను గుర్తించి చేర్పించడంతో పాటు విద్యారిజిస్టర్‌ను అప్‌డేట్ చేయాలి.

8 నుంచి పదో తేదీ వరకు: రోజూ అన్ని అవాస ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేయడంతో పాటు ర్యాలీలు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయాలి. బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలి. నమోదైన పిల్లలకు పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్‌లు అందజేయాలి. తల్లిదండ్రులకు పాఠశాల ప్రాధాన్యతను తెలియజేయాలి. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి భవిత కేంద్రాల్లో చేర్పించడం, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి బడీడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలపై ప్రచారం చేయడం, బాలకార్మికుల విముక్తి కలిగించి బడిలో చేర్పించడం, రోజువారీ బడిబాట వివరాలను మండల విద్యాధికారి ద్వారా బడిబాట డెస్క్‌కు ప్రతిరోజూ 3గంటలకు అందించాల్సి ఉంటుంది.

11వ తేదీన: మండల స్థాయి సమావేశం నిర్వహించి 6 నుంచి 10వ తేది వరకు నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించడం. గుర్తించిన పిల్లలను 12వ తేదిన పాఠశాలకు వచ్చేలా చూడడం.

12 నుంచి19 తేదీ వరకు: పాఠశాలలో స్వాగత దినోత్సవం నిర్వహించి రెడీనెస్ కార్యక్రమం చేపట్టడం, బడిలో పండుగ వాతావరణం కల్పించి విద్యార్థులకు స్వాగతం పలకడం.

13న తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్), ఎల్ఐపీ డే నిర్వహణ. 14న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పండుగ వాతావరణంలో నిర్వహించాలి. బడి ప్రాధాన్యత, చదువు విశిష్టత తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలి. నూతనంగా నమోదైన పిల్లలు, వారి తల్లిదండ్రులతో హాజరయ్యేలా చూసి సమావేశం ఏర్పాటు చేయాలి. అక్షరాభ్యాసం కోసం కావాల్సిన సామాగ్రిన ముందుగానే సమకూర్చుకోవాలి. ఉన్నత పాఠశాలలో బాలసభ సమావేశం నిర్వహించాలి. 15న బాలికా దినోత్సవాన్ని నిర్వహించడం. 18న డిజిటల్ తరగతులపై అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం.19న క్రీడా దినోత్సవం నిర్వహించడం.

వరద నీరు సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సోమాజిగూడ, ఖైరతాబాద్ ప్రాంతంలో వరద నీరు సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఈఎసి జియా ఉద్దీన్ తో కలిసి వాటర్ స్టాగ్నేషన్ పాయింట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మెర్క్యురీ తాజ్ కృష్ణ హెూటల్ వద్ద వాటర్ స్టాగ్నేషన్ పాయింట్‌లను పరిశీలించారు. ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ వద్ద నుండి వచ్చే వరద నేరుగా వెళ్లేందుకు మెర్క్యురీ, తాజ్ హెూటల్, ఆర్‌టిఏ కార్యాలయం లెక్యూ గెస్ట్ హౌస్ వద్ద సంపులు నిర్మించుటకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ ఈఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ ఎస్.ఈ రత్నాకర్, ఈ.ఈ ఇందిరాబాయి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర నేరస్తుడి అరెస్టు

- 22కిలోల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గంజాయిని సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర నేరస్తుడిని నార్కొటెక్ పోలీ సులు అరెస్టు చేశారు. నింది తుని నుంచి 22 కిలో గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు. గంజాయి విలువ రూ.5,55, 000ల ఉం టుందని పోలీసులు తెలిపారు. బుధవారం డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపిన వివరాల మేరకు ఓడిస్సాకు చెందిన కురేషు ఫైక్ సులువుగా డబ్బులు సంపా దించాలని గంజాయిని విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో 2న సికింద్రాబాద్‌కు వచ్చిన నిం దితుడు ఒడిస్సా నుంచి 22కిలోల గంజాయిని తీసుకొచ్చాడు. సికింద్రాబాద్ క్లాక్ టవర్‌వద్ద మరో వ్యక్తికి గంజాయిని అప్పగించేదుకు వేచిచూస్తున్నాడు. అనుమానించిన నార్కొటెక్ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించడంతో గంజాయిని సరఫరా చేస్తున్నట్లు అంగీకరిం చాడు. తదుపరి విచారణ కోసం నిందితుడిని మార్కెట్ పోలీసులకు అప్పగించినట్టు డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో రవీందర్, నార్కొటెక్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాస్, జీ.ఎస్.డ్యానియేల్, ఎస్ఐ సీ.వెంకట రాములుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బాలాజీ భవన్ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు'

- 12వ తేదీ నుంచి 17 వరకు..
- టీటీడీ ఏఈఓ రమేష్ బాబు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బాలాజీ భవన్ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్, హిమాయత్ నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ)లో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తున్నామని టీటీడీ ఏఈఓ రమేష్ బాబు తెలిపారు. బుధవారం టీటీడీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాలయం లోకల్ అడ్వయిజరీ కమిటి మాజీ ఉపాధ్యక్షులు వైటివి.త్రినాథ్ బాబుతో కలిసి ఆయన ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ సాయంత్రం టీటీడీలో అంకురార్పణతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 13వ తేదీ ఉదయం ధ్వజారోహణం, ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో రాత్రి 8 గంటలకు శ్రీహనుమంత వాహనంపై ఊరేగింపు కొనసాగుతుందని, 14వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు జరుగుతుందని, తదనంతరం స్నపన తిరుమంజనం, రాత్రి 8 చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు వైభవంగా కన్నుల పండుగగా జరుగుతుందన్నారు. 15వ తేదీ ఉదయం 8 గంటలకు గజ వాహనంపై స్వామివారి ఊరేగింపు, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గంటలకు గజ వాహనంపై స్వామివారి ఊరేగింపు కొనసాగుతుందని, 16వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీవారి రథోత్సవం కన్నుల పండుగగా జరుగుతుందన్నారు.రాత్రి 8 గంటలకు అశ్వ వాహనంపై స్వామి వారి ఊరేగింపు, 17వ తేదీ 9:30 గంటలకు మహా పూర్ణాహుతి, 10:30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి పుష్పయాగం, రాత్రి 9 గంటలకు ధ్వజారోహణం జరుగుతాయని ఆయన వివరించారు.ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారికి సుప్రభాతం, తోమాల, ఆరాధన, సహస్ర నామార్చన, ప్రథమ గంట, హవన నిర్వహణ, ద్వితీయ గంట, భక్తులకు సర్వ దర్శనం అనంతరం ఆలయం శుద్ధి, సర్వదర్శనం, శుద్ధి, తృతీయ గంట, సేవా, పూర్ణాహుతి, బలిహరణ, రాత్రి 9:30 గంటలకు స్వామివారి ఏకాంత సేవా జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీవారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులను కోరారు.ఈ సమావేశంలో ప్రభు, నిరంజన్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలి

- ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కార్మిక సంఘాల ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని గత కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాల హయాంలో కష్టపడి సాధించుకున్న ప్రాథమిక కార్మిక హక్కులను కాలరాసి, మోడీ నేతృత్వంలోని పందేళ్ల బీజేపీ ప్రభుత్వం కార్మికుల జీవనోపాధి, పని పరిస్థితులపై కనికరంలేని దాడులను చేసిందని ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్. అంబటి కృష్ణమూర్తి ఆరోపించారు. మెజారిటీ లేకున్నా అడ్డదారిన కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నిస్తుందని, మళ్లీ మోడీ ప్రధాని అయితే కార్మికుల ఉద్యోగాలు, హక్కులు, రక్షణ నిబంధనలు పూర్తిగా తొలగించబడి, బడా కార్పొరేట్ల హద్దులేని దోపిడీని సులభతరం చేయబడుతుందని, బీజేపీ కార్మిక వ్యతరేక విధానాలను అడ్డుకోవడానికి కార్మిక సంఘాల ఐక్య పోరాటాలను బలోపేతం చేయడం తక్షణ అవసరం ఉందన్నారు. గన్ ఫౌండ్రి, ప్యూపిల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ హాల్‌లో బుధవారం ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్మిక నేతల సమావేశం భారతీయ కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ అంబటి కృష్ణమూర్తి హాజరుకాగా ఐఎన్‌టీయుసీ సీనియర్ నేతలు మాజీ కేంద్ర మంత్రులు సర్వే సత్య నారాయణ, డాక్టర్.ఎస్. వేణుగోపాల చారి, ఐఎన్‌టయుసీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. అమర్ బాబు, కార్యదర్శి ఎస్. నాగరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, గూడా ఐలయ్య గౌడ్, సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ, సంఘ సంస్కర్తలు విజిఆర్. నారగోని, సిహెచ్. బాలకృష్ణలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ.. అధిక వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఐఎన్‌టీయుసీ అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తూ నేవుందని, ఆధునిక టెక్నాలజీ యుగంలో కార్మికుల ఉద్యోగాలు, హక్కులు ప్రమాదంలో పడ్డాయని, వీటిని ఎదుర్కోవడానికి నేతలు కార్మిక ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేయాల్సిన అవసరముందన్నారు. డా.ఎస్. వేణుగోపాల చారి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం వల్ల కార్మికుల వేతనాలు, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం పని పరిస్థితులు పూర్తిగా దెబ్బతిన్నాయని, మోడీ ప్రభుత్వం రద్దు చేసిన ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను తిరిగి సాధించుకోవడానికి దేశ వ్యాప్తంగా ఉద్యమాలు బలోపేతం చేయాలనీ కోరారు. అనంత రం డా. అంబటి కృష్ణమూర్తి 61వ పుట్టినరోజు సందర్భంగా ఐఎన్‌టీయుసీ నేతలు కేక్ కట్ చేయించి, శాలువాలు పూలమాలలతో సత్కరించి అంబటి కృష్ణమూర్తికి హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్



నవతెలంగాణ-ముషీరాబాద్

ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న దొంగను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ఆర్కే పురం ప్రాంతానికి చెందిన అమర్‌సింగ్ రాత్రి సమయంలో ఇండ్ల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను దొంగతనం చేస్తున్నాడు. చిక్కడపల్లి అశోక్ నగర్‌లో ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాన్ని దొంగతనానికి గురైందని వాహన యజమాని ఫిర్యాదు చేయగా చిక్కడపల్లి పోలీసులు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ సహాయంతో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్నటువంటి అమర్ సింగ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా ఇండ్ల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను దొంగలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. దొంగను అరెస్టు చేసి దొంగిలించినమూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని నాంపల్లి కోర్టులో హాజరు పరచగా కోర్టు నిందితునికి రిమాండ్ విధించింది. గతంలోనే నిందితునిపై నేరేడ్మెట్, మేడిపల్లి, సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదయ్యాయని తెలిపారు.

కిషన్‌రెడ్డి గెలుపునకు కృషి చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తకు గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి భారీ మెజారిటీతో గెలుపొందిన ఎంపీ కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ గాంధీ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ లోక్ సభ 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అఖండ విజయం సాధించి మూడో సారి భారత ప్రధానిగా ఎన్నికైన నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకొని దేశ వ్యాప్తంగా మళ్లీ ఎన్డీఏ కూటమితో మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. అదే విధం గా సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కిషన్ రెడ్డి మరో సారి భారీ విజయాన్ని కైవసం చేసుకున్న శుభతరుణంలో వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈసారి ఊహించిన దానికంటే భారీ విజయాన్ని సాధించామని ముషీరాబాద్ బీజేపీ ఎంపి డాక్టర్ లక్ష్మణ్ నేతృత్వంలో భారీ గెలుపుని సాధించడం సంతోషకరంగా ఉందన్నారు. తమతో పాటు రెయిపగలు కిషన్ రెడ్డి విజయానికి కృషి చేసిన గాంధినగర్ డివిజన్ బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు బీజేపీకు ఓటు వేసిన ఓటర్లకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలియచేశారు. సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

తండ్రి, కొడుకులు కలిసి కాజేశారు

- రూ.5 లక్షల 30 వేల నగదు సీజ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేరం చేసిన తండ్రి, కొడుకులను నారాయణగూడ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5 లక్షల 30 వేల నగదును సీజ్ చేశారు. ఈ మేరకు బుధవారం నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ యూ.చంద్రశేఖర్ తో కలిసి ఏసీపీ శంకర్ మాట్లాడారు గత నెల 22న రేడియంట్ క్యాష్ మేనేజ్మెంట్ సర్వీస్ డబ్బులు తరలించే వాహనంలో రూ.5 లక్షల 90 వేల నగదు మిస్సింగ్ అయినట్లు శాలి బండా బ్రాంచ్ హెడ్ పిల్లి రామకృష్ణ మూర్తి నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ సంస్థల నుండి డబ్బులను సేకరించి, వారి అకౌంట్ లలో కమిషన్ బేసిక్ పై డిపాజిట్లు చేస్తున్నట్లు తెలిపారు. హిమాయత్ నగర్‌లోని మలబర్ గోల్డ్ షాప్ లో డబ్బులను తీసుకొనేందుకు వారి సంస్థ ఉద్యోగులు పవన్ కుమార్, నిఖిల్‌లు వెళ్లిన సమయంలో వాహనంలో ఉన్న ఈ డబ్బులు దొంగతనానికి గురై నట్లు వెల్లడించారు. డబ్బులు పోయిన తరువాత వాహన డ్రైవర్ మహ్మద్ రహీం పాషా డ్యూటీకి రాకపోవడ ంతో అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవర్ పై నిఘా పెట్టిన నారాయణగూడ పోలీసులు బుధవారం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. హిమాయత్ నగర్‌లో వాహనం నిలిపినప్పుడు అందులో ఉన్న రూ.5 లక్షల 90 వేల నగదును తీసి అతని తండ్రి మహ్మద్ యాకుబ్‌కు అందజేసినట్లు విచారణలో వెల్లడిం చారు. దీంతో డ్రైవర్ మహ్మద్ రహీం పాషా, అతని తండ్రిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.5 లక్షల 30 వేలు నగదు ను సీజ్ చేశారు.ఈ డబ్బుతో ఏదైనా వ్యాపారం చేయాలని ప్లాన్ చేశారని, వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ శంకర్ వెల్లడించారు.

నూతన సాంకేతిక విధానంతో అద్భుతమైన నిర్మాణాలు

- ప్రతి మెటీరియల్ శాస్త్ర సాంకేతిక పరిశోధనా విధానంతో రూపొందించినవే
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వర్ రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజనీరింగ్ రంగంలో వ్యవసాయం మొదలు మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఏరోనాటిక్స్, కెమికల్, కంప్యూటర్, బయోటెక్ తదితర అనేక శాస్త్రాలు వున్నప్ప టికీ, తరతరాలుగా సివిల్ ఇంజనీరింగ్ శాస్త్రాన్ని మాత్రం ఉపయోగిస్తున్నారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. ప్రపంచంలోని గుడులు, గోపురాలు, వంతెనలు, కోటలు ఏవైనా కావచ్చు వాటిని సివిల్ ఇంజనీరింగ్ పద్ధతుల్లోనే నిర్మాణాలు జరిగాయని అభిప్రాయపడ్డారు. భూమిపైన వున్న అన్ని నిర్మాణాలు సివిల్ ఇంజనీరింగ్ టెక్నాలజీతోనే నిర్మించబడ్డాయని తెలిపారు. 'అడ్వాన్సుడ్ కన్స్ట్రక్షన్ మెటీరియల్స్ ఇన్ కాంక్రీట్ టెక్నాలజీ అండ్ ఇట్స్ అప్లికే షన్స్' పై గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో బుధవారం జరిగిన వర్క్‌షాప్‌లో రామేశ్వర్ రావు ప్రధాన వక్తగామాట్లాడారు. నిర్మాణాల్లో ఉపయోగిస్తున్న స్టీల్, సిమెంట్‌తోపాటుగా ఇందులో ఉపయోగిస్తున్న ప్రతి మెటీరియల్ శాస్త్ర సాంకేతిక పరిశోధనా విధానంతో రూపొందించడం వలన అద్భుతమైన నిర్మాణాలకు ఆవిష్కరణలు జరుగుతున్నాయని, సివిల్ నిర్మాణ రంగంలో ఇదొక గొప్ప మైలు రాయని ఆయన అన్నారు. కాంక్రీట్ నిర్మాణాలు ప్రకృతికి విద్రోహంగా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవశ్రీ ఇస్పాత్ లిమిటెడ్ టెక్నికల్ మార్కెటింగ్ హెడ్ రాజీవ్ సింగ్ బిస్త్ మాట్లాడుతూ భారీ కాంక్రీట్ నిర్మాణాల వలన ప్రకృతికి ఎలాంటి హానీ కలగకుండా ఆయా నిర్మాణా లు మరింత ఎక్కువ కాలం నిలబడే లాగా ప్రస్తుత నిర్మాణా లు జరుగుతున్నాయన్నారు. బిల్డింగ్ మెటీరియల్‌లో నూతన శాస్త్ర సాంకేతిక విధానాలు వస్తున్నాయన్నారు. అనంతరం ఎస్.కె. శర్మ ఇంజనీరింగ్ కంపెనీలో పనిచేస్తున్న సి.హెచ్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఒకసారి వాడిన మెటీరియల్ రిసైకిల్ చేసే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ ఫ్యాకల్టీ హెడ్ డాక్టర్ డి. ఆదినారాయణ, సి.హెచ్, తిలక్, ఎల్. శ్వేతతో పాటు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, పలు సంస్థల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు చైర్మెన్‌ను నియమించాలి

- నాయి బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జీ.నవనీత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు చైర్మెన్‌ను, పాలకమండలిని నియమించాలని నాయి బ్రాహ్మ ణ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జీ.నవనీత అన్నారు. బుధవారం కోఠిలోని కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు చైర్మెన్, పాలకమండలం నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులకు వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిల్లో, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న బార్బర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రం లోని వివిధ జిల్లాలలో ఉన్న ఆయా దేవాలయ పాలక మండలిలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తలనీ లాల టెండర్లలో నాయి బ్రాహ్మణులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. వేములవాడ, కొండగట్టు, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులు, మహిళల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నా రు. వేములవాడ, భద్రాచలం, రామప్ప, గద్వాల, కొండ గట్టు, బాసర, ధర్మపురి, కాలేశ్వరం, బాస ర, నల్గొండ చెరువు గట్టు, ములుగు మేడారం సమ్మక్క సారలమ్మ కొత్తగట్టు మహబూబ్‌నగర్ మన్యంకొండ, జనగామ కొమరవెల్లి, లక్ష్మీ నరసింహస్వామి, తదితర దేవాలయాల్లో ఉన్న కళ్యాణ కట్టల్లో ఖాళీగా ఉన్న నాయి బ్రాహ్మణ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆయా దేవాలయాల్లో ధర్మకర్తల మండలి లో సభ్యులుగా నాయి బ్రాహ్మణుల కు అవకాశం కల్పించాల న్నారు. నాయి బ్రాహ్మణ మహిళలకు బ్యూటిషన్‌లో శిక్షణ ఇచ్చి ప్రభుత్వం రుణాలు అందించాలన్నారు. యాదగిరిగుట్ట కళ్యాణకట్టులో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ మహిళల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు. త్వరలోనే మంత్రులను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేస్తామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం జూన్ 06, 2024 www.navatelangana.com

పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా బంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ డివిజన్ - 8, 15 పరిధిలోని లింగంపల్లి, పటాన్ చెరు, ఈఎస్ఐ కమాన్ తదితర ప్రాంతాల్లో ఉన్న 900 ఎంఎం డయా పీఎస్సీ పైపు లైన్‌కు జంక్షన్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు శనివారం ఉదయం 6 గంటల వరకు జరుగనున్నాయి. దాంతో 24 గంటలు ఓ అండ్ ఎం డివిజన్ నెంబర్ 8, 15 పరిధిలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

పటాన్ చెరు, ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, హఫీజ్ పేట్, డోయెన్స్ కాలనీ, ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్, బీహెచ్ఇఎల్ ఫాక్టరీ, టౌన్‌షిప్, హెచ్‌సీయూ, పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్ అవుతుంది. వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని జలమండలి అధికారులు పేర్కొన్నారు.

కత్తితో బెదిరింపులు.. నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కత్తితో బెదిరించి షాపు యజమానులను ఇబ్బందులకు గురిచేసిన పాత నేరస్తున్ని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బుధవారం బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్ కాలనీ బజార్ ఘాట్ ఆసిఫ్ నగర్ మెహదిపట్నంకు చెందిన షేక్ ఉస్మాన్,సైఫ్ బుధవారం వాది హే ముస్తఫా కాలనీ షాహిన్ నగర్‌లో ప్రజలు సంచరించే ప్రదేశంలో కే.జీ.ఎస్ ఫర్నీచర్ షాపు యజమానులను కత్తితో బెదిరించి షటర్లను బందు చేయాలని భయ భ్రాంతులకు గురిచేశాడు. గతంలో ఇతనిపై హైదరాబాద్,రాచకొండ కమిషనరెట్‌లలో వివిధ క్రిమినల్ కేసులు 33 నమోదయ్యాయని, పీడీ చట్టం ప్రకారం2021సంవత్సరంలో ఆసీఫ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు తరలించారు. బెయిల్ పై బయటకు వచ్చిన షేక్ ఉస్మాన్ ప్రజలను భయ భ్రాంతులకు చేయటంతో అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.అతని నుండి ఒక కత్తి, సుజిక్కి స్కూటీని స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సాంకేతిక సమస్య..

మెట్రో సేవలకు అంతరాయం..

- మియాపూర్-ఎల్బీనగర్ రూట్లో నిలిచిన రైళ్ల రాకపోకలు
- 'ఎర్రమంజిల్'లో సడన్‌గా ట్రైన్ ఆగిపోవడంతో ప్రయాణికుల ఉక్కిరిబిక్కిరి
- ఎమర్జెన్సీ డోర్ నుంచి ప్యాసింజర్స్‌ను బయటకు పంపిన ట్రైన్ పైలెట్
- భారీ వర్షంతో మెట్రోను ఆశ్రయించిన ప్రయాణికులకు కొద్దిసేపు తిప్పలు..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

సాంకేతిక కారణాలతో హైదరాబాద్ మెట్రో రైళ్ల రాకపోకలకు బుధవారం సాయంత్రం అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం, ప్రయాణికుల రద్దీ కారణంగా మియాపూర్- ఎల్బీనగర్ మార్గంలో రైళ్లు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. సాంకేతిక కారణాలతో పంజాగుట్ట, ఎర్రమంజిల్ స్టేషన్‌లో కొద్దిసేపు రైళ్లను నిలిపివేసినట్టు ట్రైన్ పైలెట్లు తెలిపారు. సడన్‌గా మెట్రో రైళ్లు ఆగిపోవడంతో ఉక్కపోత భరించలేక ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరియ్యారు. అంతేగాకుండా ఎర్రమంజిల్ స్టేషన్ వద్ద రైలు తలుపులు తెరుచుకోకపోవడంతో పలువురు ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ తెరిచి బయటికి వచ్చారు. భారీ వర్షం, రహదారిలో ట్రాఫిక్ కారణంగా పెద్ద సంఖ్య లో ప్రయాణికులు మెట్రో రైళ్లను ఆశ్రయించడంతో హుటా హుటిన ఆ రూట్లో రైళ్ల ఫ్రీక్వెన్సీని అధికారులు పెంచారు. నిమిషానికి రెండు రైళ్లు రాకపోకలు సాగించాయి. ఈ కారణంగా ఓ రైలులో తలెత్తిన సాంకేతిక సమస్యతో మిగతా రైళ్లన్నీ నెమ్మదిగా కదిలాయి. ఒక్కో స్టేషన్‌లో 5 నుంచి 10 నిమిషాలు ఆపేయడంతో ప్యాసింజర్స్ ఇబ్బందులు పడ్డారు.

ఎగ్జిట్ మిషన్ల మొరాయింపు..!

మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షం కారణంగా మెట్రో రైళ్లు, స్టేషన్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడాయి. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో ఎగ్జిట్ మిషన్లు మొరాయించాయి. దీంతో ప్రయాణికులు బయటకు వెళ్లేందుకు మార్గం లేనందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బయటకి వెళ్లేందుకు తీవ్ర జాప్యంతో కొంత మంది ప్రయాణికులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అయితే మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్యను పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మెట్రో రైలు అధికారులు తెలిపారు. వాస్తవానికి నగరంలో భారీ వర్షంతో రోడ్లపైకి నీరు చాలా ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు చాలా నెమ్మదిగా సాగాయి. మెట్రోలో వెళితే త్వరగా వెళ్లొచ్చని భావించిన ప్రయాణికులకి సాంకేతిక సమస్యలతో మెట్రో సర్వీసులు నిలిచిపోవడం సమస్యగా మారింది.

ఇన్‌కమింగ్ ట్రాన్స్‌కో ఫీడర్ ట్రిపింగ్‌తో..

దీనిపై ఎల్అండ్‌టీ మెట్రో రైల్ లిమిటెడ్ అధికారులు స్పందించారు. ఎంజీబీఎస్‌లో ఇన్‌కమింగ్ ట్రాన్స్‌కో ఫీడర్ ట్రిపింగ్ కారణంగా హైదరాబాద్ మెట్రో రైల్ సేవలకు కొద్దిసేపు ప్రభావితమయ్యాయని, మియాపూర్‌లో ప్రత్యామ్నాయ ఫీడర్‌ను అనుసంధానం చేయడంతో ఏడు నిమిషాల్లో సమస్య పరిష్కరించినట్టు సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం మెట్రో సేవలు ప్రారంభమయ్యాయని, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని ఎల్అండ్‌టీ మెట్రో అధికారులు ప్రకటించారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే..

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూనిఫాం, బుక్స్, టై, బెల్టు అమ్మొద్దని డీఈవో ఆదేశాలు జారీ చేయ డాన్ని స్వాగతిస్తున్నామని ఎస్ఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. ఇది ప్రకటనకే పరిమితం కాకుండా ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో దోపిడీని అరికట్టడానికి పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. డీఈఓ ఆదేశాలను అన్ని ప్రయివేటు, కార్పొరేట్, సీబీఎస్సీ విద్యాసంస్థల్లో అమలయ్యేలా చూడా లని కోరారు. పేపర్ ప్రకటన వరకే పరిమితం కాకుండా అన్ని విద్యాసంస్థల్లో కట్టడి చేయడానికి విద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇప్పటికే పలు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు విపరీతంగా బుక్స్ యూని ఫామ్, టై, బెల్టు వచ్చినట్టు తెలిపారు. వెంటనే విద్యా ధికారులు వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల ఆదేశాలను కొన్ని విద్యాసంస్థలు లెక్కచేయడం లేదని, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం కోసం పోరాటం రూపొందిస్తామని హెచ్చరించారు.

మహిళపై కత్తితో యువకుడు దాడి...

నవతెలంగాణ-దుండిగల్





మహిళపై కత్తితో ఓ యువకుడు దాడి చేసిన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రస్తుతం మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ చింతల్ సుదర్శన్ రెడ్డి నగర్ ఎల్లమ్మ టెంపుల్ వద్ద మనీష్ బటి డ్రైవర్‌గా పనిచేస్తూ భార్య నిషా బటితో కలిసి నివసిస్తున్నాడు. ఆమె గండి మైసమ్మ లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్దగల హంసిని రెడ్డి బాయ్స్ హాస్టల్‌లో వంట పనిచేసేది. జిశాన్ ఖాన్ అనే యువకుడు కూడా అదే హాస్టల్‌లో పనిచేసి మానేశాడు. దాంతో నిషా బటికి, జిశాన్ ఖాన్‌కు పరిచయం ఉంది. ఇదిలా ఉండగా జిశాన్ ఖాన్ అక్కడ డ్యూటీ మానేశక ఆ హాస్టల్ కు ఎదురుగా ఉన్న మరో హాస్టల్ 3డీ డీలక్స్ హాస్టల్‌లో పని చేస్తున్నాడు. ఇటీవల జిశాన్ ఖాన్ గండి మైసమ్మ లో ప్రమాదానికి గురి కావడంతో అక్కడే ఉన్న నిషా పాత పరిచయంతో అతనిని మల్లారెడ్డి హాస్పిటల్ కు తీసుకువెళ్లి అడ్మిట్ చేసింది.

ఇదిలా ఉండగా బుధవారం నిషా హాస్టల్ విధులకు ఉదయం 6 గంటలకు వెళ్లింది. అయితే ఉదయం10 గంటలకు హాస్టల్ యజమాని సుధా .. నిషా భర్తకు ఫోన్ చేసి తమ హాస్టల్ ఎదురుగా ఉన్న త్రీడీ హాస్టల్‌లో జిశాన్ ఖాన్ తన గదిలో నిషా కత్తితో పొడిచారని చెప్పారు. వెంటనే భర్త అక్కడకు చేరుకోగా భార్య కత్తిపోట్లతో రక్తపు మడుగులో ఉంది. వెంటనే ఆమెను మల్లారెడ్డి హాస్పిటల్‌కు, అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కత్తితో పొడిచిన స్థలంలో నిషాకు చెందిన వీడియోస్, ఫోటోలు ఉన్నాయి. వాటి ఆధారంగా ఆమెను బెదిరించినట్టు, ఆమెతో గొడవ పడి కడుపులో పొడిచినట్టు తెలుస్తోంది. తన భార్యను చంప బోయిన నిందితుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



మన్నూమ్ యాజమాన్యం మొండివైఖరి నశించాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్.
- సెంట్రింగ్ కార్మికులకు మద్దతుగా ఆందోళన.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మన్నూమ్ యాజమాన్యం మొండి వైఖరి నశించాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు మన్నూమ్ నిర్మాణం ఎదురుగా ఆందోళన చేపట్టారు. వారికి మద్దతుగా ఆయన ఆందోళనలో బైఠాయించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులరామరం డివిజన్ పరికిచెరువు ఆనుకొని ఉన్న కొద్ది స్థలం ఎఫ్.టి.ఎల్.లో అక్రమంగా నిర్మాణం సాగించారని ఆరోపించారు. నిర్మాణం చేసిన సెంట్రింగ్ వారికి డబ్బులు ఇవ్వకుండా తిరిగి ఇవ్వాలని, దౌర్జన్యం చెయ్యడం అన్యాయమని వెంటనే వారికి రావాల్సిన బకాయిల చెల్లించాలన్నారు. కార్మికుల పట్ల వివక్ష చూపడం సరికాదని వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కోశాధికారి సదానంద్, భవన నిర్మాణ నాయకులు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో దంచికొట్టిన వాన

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం సుమారు గంట పాటు భారీ వర్షం కురిసింది. దాంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోయి ట్రాఫిక్ భారీగా స్తంభించింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
12
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

ఓయూలో పర్యావరణ దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కాలేజీ తెలుగు విభాగం మాజీ హెడ్ ప్రొ. ఖాసీం, ప్రొ. డాక్టర్ సూర్యా డనుంజయ్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమ రథసారథి లైబ్రరీ బుక్ కీపర్ ఇస్లావత్ వెంకన్న, శ్రీను నాయక్,అనీష్ నాయక్, లాలు ప్రసాద్, పీహెచ్డీ స్కాలర్ బాలసుబ్రమణ్యం, సైదులు, రవి, రవితేజ, రమేష్, ధర్మ భాస్కర్, సుధాకర్, ఇస్వర నాయక్, వైష్ణవి, కోటి పాల్గొన్నారు.

గుంతలమయమైన రోడ్డు బాగు చేయరా..

- చెట్టుకొమ్మలు విరిగినా పట్టించుకోరా..





నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్‌లోని వెస్లీ కాలేజీ వద్ద గుంతలమైన రోడ్డు బాగు చేయరా అని, చెట్టుకొమ్మలు విరిగి పడుతున్నా అధికారులు పట్టించుకోరా అంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ రోజూ ఈ రోడ్డు నుండి రావాలంటే భయం గుప్పెట్లో రావాల్సి వస్తున్నదని, వర్షం పడితే చెట్టు కింద నిలుచుందాం అంటే చెట్టుకొమ్మలు విరిగిపడితే ఎలా అంటూ భయపడుతూ కాలేజీకి వస్తున్నామని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డును బాగు చేయాలని వారు కోరుతున్నారు.

ఓయూ టెక్నాలజీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం.



నవతెలంగాణ-ఓయూ

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొ. చింత సాయిలు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రొ. చింత సాయిలు మాట్లాడుతూ మనం తినే తిండి, పీల్చే గాలి, తాగే నీరు కాలుష్యం అవుతున్నదన్నారు. వీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ భూమి పై ఉన్న జీవ వైవిధ్యంను కాపాడుకోవాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ చేయాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే అందరూ కలిసి కళాశాల ఆవరణను క్లీన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వండి.. ఓయు బోదనేతర ఉద్యోగులు

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఉద్యోగులకు జాప్యం లేకుండా వెంటనే మే నెల వేతనాలు ఇవ్వాలని ఓయూ మూడు బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కోరారు.

బుధవారం వారి ఆధ్వర్యంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీసీతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. రిజిస్ట్రార్ వెంటనే వీసీ దానకిషోర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా.. వీసీ వ్యక్తిగతంగా ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ రామ కృష్ణారావుతో మాట్లాడారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ సాయంత్రంలోగా వేతనాలు చెల్లించేవిధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఉద్యోగులు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు..



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డీఏ వరసగా మూడోసారి, రాష్ట్రంలో బీజేపీ 8 స్థానాలు గెలవడంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ వెంకటగిరి క్రాస్ రోడ్‌లో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పులి రామ్, బరిగేల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, రాజేశ్వర్ సింగ్, రాజేందర్ గుప్తా, బండి రాజేందర్, నగ్నూరు సందీప్, అఖిం భాయ్, కొండా శ్రీనివాస్, కొండ నాగార్జున, పొన్నాల శ్రీనివాస్, కరుణ శ్రీ, రజనీరాయ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇండియా ఆర్ట్ ఫెస్టివల్..



నవతెలంగాణ-బంజారాహిల్స్

కళా ప్రియులైన హైదరాబాద్ వాసులను అలరించేలా జూన్ 7 శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు రాజేంద్ర పాటిల్, హైదరాబాద్ నగర అధ్యక్షుడు ఎంపీ రమణ రెడ్డి,దివ్య రెడ్డిలు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు ఫెస్టివల్‌కు సంబంధించిన బ్రోచర్‌ను వారు విడుదల చేసి మాట్లాడారు. ప్రతి యేటా ముంబై, బెంగళూరు నగరాలలో నిర్వహించే ఈ ఫెస్టివల్ మొదటి సారి హైదరాబాద్ రెతిబౌలిలోని కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో దేశ వ్యాప్తంగా 250 మంది కళాకారులు, 30ఆర్ట్ గ్యాలరీలు, 3500 కళాఖండాలతో కళాప్రియులను అలరించేలా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఒకే చోట ప్రముఖ కళాకారులు వేసిన చిత్రాలు, కళాకృతులు లభిస్తాయని, కళా ప్రేమికులకు ఇదొక సువర్ణ అవకాశం అన్నారు. వాటితో పాటు వివిధ రకాల ఫ్యూజన్ షోలు, సంగీత కచేరిలు, లైవ్ పెయింటింగ్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించేందుకు బుక్ మై షో వంటి సైట్ లలో టికెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఏఐసీసీ సభ్యులు గౌరీశంకర్



నవతెలంగాణ-బేగంపేట్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహేష్‌తో కలిసి ఏఐసీసీ సభ్యులు కఠారి గౌరిశంకర్ బుధవారం కలిశారు. పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ 8 సీట్లు సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

నగరంలో భారీ వర్షం













ఎన్‌సీసీ క్యాడేట్స్ క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలి

- లెఫ్టినెంట్ కల్నల్ శరత్





నవతెలంగాణ-ఓయూ

ఎన్‌సీసీ క్యాడేట్లు అన్ని రంగాల్లో క్రమశిక్షణతో ముందుకు దూసుకుపోవాలని లెఫ్టినెంట్ కల్నల్ శరత్ సూచించారు. సైఫాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో గత పది రోజుల నుంచి జరుగుతున్న ఎన్‌సీసీ వార్షిక శిక్షణా శిబిరం-వీ (ఏటీసీ-టీఎస్‌సీ) ముగింపు ఉత్సవాలు బుధశారం నిర్వహించారు. 3వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసరు లెఫ్టినెంట్ కల్నల్ శరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 3వ, తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శరత్, ప్రిన్సిపాల్ ప్రొ. లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. పది రోజుల పాటు క్యాడేట్లకు వివిధ అంశాలైన ఫైరింగ్, శారీరక-మానసిక దఢత్వం, ఆయుధ శిక్షణ, మాప్ రీడింగ్,డ్రిల్, మహిళా స్వయం రక్షణ తదితర అంశాల్లో శిక్షణ పొందిన క్యాడెట్లను అభినందించారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన క్యాడేట్లకు బహుమతులు అందించారు. ఎన్‌సీసీ యూనిఫాం ధరించిన విద్యార్థులు భాధ్యత కలిగిన భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు. క్యాంపునకు సంబంధించిన ఏర్పాట్లు చేసిన ఎన్‌సీసీ అధికారి డాక్టర్ పల్లాటి నరేష్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో అసిస్టంట్ రిజిస్ట్రార్ బాలకష్ణ, డాక్టర్ స్రవంతి ఎన్సీసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

స్పీకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బుధవారం నీరుడు కష్ణ కలిసి దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు చెప్పారు. నీరుడు కష్ణ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ వార్డ్ మెంబర్ స్థాయి నుండి ఎంపీపీ, ఎమ్మెల్యే, మంత్రి పదవులు చేపట్టి ఈరోజు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆయన ఎంతోమందికి ఆదర్శప్రాయులు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంభలా రమేష్, డీఎస్ఎస్ నాయకులు ఎండీ. రజాక్, సతీష్, ప్రసాద్, కర్రే కనకయ్య బాసం, అంజయ్య, గౌస్ , ఇస్మైల్, రంజాన్, బింగి లక్ష్మి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి



నవతెలంగాణ-బంజారాహిల్స్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి రీజనల్ సీఈఓ కేటీ దేవానంద్ అన్నారు. బుధవారం కేఎల్ఎన్ యాదవ్ పార్క్‌లో అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సిబ్బంది, కేఎల్ఎన్ యాదవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ వారు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సహకారంతో మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్క్ సంరక్షణకు పాటు పడుతున్న పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్‌ను హాస్పిటల్ సిబ్బంది ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేటీ దేవానంద్ మాట్లాడుతూ నానాటికీ పెరిగిపోతున్న పట్టణ కాలుష్యాన్ని తగ్గించాలంటే మొక్కలను పెంచడమే సరైన పరిష్కారమన్నారు. అంతే గాకుండా నాటిన మొక్కలను సరైన రీతిలో సంరక్షించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అప్పుడే నాటిన మొక్కలు వక్షాలుగా మారి ఫలాలను అందించే స్థాయికి చేరుతాయని చెప్పారు. ఈ విషయంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న కషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో వారు చేస్తున్న పనులకు ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిమద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆస్టర్ డీఎం హెల్త్ కేర్‌తో పాటూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ బిజినెస్ హెడ్ రవి కుమార్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మునిగిపోయిన శ్రీకష్ణ నగర్ పూర్ణ టిఫిన్ సెంటర్ రోడ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకష్ణ నగర్‌లో బుధవారం కురిసిన భారీ వర్షానికి పూర్ణ టిఫిన్ సెంటర్ రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. మురికి కాలువలు కబ్జా చేసి ఇల్లు కట్టడం వల్ల గత 30 సంవత్సరాలుగా శ్రీకష్ణ నగర్ లో కొద్దిపాటి వర్షానికి డ్రయినేజీ మ్యాన్ హోల్స్ తెరిచి వర్షపు నీరు మొత్తం రోడ్డు పైనుండే పంపుతారని పలువురు చెబుతున్నారు. శ్రీకష్ణనగర్ పూర్తిగా దిగువ ప్రాంతంలో ఉన్నందున జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10, వెంకటగిరి, ఐలం కాలనీ ఎగువ ప్రాంతం అయినందున, ఆ నీరు మొత్తం శ్రీకష్ణ నగర్ రోడ్డు నుంచి యూసుఫ్ గూడా ప్రధాన రోడ్డుపై పారుతూ వెళ్ళాలి. అక్కడ నివసిస్తున్న వాళ్లకు ఈ వర్షపు బాధలు అలవాటైపోయింది. వర్షం తగ్గినా కూడా, డ్రయినేజీ నీరు మొత్తం వెళ్లే వరకు వారు ఇండ్ల నుండి బయటకు రాలేరు, బయటకు వెళ్లినవారు ఇండ్లలోకి చేరలేరు. ఎంతమంది నాయకులు వచ్చినా వర్షపు నీరు, డ్రయినేజీ నీరు సులువుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

గంట వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్





నవతెలంగాణ-బంజారాహిల్స్

నగరంలో బుధవారం కురిసిన వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఒక గంట వర్షానికి దాదాపు మూడు నుంచి నాలుగు గంటలు ట్రాఫిక్‌లో వాహనదారులు చిక్కుకు న్నారు. జీహెచ్ఎంసీ, పోలీసు సిబ్బంది శ్రమించి సాధా రణ స్థితికి తీసుకువచ్చారు. ఒకవైపు మురికి నీరు రహదారులపై విస్తతంగా ప్రవహించడం, మ్యాన్‌హోల్‌లు తెరిచి పెట్టడంతో ప్రమాదం ఎప్పుడు పొంచి ఉంటుందా అని తెలియని అయోమయ స్థితిలో వాహనదారులు ప్రయాణిం చారు. ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహన చోదకులు ఐదు ఆరు కిలోమీటర్ల కి రెండు నుంచి మూడు గంటలు ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది. భారీ ఈదురు గాలులకు నేలకొరిగిన వక్షాలు,కరెంటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు ప్రజలకు సకాలంలో స్పందించి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నారు. లోత ట్టు ప్రాంతాలైన ఫిలింనగర్ 18 బస్తీల్లో ఏడు బస్తీలు, బంజారా హిల్స్ డివిజన్‌లో ఉదయ నగర్,సింగాడకుంట,శ్రీరామ్ నగర్ ఖాజా నగర్ బాలానగర్,వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని దోబీ ఘాట్,జహీర్‌నగర్, దేవరకొండ బస్తి, ప్రతాప్ నగర్, సోమాజిగూడ ఖైరతాబాద్ డివిజన్లలో బీఎస్, ఎమ్మెస్ మక్త, హరి గెట్, ఎల్లారెడ్డికూడా తదితర ప్రాంతాలు భారీ వర్షానికి ప్రవాహం అయ్యాయి.

'కాలుష్యం నుంచి భూమండలాన్ని కాపాడుకుందాం'

- సినీ గేయ రచయిత డాక్టర్ వెనిగళ్ళ రాంబాబు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కాలుష్యం నుంచి భూమండలాన్ని కాపాడుకుందామని సినీ గేయ రచయిత డాక్టర్ వెనిగళ్ళ రాంబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా బుధవారం ఉదయం కష్ణకాంత్ పార్క్ మెయిన్ గేటు వద్ద జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మన భారతీయ వారసత్వంలోనే పర్యావరణ పరిరక్షణ దాగి ఉందని, సకల జాతులను పరిరక్షిస్తూ ప్రకతికి హాని చేయకుండా మన పూర్వీకులు సహజ సంపదలను భావి తరాలకు అందజేశారని తెలిపారు. వాటిని కాపాడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆధునిక మానవుడు పెట్టుబడి పేరు తోటి లాభాపేక్షతో పకతికి విరుద్ధమైన కార్యక్రమాలు చేస్తూ మానవజాతి మనుగడకే ప్రమాదాన్ని కొనితెస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికే అనేక జీవజాతులు అంతరించాయని, అధిక ఉష్ణోగ్రతకు కారణమైన పర్యావరణ కాలుష్యాన్ని నివారించలేని పక్షంలో , భూతాపంతో భూమండలంతో పాటు మానవాళి మనుగడకే ముప్పు ఏర్పడవచ్చు అని, విచక్షణారహితంగా ఆడవుల నరకివేత, అక్రమ గనుల త్రవ్వకాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మితిమీరిన ప్రయివేటు వాహనాలు, ప్లాస్టిక్ పదార్థాలు వాడకాల ఫలితంగా భూమి, గాలి, నీరు పర్యావరణ కలుషితం అవుతుందన్నారు. భావి తరాలకు ఈ భూమండలాన్ని భద్రంగా బహుమతిగా అందించాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. హైదరాబాద్ ఫార్మా ఇండస్ట్రీ వ్యవస్థాపకులు వి.రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రీన్ హౌస్ గ్యాసెస్(కర్బన్)విష వాయువులతో పర్యావరణ కాలుష్యం, అధిక ఉష్ణోగ్రత కారణంగా ఏర్పడే భూతాపంతో(గ్లోబల్ వార్మింగ్) దవాల వద్ద మంచు పర్వతాలు కరిగి, సముద్ర మట్టాలు పెరిగి కొన్ని దీవులు మునిగిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఓజోన్ పొర క్షీణించి చర్మ వ్యాధులు, క్యాన్సర్ పెరుగుతున్నాయని తెలిపారు. కాలుష్యంతో అతివష్టి, అనావష్టి ఫలితంగా ఉపద్రవాలు సంభవిస్తున్నాయని, అంటువ్యాధులు విష జ్వరాలు ప్రబలుతున్నాయి అని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రావు మాట్లాడుతజూ విద్యార్థి యువత ఉద్యోగ ఉపాధ్యాయ, మధ్య తరగతి మేధావులంతా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వామ్య కావాలి అని కోరారు. కష్ణ కాంత్ పార్క్ వాకర్ అసోసియేషన్ సభ్యులు, అడ్వకేట్ రాజేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులు వాడకాన్ని తగ్గించి, దానికి బదులుగా గుడ్డ సంచులు, జ్యూట్ సంచులని వాడి భూమి, నీటి వనరులు కాలుష్యం కాకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రవీంద్రబాబు, జిల్లా కమిటీ సభ్యులు కె.సూర్య నారాయణ, సాయి, జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ జోన్ కమిటీ సభ్యులు పోసాని సుబ్బారావు , పి .పాపారావు, సిహెచ్.మురళి, బి.సంతోష్ కుమార్, ఎస్.జితిన్ ప్రసాద్, ఆర్.అశోక్, ఎం.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు ఇష్టపడేలా..



స్కూళ్లు ప్రారంభం కానున్నాయి... ఉదయమే పిల్లలకు లంచ్ బాక్స్‌లను సిద్ధం చేసే పనిలో అమ్మలు బిజీ అయిపోతారు. ఇక ఆఫీసులకు వెళ్లే వారికైతే హడావుడి చెప్పనక్కరలేదు. పిల్లలకు రుచితోపాటు ఆరోగ్యకరమైన ఆహారం ఏది వండాలా అని గందరగోళ పడుతుంటారు. పిల్లలకు ఇష్టం లేని ఫుడ్ పెట్టినా బాక్సులు వెనక్కి తెచ్చేస్తుంటారు. బ్రకోలీ, ఎగ్, క్యాప్సికం, పాలకూర వంటివి పిల్లల ఆరోగ్యాన్ని పెంచుతాయి. ఇలాంటి వాటితో వారికి రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యంతోపాటు తొందరగా రెడీ అయ్యే వంటలు మీ కోసం...



బ్రకోలి రైస్

కావలసిన పదార్థాలు : బ్రకోలి ముక్కలు - ఒక కప్పు, వండిన అన్నం - రెండు కప్పులు, పచ్చిమిర్చి - రెండు, జీలకర్ర - అర స్పూను, అల్లం వెల్లుల్లి పేస్ట్ - అర స్పూను, గరం మసాలా - పావు స్పూను, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, పుదీనా తరుగు - రెండు స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - సరిపడినంత, పసుపు - పావు స్పూను


తయారీ విధానం : అన్నాన్ని వండుకొని ఒక ప్లేట్లో ఆరబెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల అన్నం పొడిపొడిగా ఉంటుంది. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనెలో జీలకర్ర, అల్లం వెల్లుల్లి పేస్టు, పచ్చిమిర్చి తరుగు వేసి వేయించుకోవాలి. అందులోనే బ్రోకోలీ ముక్కలను వేసి వేయించాలి. గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు, కొత్తిమీర తరుగు, పుదీనా తరుగు వేసి బాగా కలుపుకోవాలి. పైన మూత పెడితే మంట చిన్నగా పెట్టాలి. ఇలా చేయడం వల్ల బ్రకోలీ పచ్చిదనం లేకుండా ఉడుకుతుంది. తర్వాత ముందుగా వండి పెట్టుకున్న అన్నాన్ని అందులో వేసి పొడిపొడిగా వచ్చేలా కలుపుకోవాలి. తర్వాత స్టవ్ కట్టేయాలి. పైన కాస్త కొత్తిమీరను తరుగును చల్లుకోవాలి. అంతే బ్రోకోలి రైస్ రెడీ అయినట్టే. ఇది చాలా టేస్టీగా ఉంటుంది, తినే కొద్దీ తినాలనిపిస్తుంది. పిల్లలు కూడా ఎంతో ఇష్టంగా తింటారు.



పాలకూర రైస్

కావలసిన పదార్థాలు : బాస్మతి బియ్యం - రెండు కప్పులు, పాలకూర - రెండు కట్టలు, నీళ్లు - సరిపడినన్ని కొబ్బరి పాలు - ఒక కప్పు, క్యారెట్ - ఒకటి, పచ్చి బఠానీలు - పావు కప్పు, పచ్చిమిర్చి - మూడు, అల్లం వెల్లుల్లి పేస్టు - అర స్పూను, కరివేపాకు - గుప్పెడు, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, పుదీనా తరుగు - రెండు స్పూన్లు, యాలకులు - రెండు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - రెండు స్పూన్లు,

తయారీ విధానం : స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. అందులో పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్, యాలకులు, కరివేపాకు వేసి బాగా వేయించాలి. తర్వాత పాలకూరను సన్నగా తరిగి అందులో వేసి వేయించాలి. పాలకూరలోని నీళ్లు అంతా దిగి... ఆ నీరు ఇంకిపోయి పొడిపొడిగా అయ్యేవరకు వేయించాలి. అందులో క్యారెట్ ముక్కలను వేసి వేయించాలి. అలాగే ఉడికించిన బఠానీలు, కొత్తిమీర, పుదీనా తరుగు కూడా వేసి కలపాలి. ఇవి వేగిన తర్వాత కొబ్బరి పాలను వేసి బాగా కలపాలి. ఒక కప్పు కొబ్బరి పాలు వేసాం కాబట్టి మరో కప్పు నీళ్లను వేసి మరిగించాలి. రుచికి సరిపడా ఉప్పును కూడా వేయాలి. చిన్న మంటపై ఈ మిశ్రమాన్ని ఉడికించాలి. నీళ్లు మరుగుతున్నప్పుడు బియ్యాన్ని కడిగి అందులో వేయాలి. మూత పెట్టి పావుగంట సేపు వదిలేయాలి. తర్వాత స్టవ్ కట్టేయాలి. అంతే పాలకూర రైస్ సిద్ధం.



క్యాప్సికం, ఆలూ రైస్..

కావాల్సిన పదార్థాలు: రెండు స్పూన్ల నెయ్యి, అర స్పూను జీలకర్ర, చిన్న దాల్చిన చెక్క ముక్క, ఒక బిర్యానీ ఆకు, కరివేపాకు కొద్దిగా, చిటికెడు ఇంగువ, ఒక ఉల్లిగడ్డ, రెండు టమాటాలు, పుదీనా కొద్దిగా, రెండు బంగాళదుంపలు, నాలుగు క్యాప్సికం (చిన్న సైజు), రెండు స్పూన్ల బటానీలు, పావు స్పూను పసుపు, రెండు స్పూన్ల పెరుగు, కొద్దిగా నిమ్మరసం, కొద్దిగా కొత్తిమీర.

తయారీ విధానం: కుక్కర్‌లో రెండు చెంచాల నెయ్యి వేసుకుని వేడిచేయాలి. తర్వాత జీలకర్ర, దాల్చిన చెక్క, బిర్యానీ ఆకు, కరివేపాకు, ఇంగువ వేసి వేగనివ్వాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు వేసుకుని వేయించుకోవాలి. తర్వాత టమాటా ముక్కలు, పుదీనా వేసుకుని మెత్తబడేదాకా వేగనివ్వాలి. అందులో బంగాళదుంప ముక్కలు, క్యాప్సికం ముక్కలు, బటానీ, పసుపు, ఉప్పు వేసుకొని.. మూత పెట్టి మగ్గనివ్వాలి. అందులో ఒక చెంచా గరం మసాలా వేసుకోవాలి. పెరుగు కూడా వేసుకుని కలుపుతూ నూనె తేలేదాకా వేయించుకోవాలి. అందులోనే రెండు కప్పుల నీళ్లు పోసుకోవాలి. నీళ్లు మరిగేటప్పుడు బియ్యం, నిమ్మరసం, కొత్తిమీర వేసుకుని కలుపుకోవాలి. ఇప్పుడు కుక్కర్ మూత పెట్టుకుని రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించుకోవాలి.



ఎగ్ రైస్

కావలసిన పదార్థాలు : బియ్యం - ఒక కప్పు, గుడ్లు - నాలుగు, ఉల్లిగడ్డ - ఒకటి, పచ్చిమిర్చి - ఒకటి కారం - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడ, కొత్తిమీర తరుగు - ఒక స్పూను, జీలకర్ర - అర స్పూను, నూనె నాలుగు స్పూన్లు, పసుపు - కొద్దిగా.

తయారీ విధానం : ముందుగా అన్నంలో కాస్త ఉప్పు వేసి పొడిపొడిగా వండుకోవాలి. ఇప్పుడు ఎగ్ రైస్ తయారీకి స్టవ్ ఆన్ చేసి ఒక బాణలిలో నూనె వేడి చేసి జీలకర్ర వేయాలి. జీలకర్ర వేగాక...

ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసుకోవాలి. వేగిన తర్వాత కొద్దిగా పసుపు వేసుకోవాలి. ఉల్లిపాయ కొద్దిగా గోధుమ రంగులో మారే వరకు వేయించాలి. అప్పుడే రెసిపీ రుచికరంగా వస్తుంది.

ఇప్పుడు అందులో గుడ్లు పగలగొట్టి, అవి పూర్తిగా విరిగిపోకుండా కలుపుతూ ఉండండి.

తర్వాత కొద్దిగా ఉప్పు వేసి కలపాలి.గుడ్లు ఫ్రై కాగానే ఉడకబెట్టిన రైస్ ను కొద్దికొద్దిగా వేస్తూ కలపాలి. మీ వద్ద స్ప్రింగ్ ఆనియన్ ఉంటే, మీరు దానిని కూడా చల్లుకోవచ్చు.

ఆ తర్వాత రెసిపీలో కారం కూడా చల్లి మళ్లీ బాగా కలపాలి. ఉప్పు సరిపోకపోతే అందులో కొద్దిగా చల్లితే ఎగ్ రైస్ రెడీ. చివరగా కొత్తిమిరతో గార్నీష్ చేసుకుంటే రుచికరమైన ఎగ్ రైస్ రెసిపీ రెడీ అయినట్లే.. పిల్లలు కూడా దీన్ని బాగా ఇష్టంగా తింటారు.

దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే...

దంతాలు ఆరోగ్యంగా ఉండేందుకు చాలా మంది ఉదయం, మధ్యాహ్నం పళ్లు తోముకుంటారు. ఖరీదైన టూత్ పేస్టులు, బ్రష్‌లు వాడుతూ దంతాలను సంరక్షించుకుంటాం కానీ, ఎంతసేపు బ్రష్ చేయడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయో చాలా మందికి తెలియదు. కొంతమంది 30 సెకన్లు, మరికొందరు ఒక నిమిషం పాటు బ్రష్ చేసిన తర్వాత ముఖం కడుక్కుంటారు.

దంతాలు బాగుండాలంటే కనీసం రెండు నిమిషాలు బ్రష్ చేయాలని



నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల దంతాలు, చిగుళ్లలోని ప్రతి భాగం శుభ్రం అవుతుందని అంటున్నారు.

తక్కువ సేపు బ్రష్ చేస్తే సమస్యలు

రెండు నిమిషాల కన్నా తక్కువ బ్రష్ చేయడం వల్ల ఇంటర్‌డెంటల్ స్పేస్‌లలో నివసించే బ్యాక్టీరియాను నాశనం చేయదని అనేక కేస్ స్టడీస్ చూపించాయి. దీంతో వాటి సంఖ్య రోజురోజుకు పెరిగి పెరియాంట్రైటిస్, చిగురువాపు వంటి సమస్యలు వస్తాయి. దానితో పాటు దంత క్షయం ప్రమాదం కూడా పెరుగుతుంది.

ఇలా పళ్లు తోముకోండి

పళ్ళు తోముకునేటప్పుడు సాధారణ విషయాలు గుర్తుంచుకోవాలి. స్టాప్ వాచ్‌లో రెండు నిమిషాలు సెట్ చేయడం ద్వారా ప్రతిరోజూ ఉదయం బ్రష్ చేయడం ప్రారంభించండి. ముందుగా దంతాల బయటి భాగాన్ని బ్రష్ చేయండి. ఈ సమయంలో బ్రష్ పై నుంచి క్రిందికి వెళ్తుంది. ఇలా పళ్లు తోముకోవడం వల్ల దంతాల మధ్య పేరుకున్న ఆహారం, ధూళి, బ్యాక్టీరియా కొట్టుకుపోతాయి.

తర్వాత కింది దంతాల పై భాగాన్ని బాగా బ్రష్ చేయండి. ఇప్పుడు ఎగువ, దిగువ దంతాల లోపలి భాగాన్ని శుభ్రం చేయాలి. చివరగా మనం ఆహారాన్ని బాగా నమలడానికి ఉపయోగించే దంతాల భాగాన్ని బ్రష్ చేయండి. బ్రష్‌ను వృత్తాకారంగా తిప్పండి. ఇలా చేయడం వల్ల దంతాలు బాగా శుభ్రపడతాయి. అలాగే నాలుకను శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. లేదంటే నోటి నుంచి దుర్వాసన వస్తుంది.

బ్రష్ మార్చుకోవాలి

సరైన బ్రష్‌ను ఎంచుకోవడం అవసరం. లేదంటే ఎన్ని నిమిషాలు బ్రష్ చేసినా ప్రయోజనం ఉండదు. దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి బ్రష్‌లను మార్చాలి. ఈ సందర్భంలో మరొక విషయం గుర్తుంచుకోండి. వైరల్ ఫీవర్ తర్వాత బ్రష్ మార్చాలి. ఎందుకంటే మీకు జ్వరం వచ్చినప్పుడు బ్రష్ చేస్తే హానికరమైన వైరస్‌లు ఆక్రమిస్తాయి. కోలుకున్న తర్వాత కూడా మీరు పాత బ్రష్‌తో మీ దంతాలను బ్రష్ చేస్తే తిరిగి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

తరచుగా బ్రష్ చేయడం వల్ల మీ దంతాలు మెరుగుపడతాయని అనుకోకండి. రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడం మర్చిపోవద్దు. ఉదయం ఒకసారి, రాత్రి పడుకునే ముందు ఒకసారి చేయండి. అప్పుడు దంతాల గురించి చింత ఉండదు.

అలాగే రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీళ్లలో కాస్త ఉప్పువేసి పుక్కిలిస్తే చాలా మందిదని నిపుణులు సూచిస్తున్నారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటిపేజీ తరువాయి)

లక్డీకాపూల్, ట్యాంక్‌బండ్, లిబర్టీ, హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, పాతబస్తీ, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, బార్కాస్, వనస్థలిపురం, మెహిదీపట్నంతోపాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరింది. పలుచోట్ల వాహనాలు ఆగిపోయాయి. కాలనీల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది.

నల్లగొండలో పిడుగులు..

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలోని నేరటోనీగూడెం గ్రామానికి చెందిన నీరుటి రైతు సైదయ్య ఎద్దు పిడుగుపాటుకు మృత్యువాతపడింది. నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోనీ పుల్యా తండాలో రమావత్ శ్రీను నాయక్ నాలుగు మేకలు, రామావత్ సక్కునాయక్ ఆరు మేకలు, రమావత్ మాత్ర నాయక్ నాలుగు మేకలు, రామావత్ భీకోజీ నాయక్ మూడు మేకలు, ఊరబాయి తాండకు చెందిన రమావత్ ముని నాయక్ మూడు మేకలను పూల్య తండా సమీపంలోని వరద కాలువలు పక్కన ఏర్పాటు చేసిన కొట్టంలో ఉంచారు. మంగళవారం వారం రాత్రి 10.30 గంటల సమయంలో కొట్టంపై పిడుగు పడటంతో 20 మేకలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి.

నవతెలంగాణ - ఆళ్లపల్లి

కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లిలో పిడుగు పడి ఒ బాలుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మేకల సంతోష్ వేసవి సెలవుల్లో ఆడుకుంటూ మామిడిచెట్టు కిందకి వెళ్లగా అప్పుడే పిడుగు పడింది.

విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నైరుతి పవనాలు వేగంగా విస్తరిస్తున్నాయనీ, ఉత్తర పరిమితి తెలంగాణలోని నారాయణపేట, ఆంధ్రప్రదేశ్‌లో నర్సాపూర్ గుండా వెళ్తున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో కర్నాటక, ఏపీ, తెలంగాణలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశముంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావం వల్ల గురువారం నాడు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. వచ్చే మూడు రోజులు కూడా ఇదే పరిస్థితి ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. రాబోయే 48 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో బుధవారం రాత్రి పది గంటల వరకు 257 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం, రాత్రి సమయాల్లో పలుచోట్ల భారీ వర్షం పడింది. నాంపల్లి, కందికల్‌గేట్, చార్మినార్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, భార్కస్, తదితర ప్రాంతాల్లో 7 సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసింది. నాంపల్లి జోన్‌లోని బేగంబజార్‌లో అత్యధికంగా 8.58 సెంటీమీటర్ల వర్షం(బుధవారం రాత్రి పది గంటల వరకు) పడింది.

ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటుందని తెలిపారు.

రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన విలువలకు ప్రాథమిక నిబద్ధత ఉన్న ఏ రాజకీయ పార్టీనైనా ఇండియా ఫోరంలోకి స్వాగతిస్తామని అన్నారు. మోడీకి, ఆయన రాజకీయ శైలికి వ్యతిరేకంగా ఈ తీర్పు వచ్చిందన్నారు. మోడీ వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని, నైతిక పరాజయాన్ని చవిచూశారన్నారు. కానీ ఆయన ఇప్పటికీ ప్రజల తీర్పును తారుమారు చేయాలనే పట్టుదలతో ఉన్నారని ఖర్గే విమర్శించారు.

సీపీఐ(ఎం) ప్రధాన కార్యాదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ తొలుత తాము ఎన్నికల ఫలితాల ప్రాధాన్యతను విశ్లేషించామని చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై భాగస్వామ్య పార్టీలను సంప్రదించామని చెప్పారు. తమకు చాలా సమయం ఉందని, ఎన్డీయే కూడా తమ ప్రయత్నం చేసుకుంటుందని అన్నారు. బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా ముందుకొస్తే ఏమవుతుందని ఆయన ప్రశ్నించారు.

బీజేపీ, మోడీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. ధనబలం, అధికార బలంతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నించారని, కాని సాధ్యం కాలేదని అన్నారు. కేంద్ర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నేతలపై దాడికి దిగారని, పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేశారని అన్నారు. అయినా ఫలితం దక్కలేదని అన్నారు. రాజకీయ నేతలను ఎలా ఎన్నుకోవాలో యూపీ ప్రజలు చూపించారని సీతారాం ఏచూరి అన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకె స్టాలిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యాదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్, జెఎఎం నేత, జార్ఖండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్, జెఎంఎం నేత కల్పనా సోరెన్, ఆర్జేడి నేత తేజస్వి యాదవ్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, శివసేన నేత సంజయ్ రౌత్, ఆప్ నేత రాఘవ్ చద్దా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, కేరళ కాంగ్రెస్ నేత మణి, ఫార్వర్డ్ బ్లాక్ నేత దేవరాజన్ తదితరులు హాజరయ్యారు.

నీట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన బీసీ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఏడాది 171 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా, వారిలో 135 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 14 మంది విద్యార్థులు 400లకు పైగా మార్కులు సాధించారు. చందు, వినీత్‌రెడ్డి. కె.రమేష్, ఎం.లక్ష్మణ్, టి.పవన్, ఎం.మానస, బి.రిషిత, బి.నాగలక్ష్మి, పి.సుస్మిత, బి.హర్షిత, బి.అనుష, ఎం.స్ఫూర్తి ఎంబీబీఎస్‌కు అర్హత సాధించారు.

మరో 25మంది విద్యార్థులు బీడీఎస్ కోర్సుకు క్వాలీఫై అయ్యారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

మోడీ పేరు ఏకగ్రీవం

న్యూఢిల్లీ : కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ నేతగా నరేంద్ర మోడీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఎన్డీఏ కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీశ్‌కుమార్ అందజేశారు. సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు ఎన్. చంద్రబాబు నాయుడు (టీడీపీ), పవన్ కళ్యాణ్ (జనసేన), నితీశ్‌కుమార్ (జేడీయూ), ఏక్‌నాథ్ షిండే (శివసేన), కుమార స్వామి (జేడీఎస్), చిరాగ్ పాశ్వాన్ (ఎల్ జేపీ), జయంత్ చౌదరి (ఆర్ఎల్డీ), అనుప్రియ పటేల్ (అప్నాదళ్), మాంఝే (హెచ్ఎఎం), ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ అజిత్ పవర్) తదితరులు పాల్గొన్నారు.

మోడీకి చంద్రబాబు, ఇతర నేతల అభినందనలు

ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం సాధించిన ప్రగతికి ఎన్డీఏ నేతలందరూ అభినందనలు తెలిపారు. దేశ నిర్మాణంలో ప్రధాని మోడీ కృషిని వారు ప్రశంసించారు. వికసిత్ భారత్‌పై ప్రధాని మోడీకి స్పష్టమైన విజన్ ఉందని ఎన్డీఏ భాగస్వాములు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం గర్వించేలా చేయడంలో ప్రధాని మోడీ పాత్రను కొనియాడారు. పేదరిక నిర్మూలనకు



ప్రధాని మోడీ చేస్తున్న కృషిని ఎన్డీఏ నేతలు అభినందించారు. మంచి పనిని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. భారత్‌లో వరుసగా మూడో ప్రభుత్వానికి ఇది చారిత్రాత్మకమైన ఆదేశం అని ప్రధాని మోడీ అన్నారు.

17వ లోక్‌సభను రద్దు చేసిన రాష్ట్రపతి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫార్సు చేసింది. ఆ వెంటనే మోడీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలతో రాష్ట్రపతిని నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోడీని కోరారు.

9న మోడీ ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు.

ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తిస్థాయి మెజారిటీ లేకుండానే..

కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బీజేపీకి పూర్తిస్థాయి మెజారిటీ లేదు. దేశంలో 543 స్థానాలకు ఎన్నికల జరగగా బీజేపీకి 240 స్థానాలు వచ్చాయి. ప్రభుత్వం ఏర్పాటుకు 272 స్థానాలు అవసరం. కానీ 32 స్థానాలు తక్కువ ఉన్నాయి. గత ఎన్నికల్లో 303 స్థానాలు గెలుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకు టీడీపీ (16), జేడీయూ (12), ఏక్ నాథ్ షిండే (శివసేన) 7, ఎల్జేపీ 5, జనసేన 2, అజిత్ పవర్ ఎన్సీపీ 1, ఏజీపీ 1, హెచ్ఎఎం 1, అప్నాదల్ 1, ఇతరులు ఇద్దరు సభ్యులు ఉన్నారు. వీరి మద్దతుతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభ రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. "జూన్ 5న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫార్సు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

మళ్లీ సంకీర్ణ రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకున్నాయి.

మోడీ ప్రధాని అయిన తర్వాత దేశ రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. బీజేపీకి శివసేన, అకాలీలు సహా పలు పార్టీలు భాగస్వామ్య పక్షాలుగా ఉన్నప్పటికీ కమలదళానికి వాటి అవసరం ఎన్నడూ రాలేదు. పైగా వాటిని తర్వాతి కాలంలో బీజేపీ వదులుకుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అన్నా డీఎంకేతో కూడా సంబంధాలు తెంచుకుంది. ఈ పరిణామాలను చూసిన వారందరూ భారత్ ఏక పార్టీ పాలన దిశగా పయనిస్తోందని భావించారు.

రాజకీయ వాతావరణం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తగినంత మెజారిటీ రాకపోవడంతో మోడీకి తొలిసారిగా మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన అవసరం ఏర్పడింది. రాబోయేది సంకీర్ణ సర్కారేనని స్పష్టమైపోయింది. చంద్రబాబు, నితీశ్‌కుమార్ బీజేపీకే మద్దతు ఇస్తుండడంతో వారు ఇండియా బ్లాక్ వైపు వెళ్లే అవకాశాలేవీ కన్పించడం లేదు.

గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాలు నడిపింది. అయితే తరచూ విధేయతలు మార్చుకునే మిత్రపక్షాలపై వాజ్‌పేయి ప్రభుత్వం ఆధారపడాల్సి వచ్చింది. ఫలితంగా పరిస్థితి దినదినగండంగా మారింది. బీజేపీ సంకీర్ణ యుగం నాటి ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ వంటి సీనియర్ నేతలు ఇప్పుడు లేరు. ఇవాళ బీజేపీలో సంకీర్ణ రాజకీయాల గురించి తెలిసిన నేతల సంఖ్య చాలా తక్కువే. వాజ్‌పేయి నేతృత్వం వహించినప్పుడు కూడా బీజేపీ బలం పడిపోయింది. 1999లో 182 స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ 2004లో 138 సీట్లకే పరిమితమైంది.

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో భారీగా నష్టపోయింది బీజేపీయే. లాభపడింది కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు. సంకీర్ణ భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జేడీయూ కారణంగానే లోక్‌సభలో బీజేపీకి ఆ స్వల్ప మెజారిటీ అయినా వచ్చింద నడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో ఇకపై మోడీ ఏకపక్ష విధానాలు సాగవు. సంకీర్ణ సర్కారును నడపడం మోడీకి కత్తి మీద సామేనని చెప్పక తప్పదు.

విలువలు కాపాడడం న్యాయమూర్తుల బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. న్యాయ వ్యవస్థలోకి మరింత పారదర్శకతను చొప్పించడంలో సాంకేతికత పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులనుద్దేశించి అన్యాయమైన విమర్శలు కొన్ని వస్తున్నాయన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం కారణంగా సమాజంలోని విస్తృత వర్గానికి న్యాయ వ్యవస్థ చేరువవడానికి దోహదపడుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్లే సమాజానికి ఏది మంచిదనే భావనతో చూసి న్యాయమూర్తులు వ్యవహరిస్తారని అన్నారు. తీర్పులిచ్చే సమయంలో రాజకీయంగా, సామాజికంగా ఒత్తిళ్లను ఎదుర్కొన్నారా అని ప్రశ్నించగా న్యాయమూర్తిగా తన 24ఏండ్ల కెరీర్‌లో ఎన్నడూ అధికార వర్గాల నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొనలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజకీయ విభాగానికి దూరంగా న్యాయ వ్యవస్థ వుంటుంది. అయితే తాము తీసుకునే నిర్ణయాలు స్థూలంగా రాజకీయాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో తెలుసుకుని వుండాలన్నారు. అదేమీ రాజకీయ ఒత్తిడి కాదని, నిర్ణయం వల్ల కలిగే ప్రభావాల గురించి న్యాయస్థానం తెలుసుకోవడమేనని అన్నారు. సమాజంలో అమానవీయ ప్రభావాలపై పోరాడేందుకు, ఒడిదుడుకులను చక్కదిద్ది వ్యవస్థను సక్రమంగా వుంచేందుకు న్యాయాన్ని ఒక సాధనంగా మార్చేందుకు న్యాయ వ్యవస్థ కృషి చేస్తుందని చంద్రచూడ్ తన కీలకోపన్యాసంలో పేర్కొన్నారు. న్యాయ యంత్రాంగం మానవీయంగా వుండేలా చూసేందుకు సాంకేతికతకు సంబంధించిన మంచి చెడులను అర్థం చేసుకుని ఆచరించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

సింధుకు చుక్కెదురు

తొలి రౌండ్లోనే పరాజయం
ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000



జకర్తా (ఇండోనేషియా) : పారిస్ ఒలింపిక్స్ ముంగిట ఓ టైటిల్ విజయం వేటలో పి.వి సింధుకు మళ్లీ నిరాశే ఎదురైంది. ఈ సీజన్‌లో మరోసారి భారత అగ్రశ్రేణి షట్లర్ తొలి రౌండ్లోనే పరాజయం పాలైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో వరల్డ్ నం.12 పి.వి సింధు 15-21, 21-15, 14-21తో పరాజయం పాలైంది. వరల్డ్ నం.26 చైనీస్ తైపీ షట్లర్ వెన్ చి చేతిలో అనూహ్య ఓటమి చవిచూసింది. 70 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌లో తగ్గినా.. రెండో గేమ్‌లో పుంజుకుంది. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్‌లో సింధు అంచనాలను అందుకోలేదు. 12-12తో ఓ దశలో రేసులో నిలిచినా.. ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి భారీ మూల్యం చెల్లించింది. యువ షట్లర్ ఆకర్షి కశ్యప్ సైతం 18-21, 6-21తో రచనాక్ ఇంటనాన్ చేతిలో ఓడింది. మహిళల డబుల్స్‌లో తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్ప జంట 21-15, 21-15తో కెనడా షట్లర్లపై విజయం సాధించారు. రుతుపర్ణ, శ్వేతపర్ణ జంట 12-21, 9-21తో వరుస గేముల్లో పరాజయం పాలై ఇంటిబాట పట్టింది.



ఆస్ట్రేలియా పిచ్‌లపై అమెరికాలో ఆట!. అవును మీరు చదివింది నిజమే. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికా.. మెగా టోర్నీ ముంగిట న్యూయార్క్‌లో స్టేడియం నిర్మించింది. న్యూయార్క్ స్టేడియంలో క్యూరేటర్లు పిచ్‌ను తయారు చేయలేదు. అడిలైడ్‌లో తయారు చేసిన 'డ్రాప్ ఇన్' పిచ్‌లను తీసుకొచ్చి న్యూయార్క్ స్టేడియంలో అమర్చారు. ఈ తరహా పిచ్‌ల వినియోగంపై చర్చ నేపథ్యంలో డ్రాప్ ఇన్ పిచ్ గురించిన వివరాలు..

ఆస్ట్రేలియా పిచ్‌లపై అమెరికాలో ఆట!

టీ20 ప్రపంచకప్‌లో డ్రాప్ ఇన్ పిచ్‌ల వినియోగం
ఆధునిక పిచ్‌లపై క్రికెటర్ల మిశ్రమ స్పందన

నవతెలంగాణ క్రీడావిభాగం

డ్రాప్ ఇన్ పిచ్ అంటే?

డ్రాప్ ఇన్ పిచ్ అర్థం పేరులోనే ఉంది. పిచ్‌లను తయారు చేసి అవసరమైన వేదికలకు పంపిస్తారు. భారీ క్రేన్ల సహాయంతో పిచ్‌ను మైదానంలో అమర్చుతారు. మ్యాచ్ లేదా టోర్నమెంట్ అనంతరం తిరిగి డ్రాప్ ఇన్ పిచ్‌లను తీసుకెళ్తారు. తాత్కాలిక ఏర్పాటు, అవసరం కోసం డ్రాప్ ఇన్ పిచ్‌లను వినియోగిస్తారు.

కృత్రిమ పిచ్‌లు అనొచ్చా?

డ్రాప్ ఇన్ పిచ్‌లు ఏమాత్రం కృత్రిమం కాదు. సహజసిద్ధంగా తయారు చేసిన పిచ్‌లతో సమానం. ఎర్ర, నల్ల మట్టి లేదా మిశ్రమంతో తయారు చేసిన పిచ్‌పై సహజమైన పచ్చికను పెంచుతారు. ఇది పూర్తిగా సహజసిద్ధమైనది.

ఎలా తయారు చేస్తారు?

సాధారణంగా డ్రాప్ ఇన్ పిచ్ కొలతలు 24 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పు, 20 సెంటీమీటర్ల లోతు. తొలుత ఈ కొలతలతో స్టీల్ ఫ్రేమ్ రూపొందిస్తారు. అనంతరం మట్టితో పిచ్‌ను తయారు చేసి ఆపై లేయర్‌లో పచ్చికను పెంచుతారు. ఈ పిచ్‌ను మైదానంలో ముందుగానే తయారు చేసిన కాంక్రీట్ స్లాబ్‌లో అమర్చుతారు. సాధారణ పిచ్‌లను తయారు చేసిన విధానంలో డ్రాప్ ఇన్ పిచ్‌లను సిద్ధం చేస్తారు.

అవసరం ఏంటీ?:

డ్రాప్ ఇన్ పిచ్‌లు ఇప్పుడొచ్చిన టెక్నాలజీ కాదు. గత ఐదేండ్లుగా క్రికెట్ సర్క్యూట్‌లో చర్చ నడుస్తూనే ఉంది. న్యూయార్క్ వంటి క్రికెట్ సదుపాయాలు లేని స్టేడియం సహా మల్టీస్పోర్ట్స్‌కు ఆతిథ్యం ఇచ్చే స్టేడియం కోసం డ్రాప్ ఇన్ పిచ్‌లను తీసుకొచ్చారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ అందులో ఒకటి. ఇక్కడ వేసవి సీజన్‌లో క్రికెట్ జరుగుతుండగా, ఆ తర్వాత ఫుట్‌బాల్ మ్యాచులు ఉంటాయి. టీ20 ప్రపంచకప్ కోసమే న్యూయార్క్‌లో డ్రాప్ ఇన్ పిచ్‌ను పెట్టారు. టోర్నీ ముగిసిన తర్వాత డ్రాప్ ఇన్ పిచ్‌ను సంబంధిత కంపెనీ తీసుకెళ్తుంది.

పిచ్ ఎలా స్పందిస్తుంది?


సాధారణ పిచ్ తరహాలో స్పందించేందుకు కాస్త సమయం పడుతుందని నిపుణుల మాట. వినియోగిస్తున్న కొద్దీ గ్రౌండ్‌లో పిచ్ మరింత మెరుగ్గా కుదురుకుంటుంది. అప్పుడే సాధారణ పిచ్‌ల తరహాలో స్పందిస్తుంది. మెల్‌బోర్న్‌లో తొలుత ఈ పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా లేవని విమర్శలు వచ్చాయి. ఇప్పుడు న్యూయార్క్‌లో పిచ్ పేసర్లకు ఎక్కువగా అనుకూలిస్తుందని విమర్శిస్తున్నారు. మరికొన్ని మ్యాచులు జరిగితే పిచ్ సహజశైలిలో స్పందించేందుకు అవకాశం ఉంటుంది.

ఈ పిచ్‌ను ఎక్కడ చేశారు?

డ్రాప్ ఇన్ పిచ్‌లను ఎక్కడైనా తయారు చేయవచ్చు. అవసరాలకు అనుగుణంగా తయారు చేసిన తర్వాత ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. ప్రస్తుతం న్యూయార్క్ స్టేడియంలో అమర్చిన డ్రాప్ ఇన్ పిచ్‌లను ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌లో సిద్ధం చేశారు. టీ20 ప్రపంచకప్ కోసం న్యూయార్క్‌కు తీసుకొచ్చి అమర్చారు. భారత్ గ్రూప్ దశలో తొలి మూడు మ్యాచులు ఈ పిచ్‌పైనే ఆడాల్సి ఉంది.

సెమీస్‌లో అల్కరాస్

కాస్పర్ రూడ్‌కు వాకోవర్
ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



పారిస్ (ఫ్రాన్స్) : ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ వేట ఆసక్తికరంగా మారింది. టాప్ సీడ్, డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జకోవిచ్ ఫిట్‌నెస్ కారణాలతో టోర్నీ నుంచి నిష్క్రమించగా.. యువ ఆటగాళ్లు రొలాండ్ గారోస్ గ్రాండ్‌స్లామ్ వేటలో దూకుడు పెంచారు. మూడో సీడ్ కార్లోస్ అల్కరాస్ గార్ఫియ (స్పెయిన్) సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో గ్రీసు కుర్రాడు స్టెఫానోస్ సిట్సిపాస్‌పై వరుస సెట్లలోనే విజయం సాధించాడు. 6-3, 7-6(7-3), 6-4తో సిట్సిపాస్‌ను చిత్తు చేశాడు. నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించిన అల్కరాస్‌కు రెండో సెట్ మినహా సిట్సిపాస్ పెద్దగా ప్రతిఘటన ఇవ్వలేదు. పాయింట్ల పరంగా 101-81తో అల్కరాస్ పైచేయి సాధించాడు. సొంత సర్వ్‌లో అల్కరాస్ 14 గేములు గెల్చుకోగా.. సిట్సిపాస్ 12 మాత్రమే గెలుపొందాడు. రెండో సెట్ టైబ్రేకర్‌కు దారితీయగా ఒత్తిడిలో పైచేయి సాధించిన అల్కరాజ్ అలవోక విజయంతో సెమీఫైనల్ బెర్త్ బుక్ చేసుకున్నాడు. ఇక టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ వాకోవర్‌తో నార్వే ఆటగాడు కాస్పర్ రూడ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రాకెట్ పట్టకుండానే క్వార్టర్‌ఫైనల్ దాటేసిన కాస్పర్ రూడ్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు. మరో క్వార్టర్‌ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)తో అలెక్స్ (ఆస్ట్రేలియా) పోటీపడనున్నాడు.

మహిళల సింగిల్స్‌లో జాస్మిన్ పావలిని (ఇటలీ) సెమీఫైనల్స్‌కు చేరుకుంది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో నాల్గో సీడ్ రిబకినా (కజకిస్థాన్)పై మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. 6-2, 4-6, 6-4తో టైటిల్ ఫేవరేట్‌ను చిత్తు చేసింది. రిబకినా పది ఏస్‌లు కొట్టినా.. జాస్మిన్ వెనక్కి తగ్గలేదు. ఏడు బ్రేక్ పాయింట్లతో రిబకినా (ఐదు బ్రేక్ పాయింట్లు)పై పైచేయి సాధించింది. పాయింట్ల పరంగా 97-83తో జాస్మిన్ మెప్పించింది.

కూనను కుమ్మేశారు

- ఐర్లాండ్ 96 పరుగులకే ఆలౌట్
- అర్షదీప్, హార్దిక్, బుమ్రా విజృంభణ
- ఛేదనలో రోహిత్, పంత్ దూకుడు

ఐర్లాండ్ 96/10, భారత్ 97/2



భారత పేసర్లు పంజా విసిరారు. అర్షదీప్ సింగ్ (2/35), జశ్‌ప్రీత్ బుమ్రా (2/6), హార్దిక్ పాండ్య (3/27) వికెట్ల వేటలో విజృంభించారు. పేస్ త్రయం నిప్పులు చెరగటంతో పసికూన ఐర్లాండ్ విలవిల్లాడింది. 16 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (52) అర్థ సెంచరీతో చెలరేగాడు. రిషబ్ పంత్ (36 నాటౌట్) తోడుగా భారత్‌కు 8 వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు.

నవతెలంగాణ-న్యూయార్క్

టీ20 ప్రపంచకప్‌లో భారత్ బోణీ కొట్టింది. గ్రూప్-ఏ మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్‌పై 8 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (52, 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), రిషబ్ పంత్ (36 నాటౌట్, 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) కదం తొక్కారు. మరో 46 బంతులు మిగిలి ఉండగానే 12.2 ఓవర్లలోనే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు, అర్షదీప్ సింగ్ (2/35), జశ్‌ప్రీత్ బుమ్రా (2/6), హార్దిక్ పాండ్య (3/27) కలిసికట్టుగా విజృంభించారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్-ఏ తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై పేసర్లు నిప్పులు చెరిగారు. నాణ్యమైన పేసర్ల మెరుపులతో ఐర్లాండ్ 96 పరుగులకే కుప్పకూలింది. టెయిలెండర్ గారెత్ డెలానీ (26, 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) ఐర్లాండ్ తరఫున అత్యధిక పరుగులు చేశాడు. ఐర్లాండ్‌పై విజయంతో గ్రూప్-ఏలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంది.

రోహిత్ మెరుపులు.. : ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (52) చెలరేగాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా.. రిషబ్ పంత్ (00)తో కలిసి భారత్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు. పవర్‌ప్లేలో పరుగుల వేట కష్టమైన వేళ కోహ్లితో కలిసి 22 పరుగుల భాగస్వామ్యం నిర్మించిన రోహిత్.. పంత్‌తో కలిసి రెండో వికెట్‌కు 44 బంతుల్లో 54 పరుగులు జత చేశాడు. పంత్, రోహిత్ మెరుపులతో భారత్ గెలుపు ఖాయం చేసుకుంది. మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 36 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన రోహిత్ శర్మ.. ఆ తర్వాత రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. సూర్యకుమార్ యాదవ్ (2) సైతం నిరాశపరిచాడు. శివం దూబె (0 నాటౌట్)తో కలిసి రిషబ్ పంత్ లాంఛనం ముగించాడు. 12.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి భారత్ 97 పరుగులు చేసింది.

చెలరేగిన పేసర్లు : టాస్ నెగ్గిన టీమ్ ఇండియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూయార్క్ స్టేడియంలో డ్రాప్ ఇన్ పిచ్‌పై బ్యాటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోహిత్ శర్మ ఛేదనకు మొగ్గు చూపాడు. పసికూన ఐర్లాండ్‌పై అర్షదీప్ సింగ్ పవర్‌ప్లేలోనే పంజా విసిరాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో ఓపెనర్లు ఇద్దరినీ అవుట్ చేశాడు. పాల్ స్టిర్లింగ్ (2), ఆండీ బల్‌బిర్నె (5, 10 బంతుల్లో 1 ఫోర్)లను ఓవర్ తొలి, చివరి బంతికి సాగనంపాడు. అర్షదీప్ దెబ్బకు పవర్‌ప్లేలో 2 వికెట్లకు ఐర్లాండ్ 26 పరుగులే చేసింది. మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటను బుమ్రా, హార్దిక్ పాండ్య కొనసాగించారు. లోర్కన్ టక్కర్ (10)ను హార్దిక్ పాండ్య క్లీన్ బౌల్డ్ చేయగా.. హ్యారీ టెక్టర్ (4)ను బుమ్రా బోల్తా కొట్టించాడు. కర్టిస్ కాంఫెర్ (12) సైతం హార్దిక్ పాండ్యకు తలొంచాడు. 44 పరుగులే 5 వికెట్లు కోల్పోయిన ఐర్లాండ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. భారత బౌలర్ల ధాటికి స్వల్ప స్కోరుకు ఆలౌటయ్యే ప్రమాదంలో పడిన ఐర్లాండ్‌ను గెరాత్ డెలానీ (26) ఆదుకున్నాడు. రెండు ఫోర్లు, సిక్సర్లతో మెరిసిన డెలానీ.. ఐర్లాండ్‌ను వంద పరుగుల మార్క్ దిశగా నడిపించాడు. జార్జ్ డాక్‌రెల్ (3), మార్క్ ఎడైర్ (3), మెక్‌కార్తీ (0) విఫలమవగా.. జోశ్ లిటిల్ (14) చివర్లో మెప్పించాడు. బెన్ వైట్ (2 నాటౌట్) అజేయంగా మిగిలాడు. ఐర్లాండ్ 16 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌటైంది.



ప్రభాస్

కల్కి రిలీజ్‌కి రంగం సిద్ధం

ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె, దిశా పటానీ నటించిన సైన్స్ ఫిక్షన్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి'.

ఈ చిత్ర ట్రైలర్ ఈనెల 10న రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో బుజ్జి అండ్ భైరవ ప్రీల్యూడ్ విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఈ చిత్ర ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బుధవారం ఉదయం ట్రైలర్ లాంచ్‌ను అనౌన్స్ చేస్తూ, సినిమా అఫీషియల్ హ్యాండిల్ ఈ న్యూస్‌ని షేర్ చేసింది. ట్రైలర్ రిలీజ్ డేట్‌ని కొత్త పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో మనం భైరవను చూడవచ్చు.

ప్రభాస్ పర్వత శిఖరంపై నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్ పై రాసిన ఏ న్యూ వరల్డ్ ఎవైట్స్ అని రాసిన క్యాప్షన్ మరింత క్యురియాసిటీని పెంచింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో విజువల్ వండర్‌గా రూపొందిన ఈ సినిమాలో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొనె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ఈనెల 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

అప్పుడు చందమామ.. ఇప్పుడు సత్యభామ

రెండు దశాబ్దాల కెరీర్‌లో స్టార్ హీరోల సరసన ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది.

60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్‌తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్'గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్...ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్‌ను మొదలుపెట్టింది. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో 'సత్యభామ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషించారు. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా కాజల్ మీడియాలో ముచ్చటించింది.

- నేను ఇప్పటివరకు ఎన్నో క్యారెక్టర్స్, మూవీస్ చేశాను. అయితే సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. ఇందులో యాక్షన్ పార్ట్ కూడా చేశాను. ఈ చిత్రంలో నటిస్తుంటే ఇప్పటిదాకా ఫీల్ కాని కొన్ని ఎమోషన్స్ అనుభూతి చెందాను. అవన్నీ మీకూ రియలిస్టిక్‌గా అనిపిస్తాయి.
- నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు ఆ రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్, సత్యభామ పవర్ ఫుల్ నేమ్. నాకు రెండూ ఇష్టమే. ఈ కథ చెప్పినప్పుడు ఇన్‌స్టంట్‌గా ఓకే చెప్పాను. అంతలా నచ్చిందీ కథ. శశికిరణ్ మంచి డైరెక్టర్. తను ఈ మూవీకి స్క్రీన్ ప్లే ఇస్తూ ప్రెజెంటర్‌గా ఉన్నారు. అన్ని విధాలుగా ఈ సినిమా బాగా వచ్చేలా చూసుకున్నారు.
- దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా..ఎంతో కన్విక్షన్‌తో వర్క్ చేశారు. మా ప్రొడ్యూసర్స్ కొత్త వాళ్లైనా సినిమాని చాలా బాగా చేశారు. భారతీయుడు 2 సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నా. భారతీయుడు 3 లోనూ నా క్యారెక్టర్ ఉంటుంది.



కాజల్

నవచిత్రం

అంతకుమించి యాక్షన్, వినోదం



మార్టిన్ లారెన్స్, విల్ స్మిత్

అత్యంత జనాదరణ పొందిన యాక్షన్-కామెడీ ఫ్రాంచైజీలలో ఒకటి బ్యాడ్ బాయ్స్. ప్రపంచవ్యాప్తంగా అభిమానులకు 4వ విడతగా బ్యాడ్ బాయ్స్: రైడ్ ఆర్ డై థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. నాలుగు రెట్లు యాక్షన్, నాలుగు రెట్లు వినోదాన్ని ఇస్తామంటున్న మేకర్స్ ఈ చిత్రాన్ని నేడు (గురువారం) మన దేశంలో విడుదల చేస్తున్నారు.

సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రత్యేకంగా ఈ చిత్రాన్ని ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ఐమ్యాక్స్ ఫార్మెట్‌లో విడుదల చేయనుంది. విల్ స్మిత్, మార్టిన్ లారెన్స్ నటించిన ఈ యాక్షన్-అడ్వెంచర్ చిత్రాన్ని ఆదిల్, బిలాల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వెనెస్సా హడ్జెన్స్, అలెగ్జాండర్ లుడ్విగ్, పావోలా న్యూనెజ్, ఎరిక్ డేన్, ఇయాన్ గ్రుఫుడ్, జాకబ్ స్కిపియో, మెలానీ లిబర్డ్, తాషా స్మిత్‌తో టిఫనీ హడిష్, జో పాంటోలియానో కూడా ముఖ్య పాత్రల్ని పోషించారు.

సౌండ్ డిజైన్ అద్భుతం

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఈనెల 14న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మీడియాతో ఈ సినిమా గురించి పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- ఇన్ని రోజులు చేసిన మూవీస్‌లో ఇలాంటి కైండ్ అఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100లో కూడా రా రస్టిక్ కలర్ ఉంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివెన్ ఉన్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. ఇందులో యాక్షన్‌తో పాటు కోర్ ఎమోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చాలా పెక్యులర్ జోనర్ ఇది. సౌండ్ పంచ్ ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. చాలా గూస్‌బంప్స్ మూమెంట్స్ ఉన్నాయి.
- 1989లో జరిగే కథ ఇది. ఇప్పుడున్న యూత్‌కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్‌ని ఇన్‌కార్పరేట్ చేస్తూ మ్యాసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డెఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజస్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్ ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్ బాబు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగా ఉన్నారు. ఇందులో విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి. విజువల్‌కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్‌గా చేశాం. సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉంటుంది.
- కొత్తగా మ్యాసీవ్‌గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్‌ని స్టయిలీష్ డ్రివెన్‌గా పట్టుకెళ్లడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇప్పటి వరకూ విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. నెక్స్ట్ రాబోతున్న సాంగ్స్ ఎమోషన్స్‌తో లింక్ అప్ అయ్యే సాంగ్స్. అందులో ఎమోషన్ ఎక్కువగా ఉంటుంది. 'హరోం హర' పాటని కళ్యాణ్ చక్రవర్తి అద్భుతంగా రాశారు. ఆలాగే నారిని విడిచే పాట రాబోతుంది. ఈ పాటకు కూడా ఆయనే లిరిక్స్ రాశారు. కనులెందుకో పాట వెంగీ చాలా ఛాలెంజింగ్‌గా రాశారు. భరద్వాజ్, హర్ష చెరో పాట రాశారు. ఈ రెండు పాటలు కూడా వండర్‌ఫుల్‌గా వచ్చాయి. సినిమా కచ్చితంగా అందర్నీ అలరిస్తుంది.



చేతన్ భరద్వాజ్

లస్ట్ కోసం కాదు..

నవదీప్ సరికొత్తగా కనిపించబోతున్న చిత్రం 'లవ్,మౌళి'. దీనికి దర్శకుడు రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సార్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం 'ఏ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 7న విడుదలకు రెడీ అయ్యింది.

ఈ సందర్భంగా దర్శకుడు అవనీంద్ర మీడియాతో సంభాషించారు.

- ఇటీవల వైజాగ్‌లో ప్రత్యేక షో వేశాం. ఈ షోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. విడుదలకు మూడు రోజుల ముందే ప్రివ్యూ వేయడం రిస్క్ అనిపించలేదు. బుకింగ్ ఓపెన్ చేయగానే, వెంటనే అయిపోయాయి. అప్పుడర్థమైంది జనాలు కూడా సినిమా చూడడానికి ఆసక్తిగా ఉన్నారని. నేను ఊహించని చోట కూడా వారు ఎంగేజ్ అయి ఎంజాయ్ చేయడం చూసి చాలా హ్యాపీగా అనిపించింది. హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ కథలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. కొంతమంది లొకేషన్స్, కొంతమంది హీరోయిన్ క్యారెక్టరైజేషన్.. ఇలా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా అమ్మాయిలు బాగా కనెక్ట్ అయ్యారు.
- ప్రతి ఒక్కరూ తమ జీవితంలో నవదీప్ పాత్రకి ఎక్కడో ఒక చోట కనెక్ట్ అవుతారు. యదార్థ సంఘటనల నుండి స్ఫూర్తి పొంది తీసిన చిత్రమిది. రిలేషన్‌లో ఒక జంట రెండు సంవత్సరాలు హ్యాపీగా ఉన్న తర్వాత.. వారిద్దరి మధ్య ఎందుకు అంత ప్రేమ ఉండటం లేదు. ఎందుకు ఆ రిలేషన్ బ్రేక్ అవుతుంది అన్నప్పుడు నాకో ఆలోచన వచ్చింది. ఈ పాయింట్ అందరికీ నచ్చుతుందని లవ్ స్టోరీగా ఈ సినిమా తెరకెక్కించాను. ఈ చిత్రంలో 42 లిప్‌లాక్‌లు, బోల్డ్ సీన్స్, డైలాగ్స్ ఉన్నాయి. అయితే అవన్నీ కావాలని పెట్టినవి కాదు. కథకు అవసరమై పెట్టినవే. ఇంకా చెప్పాలంటే లస్ట్ కోసం కోసం చేసిన సినిమా కాదు లవ్ కోసం చేసిన సినిమా ఇది. నా దృష్టిలో ప్రేమంటే నాకు నచ్చినట్టు ఉండమనడం కాదు.. నాకు నచ్చకపోయినా.. నిన్ను నీలా ఉండనీయడం ప్రేమ. అదే ఇందులో చెప్పదలచుకున్నాను
- ఈ సినిమాకి నేపథ్యం సంగీతం చాలా ముఖ్యం. తమిళ్‌లో '96' అనే సినిమా వచ్చింది. అందుకే ఆ సినిమా సంగీత దర్శకుడు గోవింద్ వసంత్ తీసుకున్నాం. టెర్రిఫిక్‌గా మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా చూసిన తర్వాత పాటలు ఎక్కువగా పాడుకుంటారు.



అవనీంద్ర

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రజాతీర్పును బాధ్యతగా స్వీకరిస్తా

పాలకుల్లా కాకుండా సేవకులుగా వ్యవహరిస్తాం

పాలన ఎలా ఉండకూడదనడానికి జగన్ ఒక కేస్ స్టడీ

మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు



అమరావతి : 'ప్రజలు అపూర్వమైన తీర్పు నిచ్చారు. దీనిని బాధ్యతగా స్వీకరిస్తా' అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన తరువాత మొదటి సారిగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి చరిత్రాత్మక ఎన్నికలను ఎప్పుడూ చూడలేదన్నారు. అటువంటి తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పాలకులుగా కాకుండా తాము సేవకులుగా వ్యవహరిస్తామని చెప్పారు. జగన్ పాలనలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను ప్రస్తావించిన ఆయన కొంత ఉద్విగ్నతకు లోనయ్యారు. శాసనసభలో తన కుటుంబానికి అవమానం జరిగిందని చెప్పారు. 'బాంబుల దాడిని కూడా తట్టుకుని నిలబడ్డా. కానీ, ఆ అవమానాన్ని భరించలేకపోయాను' అని ఆయన గద్గద స్వరంతో చెప్పారు. పాలన ఎలా ఉండకూడదో చెప్పడానికి జగన్ ఒక కేస్ స్టడీ అని వ్యాఖ్యానించారు. 'జగన్ అహంకారం, అవినీతి, విధ్వంసంతో ప్రతి ఒక్కరూ దెబ్బతిన్నారు. ఐదేళ్లుగా స్వేచ్ఛ, స్వతంత్రాలను కోల్పోయారు. అరాచకాన్ని చవిచూశారు. బతకడంపై ఆశను కోల్పోయారు.'అని చంద్రబాబు అన్నారు. 'ఇటువంటి పాలనను నా అనుభవంలో చూడలేదు. అందుకే ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలి అని పిలుపునిచ్చా. ప్రజలు అనూహ్యంగా మద్దతు ఇచ్చారు. వైసిపి ఐదేళ్ల పాలనలో 30 ఏళ్ల నష్టం జరిగింది' అని అన్నారు. 'రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలే శాశ్వతం. పంథా లేని పార్టీలు ఎన్నో కనుమరుగయ్యాయి.' అని చంద్రబాబు చెప్పారు.

కార్యకర్తల త్యాగాల వల్లే

కార్యకర్తలు చేసిన అసమాన త్యాగాలే తెలుగుదేశం పార్టీని గెలుపు బాట పట్టించాయని చెప్పారు. 'ప్రాణాలు తీస్తున్నా జై తెలుగుదేశం అంటూ చంద్రయ్య వంటి వారు త్యాగాలు చేశారు. దానివల్లే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలిగాం.' అని అన్నారు. జగన్ అందర్నీ ఇబ్బందులకు గురిచేశారని మీడియా నూ కూడా వదల లేదని చెప్పారు. మీడియా ప్రతినిధులను కోర్టుల చుట్టూ, సిఐడి ఆఫీసుల చుట్టూ తిప్పారని అన్నారు. పవన్‌ను కూడా విశాఖ నగర బహిష్కరణ చేశారని, కేసులు ఎందుకు పెట్టారో కూడా చెప్పకుండా అరెస్టు చేయించారని అన్నారు. పవన్ కల్యాణ్ ముందుకొచ్చి కూటమికి బీజం వేసినందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఇసుక, మైనింగ్, పొలాలనూ తవ్వేశారని ప్రాణభయంతో రైతులు కూడా మాట్లాడలేని పరిస్థితిని సృష్టించారని అన్నారు.

ప్రజలు సహకరించారు

అసెంబ్లీలో తన కుటుంబాన్ని అవమానపరిచినప్పుడు మళ్లీ సిఎంగా గెలిచే సభలోకి వస్తానని ప్రతిన చేసి బయటకు వచ్చానని, ఆ ప్రతినను నెరవేర్చేందుకు ప్రజలు ఎంతగానో సహకరించారని చెప్పారు. శాసనసభను మళ్లీ గౌరవ సభగా మారుస్తానన్నారు. ఓట్లు వేయడమే కాకుండా పాలనలో కూడా ప్రజల నుండి సహకారం కావాలని, ప్రభుత్వ పనితీరుపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని కోరారు.

చామలకు కోమటిరెడ్డి బ్రదర్స్, గుత్తా అభినందనలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆయన భార్య లక్ష్మి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి చామల మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రికి అభినందనల వెల్లువ

- టీపీసీసీ కార్యవర్గం సన్మానం

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సీట్లు కైవసం చేసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. శాలువాలు కప్పి సన్మానించారు. పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై టీపీసీసీ కార్యవర్గం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సన్మానించింది. గతంలో మూడు పార్లమెంట్ స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్... సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఎనిమిది స్థానాలకు చేరుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ కృషి ఫలితంగానే పార్టీ ఎనిమిది స్థానాలను గెలుచుకుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, మల్లు రవి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఫహీం ఖురేషీ, ఈరవత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

- కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండరెడ్డి

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండరెడ్డి కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...ప్రపంచంలో పర్యావరణ సమతుల్యం లేక అనేక విపత్తులు వస్తున్నా యన్నారు. దుబాయ్ వర్షాలతో అతలాకుతలం అవుతుందని చెప్పారు. ఒకప్పుడు పర్యావరణ సమతుల్యంతో సహజంగా వర్షాలు పడేవని తెలిపారు. ఇప్పుడు అన్ని కాలాల్లో వ్యత్యాసలను చూస్తున్నామన్నారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండాలంటే పర్యావరణాన్ని రక్షించుకోవాలని సూచించారు. గ్లోబల్ వార్మింగ్ నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.

ఊయలే ఉరితాడై..

- చిన్నారి ప్రాణం తీసిన చీర ఊయల

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



చీరతో కట్టిన ఊయల చిన్నారి ప్రాణం తీసింది. అది మెడకు బిగుసుకుపోయి బాలిక మృతి చెందింది. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలో బుధవారం జరిగింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ఫర్టిలైజర్ షాప్‌లో గొల్ల కురుమన్న, శైలజ దంపతులు పని చేస్తున్నారు. వారి కుమార్తె(10) అనూషిత ఉదయం ఇంటిముందున్న సజ్జారింగుకు చీరతో ఊయల కట్టి ఊగుతోంది. ఈ క్రమంలో చీర బాలిక గొంతుకు బిగుసుకుపోయి మృతిచెందింది. కొంత సమయం తర్వాత తల్లి బయటికి వచ్చి చూడగా పాప వేలాడుతూ కనిపించింది. వెంటనే ఊయల నుంచి బయటకు తీసి ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పాప చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు.

హలో.. హలో.. మేం సైబర్ క్రైం బ్రాంచ్..

సరికొత్త పంథాలో సైబర్ నేరాలు

- టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ నుంచి అంటూ కాల్స్
- ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైందంటూ బెదిరింపు
- వృద్ధుని ఫిక్స్‌డ్ డిపాజిట్ నుంచి రూ.15.86లక్షలు ట్రాన్స్‌ఫర్
- స్టాక్ మార్కెట్ పేరుతో మరో వ్యక్తి నుంచి రూ.34,9000



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైబర్ నేరస్తులు రోజుకో తీరులో రెచ్చిపోతున్నారు. కొత్తకొత్త ఆలోచనలతో అందినకాడికి దండుకుంటున్నారు. తాజాగా సికింద్రాబాద్‌కు చెందిన ఓ (రిటైర్డ్ ఉద్యోగి) 80ఏండ్ల వృద్ధుడికి ఫోన్ చేసిన సైబర్ నేరస్థులు తాము టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. వృద్ధుడి పేరుపై రెండు ఫోన్లు రిజిస్టర్ అయ్యాయని, మరో ఫోన్ మనీల్యాండరింగ్‌లో నేరస్థులు ఉపయోగిస్తున్నారని బెదిరించారు. ఆందోళనకు గురైన బాధితుడు లేదు సార్ ఒక్కటే ఉందని సమాధానం ఇచ్చేలోపే.. లేదు నీపై ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో ఎఫ్ఐఆర్ 'ఎంహెచ్045/ ఇ524' నమోదైందని వెంటనే అందేరీ క్రైమ్ బ్రాంచ్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించాలంటూ ఫోన్ కట్ చేశారు. ఆ తర్వాత మరో సైబర్ నేరస్థుడు బాధితునితో ఫోన్‌లో మాట్లాడుతూ.. 'మీ ఫోన్ రాజ్ కుంద్రా అనే నేరస్థుడు ఉపయోగిస్తున్నాడు.. వందల కోట్లు కొల్లగొట్టాడు.. ఆ కేసులో నీపై ఎఫ్ఐఆర్ నమోదైంది" అని బెదిరించాడు. తాము చెప్పినట్టు చేయ్యాలి లేదా ఈ కేసును సీబీఐకి అప్పగిస్తాం.. ఇక ఆలోచించుకో అంటూ ఫోన్ పెట్టేశాడు. మరుసటి రోజు ఉదయం వృద్ధునికి వీడియోకాల్ చేసిన మరో వ్యక్తి తాను సీబీఐ అధికారినంటూ పోలీస్ డ్రెస్‌లోనే మాట్లాడాడు. నాన్‌బెయిలబుల్ కేసు నమోదైంది.. వివరాలు చెప్పాలంటూ కటువుగా మాట్లాడాడు. సైబర్ నేరస్థుడు మాట్లాడుతున్న రూంలో నకిలీ సీబీఐ ఎంబ్లమ్స్, గుర్తింపు కార్డులు, పోస్టర్లను గమనించిన బాధితుడు భయాందోళనకు గురయ్యాడు. భయపడుతున్న అతన్ని గమనించిన సైబర్ నేరస్థులు ఎవరికీ వివరాలు చెప్పకుండా ఓ రూంలోకి వచ్చి మాట్లాడాలంటూ ఆదేశించారు. అలా దాదాపు రెండు గంటలపాటు విచారణ పేరుతో వీడియోకాల్ మాట్లాడిన సైబర్ నేరస్థులు బాధితుని ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించారు. బ్యాంక్ ఖాతాలో డబ్బులు ఉంచడం అంత మంచిది కాదని, వాటిని సీబీఐ సీజ్ చేస్తుందని, విచారణలో భాగంగా వాటిని వివిధ బ్యాంక్‌లకు ట్రాన్స్‌ఫర్ చేస్తే, అనంతరం రెండు మూడ్రోజుల్లో తిరిగి ట్రాన్స్‌ఫర్ చేస్తామని లేకపోతే నీవు ఇబ్బందుల్లో పడ్తావని హెచ్చరించారు. వారి మాటలను పూర్తిగా నమ్మిన వృద్ధుడు సేవింగ్ బ్యాంక్‌తోపాటు రిటైర్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బులను ఫిక్స్ చేసిన ఖాతాల నుంచి సైతం డబ్బులు తీసి రూ.15,86,000ను నిందితులకు 'ఆర్‌టీజీఎస్' చేశాడు. ఆ తర్వాత రెండు రోజులైనా వారి నుంచి స్పందన లేకపోవడంతో మోసపోయినట్టు గుర్తించిన వృద్ధుడు హైదరాబాద్(సీసీఎస్) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

లోన్ పెట్టించి మరీ.. రూ.34.90లక్షలు స్వాహా

తాము చెప్పిన విధంగా స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలొస్తాయని నమ్మించిన సైబర్ నేరస్తులు నగరానికి చెందిన ఓ ప్రయివేటు సంస్థలో పనిచేస్తున్న ఓ వ్యక్తి నుంచి రూ.34,9000ను ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. వాట్సాప్ కాల్‌లో మాట్లాడిన సైబర్ నేరస్థులు మాయమాటలతో బాధితున్ని నమ్మించారు. '657 ఐ సెక్షన్ గ్రూప్' పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు. అందులో (నకిలీ పేర్లతో) 140 మంది సభ్యులుగా ఉన్నారు. సదరు వ్యక్తులు పంపించిన అప్లికేషన్స్‌ను డౌన్‌లోడ్ చేశాడు. అందులో లాభాలొచ్చినట్టు నమ్మించారు. అనంతరం 15రోజుల్లోనే పెట్టుబడి రూపంలో లక్షలు దండుకున్నారు. సీన్‌లో మాత్రం లాభాలొచ్చినట్టు చూపించారు. వాటిని తీసుకోవాలంటే మరిన్ని డబ్బులు ఇన్వెస్ట్ చేయాలని నమ్మించారు. డబ్బులు లేవని చెప్పడంతో బాధితుని బ్యాంక్ ఖాతాలు, బజాజ్ క్యాపిటల్ నుంచి ఓడీపై లోన్స్ ఇప్పించి మరీ వివిధ ఖాతాల్లో ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. వివిధ కారణాలతో రూ.34,90,000ను దండుకున్న నేరస్థులు బాధితుడు తిరిగి డబ్బులు ఇవ్వాలని కోరడంతో అప్పటి నుంచి స్పందించడం మానేశారు. తీరా మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇలా రోజుకో రకంగా సైబర్ నేరస్తులు ప్రజలను మోసగిస్తున్నారు.

ఆర్థిక లావాదేవీల వివరాలు చెప్పొద్దు..: డీసీపీ

గుర్తు తెలియని వ్యక్తులకు ఆర్థిక లావాదేవీల వివరాలను చెప్పొద్దని డీసీపీ స్వేతా సూచించారు. ఫెడెక్స్ కొరియర్, బీఎస్ఎన్ఎల్, టీఆర్ఏఐ లేదా పోలీస్ అంటూ మాట్లాడితే ఎలాంటి నిర్ధారణ లేకుండా నమ్మొద్దన్నారు. బ్యాంక్, పోలీస్ అధికారులు లేదా ఏ ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న వారైనా బ్యాంక్ వివరాలు, ఆర్థిక లావాదేవీల వివరాలను ఫోన్‌లో అడిగి తెలుసుకోరని చెప్పారు. గుర్తు తెలియని వీడియో కాల్స్‌కుగానీ లింక్స్‌కుగానీ స్పందించొద్దన్నారు. మోసపోయిన వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అంతేకాకుండా 1930 ఆన్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు చెప్పాలని అన్నారు.

కేసీఆర్ చుట్టూ ముండ్లు

- కోడ్ ముగియగానే నోటీసులు
- విచారణకు హాజరవుతారా ?
- కోర్టుకు వెళతారా ?
- బీఆర్ఎస్ వర్గాల్లో సమాలోచనలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావుకు ప్రస్తుత రాజకీయ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఒకవైపు పార్టీ రోజురోజుకు బలహీనపడుతుండటం, మరోవైపు కేసులు ఆయన్ను చుట్టుముడుతుండటమే ఇందుకు మూలం. గత పదేండ్లుగా అపరిమిత అధికారాలను అనుభవించిన ఆయనకు ఇప్పుడు దిక్కు తోచడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, కేంద్రంలో మోడీ సర్కారు ఏకంగా తన కూతుర్నే జైల్లో పెట్టడంతో కేసీఆర్ డిఫెన్స్‌లో పడిపోయారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ భవిష్యత్‌ను తేల్చనున్నాయి. ఒకవేళ ఫలితాలు కొంతలో కొంతైనా అనుకూలంగా వచ్చినా తక్షణ భౌతిక పరిస్థితి మాత్రం మారే అవకాశాలు లేవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం దగ్గర నుంచి ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, చేప పిల్లల పంపిణీ, హరితహారంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు కేసీఆర్ మెడకు చుట్టుకునే పరిస్థితులు అధికంగా కనిపిస్తున్నాయి. సీబీఐ, ఈడీ కేసులతో తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గత రెండు నెలలుగా ఢిల్లీ తీహార్ జైల్లో ఉన్నారు. ఇప్పటివరకు ఆయన కనీసం పరామర్శకు కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఇరుక్కుపోయారు. కేటీఆర్, హరీశ్‌రావు బెయిల్ కోసం శతథా ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితి నిరాశాజనకంగానే ఉంటున్నది. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగియగానే కేసీఆర్‌కు నోటీసుల పర్వం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా మూడు అంశాల్లో ఆయన్ను విచారణకు పిలవనున్నారని తెలిసింది. తక్షణం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలు విఫలమైన నేపథ్యంలో ఆయనకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ నోటీసులు ఇవ్వనుంది. కాకపోతే ఈనెలాఖరులోగా నోటీసులు జారీకానున్నాయని తెలిసింది. ముందుగా అధికారులు, ఇతరులను విచారణకు పిలిచి, ఆ తర్వాతే కాళేశ్వరం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన కేసీఆర్‌కూ నోటీసు ఇచ్చే పరిస్థితి ఉందని బీఆర్ఎస్ నేతలే అభిప్రాయ పడుతున్నారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పటికే రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బందిని ప్రయివేటు సైన్యంలా వాడుకుంటూ ప్రతిపక్ష పార్టీలను, నేతలను టార్గెట్ చేశారనే ఆరోపణలు కేసీఆర్ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్‌ను టీడీపీలో ఉన్నప్పుడు ఇబ్బంది పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే అరెస్టయి జైల్లో కాలం గడుపుతున్న రాధాకిషన్‌రావు, ప్రవీణ్‌రావు, భుజంగరావు, తిరుపతన్న విచారణ సందర్భంగా కేసీఆర్ ఆదేశాల మేరకే తాము ఎస్ఐబీని అడ్డంపెట్టుకుని వ్యవహారాలను నడిపామని వాంగ్మూలం ఇచ్చారనే ప్రచారం జరుగుతున్నది. ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి రాజీనామా చేసిన ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు రాకుండా అడ్డుకోవడానికే హరీశ్‌రావును అమెరికా పంపారని మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి సైతం విమర్శించిన విషయం విదితమే. కాగా విద్యుత్ కొనుగోళ్ల అంశంలోనూ జస్టిస్ చల్లా నర్సింహ్మారెడ్డి కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వనుందని అంటున్నారు. ఇందులో ట్రాన్స్‌కో మాజీ సీఎండీ ప్రభాకర్‌రావు కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయా కేసుల విషయంలో కేసీఆర్‌కు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు కేసీఆర్‌పై నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు కానప్పటికీ, విచారణకు పిలిస్తే హాజరవుతారా ? లేక ఆ నోటీసులపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారా ? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

నా భర్త ఎక్కడ..? ఆచూకీ చెప్పండి..

వాక్సన్ యూనివర్సిటీలో అదృశ్యమైన వ్యక్తి భార్య ఆవేదన

కుటుంబ సభ్యులతో కలిసి యూనివర్సిటీ ఎదుట ఆందోళన


నవతెలంగాణ-మునిపల్లి

వాక్సన్ యూనివర్సిటీలో తోటమాలి పనికి వెళ్లిన తన భర్త మూడ్రోజులైనా తిరిగి ఇంటికి రాలేదని, తన ఆచూకీ చెప్పాలంటూ అదృశ్యమైన వ్యక్తి భార్య బుధవారం యూనివర్సిటీ ఎదుట ఆందోళన చేపట్టింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోలు వద్దనున్న వాక్సన్ యూనివర్సిటీలో తోటమాలిగా కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన దోసాడ సంగమేశ్వర్ మూడ్రోజుల క్రితం పనికి వెళ్లాడు. అయితే యూనివర్సిటీ లోపలికి పని నిమిత్తం వెళ్లిన సంగమేశ్వర్ తిరిగి ఇంటికి చేరుకోలేదు. మూడు రోజులైనా భర్త తిరిగి రాకపోవడంతో అతని భార్య, కుటుంబ సభ్యులు వాక్సన్ యూనివర్సిటీని సంప్రదించి బుధవారం ఆందోళనకు దిగారు. సంగమేశ్వర్ విషయంలో యూనివర్సిటీ యాజమాన్యం పొంతనలేని సమాధానాలు చెబుతోందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. యూనివర్సిటీ లోపలికి పని నిమిత్తం వెళ్లినట్టు రికార్డులో ఉందని తిరిగి వెళ్లినట్టు ఎక్కడా నమోదు కాలేదని చెబుతున్నారు. వారి ఆందోళనతో యూనివర్సిటీ ఎదుట ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ విషయమై యూనివర్సిటీ డైరెక్టర్ వర్మ, సెక్యూరిటీ సిబ్బందిపై అతని కుటుంబ సభ్యులు భౌతిక దాడికి పాల్పడేందుకు ప్రయత్నించగా.. మునిపల్లి పోలీసులు జోక్యం చేసుకొని వారిని యూనివర్సిటీలోకి తీసుకెళ్లారు. అలాగే, కుటుంబ సభ్యులు 65వ నంబరు జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. దాంతో సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ సత్తయ్య, సీఐలు అశోక్, మహేష్ ఎస్ఐలు సురేష్, విజయ్ కుమార్.. రెండ్రోజుల్లో సంగమేశ్వర్ ఆచూకీ కనిపెడతామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

బిజినెస్

సామాన్యులకు వినోదం భారం

- ధరలు పెంచనున్న ఛానళ్లు
- త్వరలోనే 5-8 శాతం ధరల పెంపు..!
- వయోకామ్ 18 ఏకంగా 25 శాతం వడ్డింపు
- బ్రాడ్‌కాస్ట్ పరిశ్రమ వర్గాల వెల్లడి



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. మూడో సారి మోడీ సర్కార్ గద్దెను ఎక్కనుంది. అదే క్రమంలో ఎప్పటిలాగే ప్రజలపై ధరల భారాలను పెంచనున్నట్లు స్పష్టమవుతోంది. సామాన్యులు కుటుంబంతో కలిసి వినోదాలు పొందే టీవీ ఛానళ్ల త్వరలోనే భారం కానున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. ఛానళ్ల ధరల పెంపునకు కసరత్తు జరుగుతుందని బ్రాడ్‌కాస్ట్ పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. టీవీ ఛానళ్ల చందా రుసుములు 5-8 శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. డిస్నీ స్టార్, వయాకామ్ 18, జి ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా వంటి బ్రాడ్‌కాస్టర్లు తమ ఛానెళ్ల ధరల్ని పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

ప్రముఖ బ్రాడ్‌కాస్టర్లు జనవరిలో తమ బేస్ రేట్లను సుమారు 10 శాతం పెంచాలని నిర్ణయించాయి. అదే విధంగా భారతీయ క్రికెట్ హక్కులను చేజిక్కించుకోవడంతో సాధారణ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్ల కంటే వయోకామ్18 అత్యధికంగా 25 శాతం పైగా రేట్లను పెంచింది. కొత్త ధరలు ఫిబ్రవరి ఒక్కటి నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే.. ఎన్నికల నేపథ్యంలో మోడీ సర్కార్ ఇందుకు అనుమతులు ఇవ్వక పోవడంతో ట్రాయ్ ధరల పెంపును తాత్కాలికంగా నిలిపివేసింది. ఎన్నికల తర్వాత పెంపునకు అంతర్గతంగా అంగీకారానికి వచ్చారని సమాచారం. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో రేట్లు పెంచేందుకు యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. త్వరలోనే మిగతా బ్రాడ్‌కాస్టర్స్ కూడా ధరలు పెంచనున్నట్లు తెలుస్తోంది. బ్రాడ్‌కాస్టర్లకు ట్రాయ్ అనుమతులిస్తే సామాన్యుడిపై టీవీ ఛానళ్ల పిడుగు భారం పడనుంది.

10 నుంచి ఇక్సిగో ఐపీఓ



ముంబయి : ఆన్‌లైన్ ట్రావెల్, హోటల్ బుకింగ్ వేదిక ఇక్సిగో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) తేదీని ప్రకటించింది. ఇక్సిగో మాతృసంస్థ లీ ట్రావెన్యూ టెక్నాలజీ సీఈఓ, సీఎండీ అలోక్ బాజ్‌పేయ్, సీఎఫ్ఓ సౌరభ్ దేవేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఇష్యూ ద్వారా రూ.740 కోట్లు సమీకరించనున్నట్లు తెలిపింది. ఐపీఓ జూన్ 10న ప్రారంభమై.. 12న ముగియనుందన్నారు. షేర్ల ధరల శ్రేణీని రూ.88-93గా నిర్ణయించామన్నారు. తాజా ఐపిఒలో రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను విక్రయించడంతో పాటుగా మరో 6.66 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోన్నామన్నారు. సమీకరించిన నిధుల నుంచి రూ.45 కోట్లు నిర్వహణ మూలధన అవసరాల కోసం కేటాయించనున్నామన్నారు. ఇష్యూలో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్‌లో 161 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు.

మార్కెట్లకు ఉపశమనం

ముంబయి : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎకు 300 సీట్లు కూడా రాకపోవడంతో భారీ నష్టాలను మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లకు బుధవారం ఉపశమనం లభించింది. సూచీలు భారీగా పతనం కావడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ చివరికి 2,303 పాయింట్ల లాభంతో 74,382 వద్ద ముగిసింది. నిఫ్టీ 778 పాయింట్ల లాభంతో 22,663కు చేరింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,535 గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్‌లో అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి.

100 ఎఐ ఫీచర్లతో ఒప్పో స్మార్ట్‌ఫోన్లు..!



న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ ఒప్పో కృత్రిమ మేధా (ఎఐ) ఆధారిత స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపింది. 2024 ముగింపు నాటికి 100 పైగా జనరేటివ్ ఎఐ ఫీచర్లతో కొత్త ఫోన్లను తీసుకు రానున్నామని ఒప్పో ఓవర్‌సీస్ మార్కెట్ ప్రెసిడెంట్ బిలి ఝూంగ్ తెలిపారు. ప్రతీ ఒక్కరికి ఎఐ ఫోన్లను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తొలుత దాదాపు 5 కోట్ల వినియోగదారులను చేరాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు.

డవంగెరి షుగర్ రూ.54 కోట్లతో విస్తరణ

బెంగళూరు : ప్రముఖ చక్కెర, ఇథనాల్ ఉత్పత్తి కంపెనీ డవంగెరి షుగర్ తన సామర్థ్యాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న ఈ కంపెనీ రూ.54 కోట్లతో డిస్టిల్లరీ సామర్థ్యాన్ని ప్రతీ రోజు 45 కేఎల్‌పీడీకి చేర్చనున్నట్లు వెల్లడించింది. దీంతో తమ కార్యకలాపాల సామర్థ్యం మరింత పెరగనుందని ప్రకటించింది. ఇప్పటికే సివిల్ వర్క్స్ కోసం రూ.2 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. విస్తరణ వల్ల 15వేల ఎకరాల్లో చెరుకు పండించడం ద్వారా స్థానిక రైతులతో సంబంధాలు మరింత పెరగడానికి ఇది దోహదం చేయనుందని డీఎస్‌సీఎల్ ఎండీ గణేస్ తెలిపారు. బుధవారం బీఎస్ఈలో ఈ కంపెనీ షేర్ 9.72 శాతం పెరిగి రూ.9.93 వద్ద ముగిసింది.

పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించిన స్లొవేనియా

గత 24గంటల్లో గాజా 75మంది మృతి

మూడంచెల ప్రణాళికకు మద్దతివ్వండి : భద్రతా మండలికి అమెరికా విజ్ఞప్తి

జుబ్లజానా : పాలస్తీనాను స్వతంత్ర దేశంగా స్లొవేనియా మంగళవారం గుర్తించింది. ఈ నిర్ణయానికి అనుకూలంగా స్లొవేనియా పార్లమెంట్ ఓటు వేసింది. ఇటీవల స్పెయిన్, నార్వే, ఐర్లాండ్ దేశాలు ఇదే నిర్ణయాన్ని తీసుకున్నాయి. తాజాగా స్లొవేనియా కూడా అదే బాటలో నడిచింది. పాలస్తీనాను స్వతంత్ర సార్వభౌమ దేశంగా గుర్తించాలని కోరుతూ స్లొవేనియా ప్రభుత్వం గత వారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తుది ఆమోదం నిమిత్తం పార్లమెంట్‌కు పంపింది. దానిని పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో ఆమోదించింది. 90మంది సభ్యులుగల పార్లమెంట్‌లో 52మంది అనుకూలంగా ఓటు వేయగా, ఒక్కరుకూడా వ్యతిరేకంగా వేయలేదు. మిగిలిన వారు ఆ సమయంలో సభలో లేరు. ఈనాడు స్లొవేనియా తీసుకున్న ఈ నిర్ణయం ఒక ఆశను కలిగిస్తుందని, శాంతిని చిగురింప చేస్తుందని స్లొవేనియా విదేశాంగ మంత్రి టాంజా ఫాజాన్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాల ఏర్పాటు పరిష్కారమే మధ్యప్రాచ్యంలో శాంతిని నెలకొల్పుతుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. ఇరు దేశాల ప్రజల భద్రతకు తాము కృషి చేస్తామన్నారు. ఇప్పటివరకు 140కి పైగా దేశాలు పాలస్తీనాను గుర్తించాయి.

గాజాలో గత 24గంటల్లో ఇజ్రాయిల్ దాడుల్లో 75మంది మరణించారు. మరోపక్క కాల్పుల విరమణపై, బందీల విడుదలపై ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా, కతార్, ఈజిప్ట్ మధ్యవర్తులు చర్చలను పునరుద్ధరించే యత్నాలు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బైడెన్ ప్రతిపాదించిన మూడంచెల ప్రణాళికను ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తులు సమర్థించినా ఇజ్రాయిల్ మాత్రం తిరస్కరిస్తోంది. ఈ రెండు పక్షాలను ఒప్పించేందుకు మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారు. తాజాగా తమ మూడంచెల ప్రణాళికకు మద్దతివ్వాలంటూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని అమెరికా కోరింది. ఇందుకు సంబంధించిన ముసాయిదా తీర్మానాన్ని మండలిలోని 14మంది సభ్యులకు పంచినట్లు అమెరికా రాయబారి లిండా థామస్ తెలిపారు. పలు దేశాల నేతలు, ప్రభుత్వాలు ఈ ప్రణాళికను సమర్ధించాయని ఆమె చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండా,జాప్యం జరగకుండా దీన్ని అమలు చేసేందుకు వీలుగా తమతో చేతులు కలపాల్సిందిగా భద్రతా మండలి సభ్యులను అమెరికా కోరింది.

అనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో

అతిథుల వ్యవహార శైలిపై ఆతిథ్య బృందం అసంతృప్తి

వార్తలను ప్రచురించిన విదేశీ టాబ్లాయిడ్‌లు

న్యూఢిల్లీ : భారతదేశ సంపన్న ప్రముఖుల్లో ఒకరైన ముకేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల వివాహ ముందస్తు వేడుకలు మే 29 నుండి జూన్ 1 వరకు ఆర్భాటంగా, అట్టహాసంగా ఒక క్రూయిజ్ షిప్‌లో జరిగాయి. దేశ, విదేశీ ప్రముఖులతో కూడిన 800మంది ప్రయాణికులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వారికి అందించిన వివిధ రకాల దేశ, విదేశీ ఆహార పదార్థాలు, పానియాలు ఇలా ప్రతి ఒక్కటీ ప్రజలను ఆకర్షించాయి. ఈ వేడుకల్లో మన బాలివుడ్ సెలబ్రిటీలు కూడా పలువురు పాల్గొన్నారు. అక్కడి విందు వినోదాలను ఆస్వాదించారు. అయితే, ఆ షిప్‌లోని అతిథులకు ఆతిథ్య సత్కారాల సేవలు అందించిన బృందం మాత్రం చాలా అసంతృప్తిగా వుందని కొన్ని విదేశీ టాబ్లాయిడ్‌లు పేర్కొన్నాయి. ఇందుకు సంబంధించి వాటిలో ఒక వార్తాపత్రిక ఇచ్చిన శీర్షిక అందరి దృష్టిని ఆకర్షించింది. 'సరిగా వ్యవహరించని సంపన్న వివాహ బృందం' అనే హెడ్డింగ్‌తో ప్రచురించిన ఆ వార్త ఈ విధంగా వుంది. "అట్టహాసంగా జరిగే వివాహ ముందస్తు వేడుకల కోసం విచ్చేసిన భారత సంపన్న సమాజంలోని ప్రముఖులు మధ్యధరా సముద్ర తీరంలోని జెనోవా పోర్టులో ఆగి, తెల్లవారే వరకు చెవులు పిక్కటిల్లే శబ్దాలతో సంగీతం విన్న తర్వాత పోలీసులకు అనేక ఫిర్యాదులు అందాయి. జులైలో జరిగే అనంత్ అంబానీ వివాహానికి ముందుగా జరుగుతున్న ఈ వేడుకకు హాజరైన 800మంది ప్రముఖుల కోసం ఏకంగా 13.9కోట్ల యూరోల వ్యయం అవుతుందని అంచనా వేశారు." అతిథుల కోసం పీతలతో చేసిన శాండ్‌విచ్ కావాలని కోరితే వాటిని వండి వడ్డించడానికి ఇటలీలోని జెనోవాలో పూనీ 2 రెస్టారెంట్ మేనేజర్ తిరస్కరించారని కూడా ఆ వార్త పేర్కొంది. పది వేల యూరోలు ఇస్తామన్నా కూడా ఆయన అంగీకరించలేదని తెలిపింది. వారి ప్రవర్తన, వ్యవహార శైలి చాలా దారుణంగా వుందని, అస్సలే మాత్రం బాగా లేదని మేనేజర్ ఆండ్రియా మిరోలి వ్యాఖ్యానించారు. మా రెస్టారెంట్‌కు మంచి చరిత్ర వుందని దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ వేడుకల కోసం అంబానీలు మొత్తంగా పోర్టోఫినో బేను అద్దెకు తీసుకోవడంతో స్థానికులు, అక్కడకు వచ్చే సామాన్య పర్యాటకులు కూడా కొంతమేరకు ఇబ్బందులు పడ్డారు. గతంలో కూడా ఈ ఏరియాను అద్దెకు తీసుకుని తమ వేడుకలను నిర్వహించుకున్న ప్రముఖులు వున్నారు. కానీ వారు స్థానికులు, పర్యాటకులు ఆ ప్రాంతాన్ని సందర్శించేందుకు అనుమతించారు. అంబానీలు అలా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ పత్రిక పేర్కొంది.

సైన్యంలోకి విదేశీయులను చేర్చుకుంటాం : ఆస్ట్రేలియా

కాన్ బెర్రా : విదేశీయులను సైన్యంలోకి చేర్చుకోవాలని ఆస్ట్రేలియా నిర్ణయించింది. రిక్రూట్ మెంట్ లక్ష్యాన్ని చేరుకోలేక సతమతమవుతున్న ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాలో 12 నెలలు నివసించిన విదేశీ పౌరులు ఎవరైనా ఆస్ట్రేలియన్ ఆర్మీలో సేవ చేయవచ్చునని తెలిపారు. బ్రిటన్, కెనడా, న్యూజిలాండ్ మరియు యునైటెడ్ స్టేట్స్ నుండి పౌరులు సైన్యంలో చేరాలని ఆయన ఆహ్వానించారు. ఆస్ట్రేలియా తన సముద్ర సరిహద్దుల చుట్టూ పెరుగుతున్న ఉద్రిక్తతలను ఎదుర్కోవడానికి జలాంతర్గాములు, అల్ట్రా-ఆధునిక యుద్ధ విమానాలు మరియు సైనిక వాహనాలను కొనుగోలు చేస్తోంది. అయితే వీరిని మెయింటెయిన్ చేసేందుకు, దేశ సైన్యాన్ని బలోపేతం చేసేందుకు సైనికుల కొరత ఉంది. ఈ కొరతను తీర్చేందుకు ఇప్పుడు విదేశీ పౌరులను నియమించుకోవాలని నిర్ణయించింది.

వేతనాల పెంచాలని నైజీరియా కార్మికుల నిరసనలు

అబుజా : వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నైజీరియా కార్మికులు దేశవ్యాప్త సమ్మె చేపట్టారు. ఈ నిరసన కారణంగా విమాన రవాణా, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా దేశంలోని అతి ముఖ్యమైన ముర్తాలా మహమ్మద్ అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిగా స్తంభించిపోయింది. దేశ ద్రవ్యోల్బణం మరియు ఆర్థిక సంక్షోభం జీవన వ్యయాన్ని పెంచాయి. కానీ కార్మికులకు వేతనాలు మాత్రం పాతాళానికి పడిపోతున్నాయి. ఈ సందర్భంలో దేశంలోని కార్మికులు జీవన సంక్షోభాలను ఎదుర్కోవటానికి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. "మేము జీవన వేతనాన్ని డిమాండ్ చేస్తున్నాము" అని నైజీరియన్ లేబర్ కాంగ్రెస్ తెలిపింది. అంతేకాదు ప్రస్తుతం మన కార్మికులు ఆకలి చావులు అందుకుంటున్నారని లేబర్ కాంగ్రెస్ దేశ కార్మికుల పరిస్థితిని వివరించింది. ఈ వేతనంతో కార్మికులు బతకలేని పరిస్థితి నెలకొంది. జీవన స్థితిగతులను మెరుగుపరచాలని వేతనాలు పెంచాలని కోరుతూ కార్మికులు ఒక్కతాటిపైకి వచ్చి దేశవ్యాప్త సమ్మె చేపట్టారు. నైజీరియన్ లేబర్ కాంగ్రెస్ మరియు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఈ పోరాటాన్ని సమన్వయం చేయడానికి నైజీరియా అంతటా కార్మికులను ఏకం చేశాయి. నైజీరియాలో కార్మికులకు ప్రస్తుత నెలవారీ వేతనం 30,000 నైరా (రూ. 1,693) మాత్రమే. దేశ ప్రభుత్వం రెండుసార్లు పెంచుతామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు నెరవేరలేదు. ఈ పరిస్థితిలో వేతనాలను రెట్టింపు చేయడం కూడా ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి సహాయపడదు. అందువల్ల నెలకు 4 లక్షల 94 వేల నైరా (రూ. 27,840) అందించాలనే డిమాండ్ తో రెండు యూనియన్ కాంగ్రెస్ లు పోరాడుతున్నాయి.

బీఎస్సీ (ఆనర్స్) ఫారెస్ట్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్

27 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎస్సీ (ఆనర్స్) ఫారెస్ట్రీ నాలుగేండ్ల కోర్సుకు ములుగులోని అటవీ కాలేజీ పరిశోధన సంస్థ బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆ సంస్థ డీన్ ఎస్‌జె ఆశా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. వాటి సమర్పణకు ఈనెల 27 వరకు తుది గడువు ఉందని వివరించారు. ఎప్‌సెట్ ర్యాంకుల ఆధారంగా అడ్మిషన్లు చేపడతామని పేర్కొన్నారు. బయాలజీ విభాగం విద్యార్థులకు 75 శాతం సీట్లు, మ్యాథమెటిక్స్ విభాగం విద్యార్థులకు 25 సీట్లు కేటాయిస్తామని వివరించారు. దరఖాస్తు ఫీజు ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులకు రూ.400, ఇతరులకు రూ.600 ఉందని తెలిపారు. ఇతర వివరాలకు https://www.fcrihyd.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

రేవంత్‌రెడ్డిని అభినందించిన కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీపీఐ నాయకులు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రంలో కూటమి తరుపున కాంగ్రెస్ ఎనిమిది లోక్‌సభ స్థానాలు, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థానం గెలవడం పట్ల రేవంత్ రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఏడు చోట్ల బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందని చెప్పారు. తద్వారా బీజేపీకి బీఆర్ఎస్ ఓట్లు బదిలీ అయినట్టు అర్థమవుతోందన్నారు. చివరకు సిద్ధిపేట, గజ్వేల్‌లో కూడా ఇదే పరిస్థితి అని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివవరావు మాట్లాడుతూ ఇండియా కూటమి మంచి ఫలితాలే సాధించిందన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఈ ఫలితాలు వచ్చాయని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం ఏకపక్షంగా పోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు.

చంద్రబాబు ఇండియా కూటమిలోకి రావాలి

అనంతరం కూనంనేని మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మంచి ఫలితాలు సాధించిన టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలిపారు. అయితే దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయన ఇండియా కూటమిలోకి వస్తే బాగుంటుందని అన్నారు. నియంతృత్వంపై ఏపీ ప్రజలు తీర్పునిచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, ఈటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రయోజనాల కోసం చంద్రబాబు నిర్ణయం తీసుకోవాలి

- సంక్షేమ పథకాలతో ఓట్లు రావు
- హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండొద్దు
- స్టాలిన్‌ను చూసి కాంగ్రెస్ నేర్చుకోవాలి : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, విభజన హామీలు, ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే విధంగా టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ చెప్పారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చే ఎన్డీయే ప్రభుత్వం ఏపీ ప్రయోజనాల కోసం పనిచేస్తే చంద్రబాబు మద్దతివ్వాలనీ, లేదంటే వాటిని నెరవేరుస్తామనే ఇండియా కూటమిలోకి రావాలని సూచించారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేలా కాకుండా రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఏపీలో కూటమి గెలిచిందనీ, చంద్రబాబు, పవన్‌కు ఆయన అభినందనలు చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ఓట్లు రాబోవనీ, ఇది ఏపీ ప్రజలు నిరూపించారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలను జగన్ అమలు చేశారనీ, అయినా ఘోరంగా ఓడిపోయారని చెప్పారు. ఐదేండ్లపాటు దుష్టపాలన అందించిన జగన్ వద్దకు చంద్రబాబు వెళ్లి పుష్పగుచ్ఛం అందించి అభినందించాలని కోరారు. తెలంగాణలో ధరణి వల్ల కేసీఆర్, ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల జగన్ ఓడిపోయారని అన్నారు.

అప్రజాస్వామిక పాలన, అహంకారం, నియంతృత్వ ధోరణి మంచిది కాదన్నారు. సంక్షేమ పథకాలనే నమ్ముకున్నారనీ, అభివృద్ధిని పట్టించుకోలేదనీ, పరిశ్రమలు తరలిపోయాయని చెప్పారు. మూడు రాజధానులను ప్రజలను అంగీకరించలేదని అన్నారు. మోడీ ఎన్ని వేషాలు వేసినా ఎన్డీయే 400 సీట్లు సాధించలేకపోయిందని విమర్శించారు. చంద్రబాబు, నితీశ్ మద్దతు లేకుండా ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. రామమందిరాన్ని నిర్మించామంటూ గొప్పగా చెప్పినా అయోధ్యలో బీజేపీ ఓడిపోయిందని అన్నారు. దేశంలో వామపక్షాల బలం పెరిగిందన్నారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఏకపక్షంగా వ్యవహరించిందని చెప్పారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను కాంగ్రెస్ కలుపుకుని ఉంటే మరిన్ని సీట్లు వచ్చేవని అన్నారు.

తమిళనాడులో స్టాలిన్ అన్ని పార్టీలనూ కలుపుకుని పోవడం వల్ల సీట్లన్నీ గెలిచారని వివరించారు. స్టాలిన్‌ను చూసి కాంగ్రెస్ నాయకులు నేర్చుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి పడ్డాయన్నారు.

జాతీయ పరిణామాలు, ఇతర అంశాలను ఏపీ ప్రజలు పట్టించుకోలేదనీ, జగన్ ఓడించడమే లక్ష్యంగా ఓట్లు వేశారని సీపీఐ ఏపీ కార్యదర్శి కె రామకృష్ణ చెప్పారు. అందుకే ఘోరంగా ఓడిపోయారని అన్నారు.

సచివాలయానికి సోలార్ పార్కింగ్

- రూ.30 కోట్లతో నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం
- నిమ్స్, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణంపై ఆరా : ఆర్అండ్‌బీ పనులపై మంత్రి కోమటిరెడ్డి సమీక్షశ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో పార్కింగ్ లేక మంత్రులు, నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. పార్కింగ్ నిర్మాణానికి రూ. 30 కోట్లతో సోలార్ పార్కింగ్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సగటున రోజుకు 750 నుంచి 1000 వాహనాలు పార్కింగ్ చేయాల్సిన రాష్ట్ర సచివాలయంలో పార్కింగ్ షెడ్స్ లేకుండా బిల్డింగ్ ప్లాన్‌కు ఎలా అనుమతులు ఇచ్చారని మంత్రి అధికారులను ప్రశ్నించారు. మంత్రి ప్రశ్నతో మిన్నకుండిపోయిన అధికారులు.. వెంటనే పనులు ప్రారంభించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.. ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను గ్రిడ్‌లకు ఇవ్వడం గానీ, లేదా సచివాలయ అవసరాలకు వాడుకునే విధంగా నిర్మాణం చేపడుతున్నామని అధికారులు మంత్రి దష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌తోపాటు వివిధ తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే రోగుల కోసం నగరం నలుమూలల నిర్మిస్తున్న నాలుగు టిమ్స్ ఆసుపత్రులు, రాష్ట్రవ్యాప్తంగా రూ. 2 వేల కోట్లతో నిర్మిస్తున్న సీఆర్ఐఎఫ్ రోడ్ల నిర్మాణాలు, సచివాలయ పార్కింగ్ ఏర్పాటు, నిమ్స్ కొత్త భవనం, హైదరాబాద్ నూతన కలెక్టరేట్ నిర్మాణ స్థితిగతులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టరేట్ భవన నిర్మాణంపై అధికారులను ఆరా తీశారు. హైదరాబాద్ నలుమూలల నిర్మిస్తున్న నాలుగు టిమ్స్ ఆసుపత్రుల భవనాల నిర్మాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. 50 వేల చదరపు అడుగుల స్థలంలో, 14 అంతస్తులుగా నిర్మిస్తున్న టిమ్స్ భవనాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఎల్‌బీ నగర్, ఆల్వాల్ టిమ్స్ ఆస్పత్రికి సంబంధించిన ఎన్‌వోసీలను అడిగిన నాలుగు రోజుల్లోనే ఇప్పించానని చెప్పారు. దాదాపు 5 వేల కోట్ల పైచిలుకు నిధులతో నిర్మిస్తున్న నాలుగు టిమ్స్ పనుల్లో జాప్యం జరగడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రూ. 2 వేల కోట్ల నిధులతో నిర్మిస్తున్న సీఆర్ఐఎఫ్ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే దాదాపు 70 శాతం పనులకు టెండర్లు పిలిచామన్నారు. మిగిలిన పనులకు టెండర్ ప్రక్రియను రెడీ చేసుకున్నామని తెలిపారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆహ్వానంతో పాటు వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈ నెల 6వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు అమెరికాకు వెళ్తున్నాననీ, తిరిగి వచ్చేలోపు పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. అమెరికా నుంచి రాగానే జిల్లాల్లో పర్యటనలు చేపడతామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ కార్యదర్శి విజయేందిర బోయి, ఈఎన్సీ గణపతిరెడ్డి, చీఫ్ ఇంజినీర్ శారద, ఎస్‌ఈ శ్రీనివాస్ రెడ్డి, హఫీజ్‌తో తదితరులు పాల్గొన్నారు.

నేడు దోస్త్ సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి మొదటి విడత సీట్లను గురువారం కేటాయిస్తారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి మొదటి సీట్లు కేటాయిస్తారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి : బీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే కల్పించాలని బీటీఏ కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య కలిసి వినతిపత్రం సమర్పించారు. గతేడాది ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లకు సంబంధించిన ఉత్తర్వులను ఎక్కడా జతపరచలేదని తెలిపారు.

ప్రభుత్వం ఏ ఉత్తర్వుల ప్రకారం అమలు చేస్తుందని పేర్కొన్నారు.ఎట్టిపరిస్థితుల్లోనూ అడిక్వసీని అమలు చేయొద్దని కోరారు. స్పష్టత ఇచ్చిన తర్వాతే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీటీఏ గౌరవాధ్యక్షులు వడ్డేమాన్ బాలపీరు, నాయకులు చిలుక భాస్కర్, కావలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో శ్రీచైతన్య ఆధిపత్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నీట్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థ సరికొత్త రికార్డును సృష్టించి ఆధిపత్యాన్ని కొనసాగించింది. బుధవారం హైదరాబాద్‌లో నీట్ ర్యాంకర్లతో శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్లు సుష్మ, సీమ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తొమ్మిది ర్యాంకులు తమ విద్యాసంస్థవేనని చెప్పారు. టాప్ ర్యాంకుల్లోనూ, మొత్తం ర్యాంకుల్లోనూ తిరుగులేకుండా అగ్రస్థానంలో దూసుకెళ్లామని అన్నారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో వి కళ్యాణ్, పి పవన్‌కుమార్‌రెడ్డి, ముఖేష్‌చౌదరి, జి భానుతేజసాయి, ఇరాన్ ఖ్వాజీ, దర్శ్ పగ్దార్, ఇషా కొఠారి, ఆదర్శ్ సింగ్ మోయల్, అమీనా ఆరీఫ్ కడివాలా నీట్ ప్రథమ ర్యాంకులను సాధించారని వివరించారు. 720 మార్కులతో తొమ్మిది మంది, 715 మార్కులు ఆపైన 28 మంది, 710 మార్కులు ఆపైన 55 మంది, 700 మార్కులు ఆపైన 124 మంది, 650 మార్కులు ఆపైన 852 మంది శ్రీచైతన్య విద్యార్థులు తమ సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాదిలో 22 వేల మందికి విద్యార్థులు నీట్‌లో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 9,512 మందికిపైగా డాక్టర్లు కావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రో షెడ్యూళ్లు, ఇంటర్నల్ పరీక్షలతో ఉత్తమ ర్యాంకులను సాధిస్తున్నామని తెలిపారు. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని ఆమె అభినందించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లోనూ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చర్చలు జరుపుతున్నాం..భారత రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు

కర్నాటక : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నిరాశాజనక ఫలితాలు నమోదు చేయడంపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. "తమ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు, భారత రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు" అని అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో శివకుమార్ పలు అంశాలపై మాట్లాడారు. "బీజేపీ తనంతట తానుగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. ప్రజలు ఇచ్చిన తీర్పును వారు అంగీకరించాలి. మహారాష్ట్రలో పార్టీలను చీల్చే రాజకీయాలను ప్రజలు తిరస్కరించారు. భావోద్వేగ రాజకీయాలను తిప్పికొట్టారు. 400 సీట్లను సాధిస్తామన్న బీజేపీ చాలా వెనకబడింది. మోడీ పాప్యులారిటీ హిందీ బెల్ట్ లో కూడా తగ్గిందని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయి. తనకు మెజారిటీ రాలేదన్న



విషయాన్ని బీజేపీ అంగీకరించాలి. గత ఎన్నికల్లో 303 సీట్లు గెలుచుకున్న పార్టీ ఈసారి 240 సీట్లకే పరిమితమైంది, ఇక బీజేపీకి ఇతర పార్టీలపై ఆధారపడక తప్పదు" "కాంగ్రెస్ పార్టీ 100 మార్కును సమీపించింది. మా పార్టీపై ప్రజలకు విశ్వాసముంది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, మల్లికార్జున్ ఖర్గే నిరంతర శ్రమ కారణంగా కాంగ్రెస్ పునరుత్తేజితమైంది. ప్రియాంక గాంధీ పాత్ర కూడా కీలకమే. కర్ణాటక ప్రజల మాకు పలు సీట్లల్లో విజయం చేకూర్చారు. మా సీట్ల సంఖ్య 1 నుంచి 9కి చేరింది. అయితే, మేము 14 సీట్లు వస్తాయని భావించాము" అని అన్నారు. ప్రజాకర్షక గ్యారెంటీ పథకాలు ఆశించిన ఫలితం ఇవ్వలేదా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ కిట్టూర్ కర్ణాటక, బెంగళూరులో ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. "ఓల్డ్ మైసూరు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అసెంబ్లీ ఫలితాలతో పోలిస్తే వెనకబడింది. కానీ సుదీర్ఘకాలంగా అక్కడ ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. ఎస్ఎమ్ కష్ణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ ఇదే తీరు కనిపించింది. చూస్తుంటే.. కర్ణాటకలో రాజకీయాల తీరు ఇలాగే ఉంటుందని అనిపిస్తోంది" అని డీకే శివకుమార్ అన్నారు.

ఒకే విమానంలో నీతీశ్, తేజస్వి..



ఢిల్లీ : ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 272 సీట్ల మెజార్టీ మార్కును దాటలేకపోవడం, అటు విపక్ష 'ఇండియా' కూటమి అనూహ్యంగా పుంజుకున్న తరుణంలో బుధవారం రాజకీయ పక్షాలు కీలక భేటీలు నిర్వహిస్తున్నాయి. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నాయి. ఈ తరుణంలో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బిహార్ సీఎం, జేడీయూ అగ్రనేత నీతీశ్‌కుమార్, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ ఒకే విమానంలో ఢిల్లీకి బయల్దేరడం గమనార్హం. వేర్వేరు కూటములకు చెందిన వీరు ఒకే విమానంలో ప్రయాణించడం చర్చనీయాంశంగా మారింది.

మహారాష్ట్రలో ఎన్డీఏకు షాక్..

మహారాష్ట్ర: మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడి ప్రజలు ఇండియా కూటమికే జై కొట్టారు. ముఖ్యంగా శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గాలకు ప్రజలు పట్టం కట్టారు. ఆ రాష్ట్రంలో శివసేన, ఎన్సీపీ పార్టీలు చీలినా ఏక్‌నాథ్ శిందే, అజిత్ పవార్ వైపు కాకుండా ఉద్ధవ్‌ఠాక్రే, శరద్ పవార్‌వైపే ఓటర్లు మొగ్గు చూపారు. గత ఎన్నికల్లో 48 స్థానాలకు 41 చోట్ల ఎన్‌డీఏ కూటమి జయకేతనం ఎగురవేయగా.. ఈసారి అనుహ్యంగా బీజేపీ తడబడింది. గత రెండు ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి డబుల్ డిజిట్‌ను అందుకుంది. మహారాష్ట్రలో మొత్తం 48 ఎంపీ స్థానాలుండగా ఇండియా కూటమి 30 స్థానాల్లో, ఎన్డీఏ కూటమి 17 స్థానాల్లో గెలిచింది. ఒక స్థానాన్ని ఇతరులు సొంతం చేసుకున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ - 13, శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం - 9, ఎన్సీపీ శరద్ పవార్ టీమ్ - 8 సీట్లలో విజయం సా ధించింది. ఎన్డీఏ కూటమిలోని బీజేపీ 9, శివసేన-7 సీట్లు, ఎన్సీపీ-1 స్థానంలో గెలుపొందాయి.

ఢిల్లీ - టొరంటో విమానానికి బాంబు బెదిరింపులు

ఢిల్లీ : విమానంలో బాంబు ఉందంటూ కొందరు ఆకతాయిలు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే కాలంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీని వల్ల సిబ్బందితోపాటు, ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. తాజాగా ఢిల్లీ నుంచి టొరంటో వెళ్లే విమానానికి బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఎయిర్ కెనడాకు చెందిన విమానం మంగళవారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీ నుంచి టొరంటోకు బయల్దేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో విమానంలో బాంబు అమర్చినట్లు ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ కార్యాలయానికి రాత్రి 10:50 గంటల సమయంలో ఈమెయిల్ వచ్చింది. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమై తనిఖీలు చేయగా.. బెదిరింపు బూటకమని తేలింది. బాంబు బెదిరింపు అనంతరం ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలూ కనిపించలేదని చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

అరుణాచల్‌లో అపూర్వమైన చీమలు

ఢిల్లీ : అరుణాచల్ ప్రదేశ్‌లోని సియాంగ్ లోయలో అద్భుతమైన నీలి చీమలను పరిశోధకులు కనుగొన్నారు. బెంగుళూరుకు చెందిన అశోకా జీవావరణ, పర్యావరణ పరిశోధనా సంస్థ(అట్రీ), ఫెరిస్ క్రియేషన్స్‌లకు చెందిన సంయుక్త పరిశోధనా బందం ఈ అరుదైన చీమల జాతిని కనిపెట్టింది. అపూర్వమైన జీవవైవిధ్యానికి నెలవైన సియాంగ్ లోయలో స్థానిక తెగలను అణచివేయడానికి 1912-1922లో బ్రిటిష్ వలస ప్రభుత్వం దండయాత్ర చేపట్టింది. ఆ దండు వెంట వెళ్లిన పరిశోధకులు సియాంగ్ లోయలోని ప్రతి మొక్క, బల్లి, కప్ప, చేప, పక్షి, పురుగు, క్షీరదాన్ని భారతీయ మ్యూజియం రికార్డుల కోసం నమోదు చేశారు. వందేళ్ల తరవాత బెంగుళూరు పరిశోధకుల బందం మళ్లీ సియాంగ్ లోయకు వెళ్లి తిరిగి సర్వే చేసింది. అక్కడి మారుమూల యింకు గ్రామంలో ఒక చెట్టు తొర్రలో రెండు నీలి చీమలను కనుగొన్నారు. వాటికి 'పారాపారాట్రెకినా నీల' అని నామకరణం చేశారు. మొత్తం 16,724 చీమజాతుల్లో నీలి రంగు చీమలు అత్యంత అరుదు.



కేజ్రీవాల్‌కు హైకోర్టులో షాక్.. జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

ఢిల్లీ : మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి బెయిల్‌ను పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈ రోజుకు వాయిదా వేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌ను తాజాగా తిరస్కరించింది. ఆయన జ్యుడీషియల్ కస్టడీని జూన్ 19 వరకు పొడిగించింది. ఆయన వైద్య అవసరాలను చూసుకోవాలని జైలు అధికారులకు ఆదేశించింది.

గురుకుల టీచర్ల సమస్యల కోసం ఉద్యమిస్తాం

- ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం ఉద్యమిస్తామని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని పీఆర్టీయూటీఎస్ కార్యాలయంలో పీఆర్‌జీటీఏ ఆవిర్భావ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు, ఆరోగ్య కార్డులను మంజూరు చేయిస్తామని అన్నారు. అన్ని పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. ఈనెలలోనే అన్ని యాజమాన్యాల్లో పనిచేస్తున్న గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించేందుకు సీఎంను ఒప్పించామని చెప్పారు. పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌జీటీఏను పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, పీఆర్‌జీటీఏ అధ్యక్షులు వేంరెడ్డి దిలీప్‌రెడ్డి, నాయకులు నరేష్, అశోక్, స్వప్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులకు కొత్త షెడ్యూల్ ఇవ్వాలి : టీఎస్‌పీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి కొత్త షెడ్యూల్‌ను విడుదల చేయాలని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన షెడ్యూల్‌ను కొనసాగిస్తే యథాతథంగా ముందుకెళ్లాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీలను పరిగణనలోకి తీసుకుంటే న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం అవుతాయని పేర్కొన్నారు.